ఉపోద్ఘాతము

ఈ గ్రంథము ఇమ్మానేని శరభలింగకవివరుఁడు తాను సుమారు ముప్పది సంవత్సరముల వయస్సున (అనఁగా నిప్పటికి ముప్పదిమూడు సంవత్సరముల క్రిందట) రచియించెను. ఈయన పూర్వులందఱును మంచిమంచి యుద్యోగములు చేసి యశము నార్జించినవారు. ఇప్పటికిని ఈయన వంశపువారు సబ్ జడ్జీ యుద్యోగము మొదలైన గౌరవపదవులనందియున్నవారు. ఈయనయును సాద్యోగములలోనే కుటుంబపోషణము నొనర్చికొనియెను. ఇయ్యనఘుఁడు చతుర్థులలో నొకశాఖయైన వన్నెకెక్కిన (ఆది) వెలమకొలమునఁ బొడమినవాఁడు. ఈయన నిమిత్తమాత్ర శూద్రజన్ముఁడని వర్తనమే విశదీకరించును. చిన్నతనమునుండియు విద్యాసక్తిమైఁ బాటుపడి తుదకుఁ గాశికిం జని యచట సంస్కృతభాషఁ జక్కఁగా నభ్యసించుటట్లుండ యోగశాస్త్రమున మిగులఁ గృషిచేసి యయ్యది యనుభవమ్మునకుం గూడ దెచ్చుకొని తరించిన యీసత్తముని నెవ్వరేనియుఁ బ్రశంసింపక తప్పదు. ఇతఁడు సంస్కృతగ్రంథములలో నిరాఘాటమైన కవితాధార కలవాఁడనుటకుఁ గబ్బమే సాక్షి. కల్పనావిషయములలోఁ బెఱుచు నితరకవుల ననుసరించెను. అందులకును వసుచరిత్రము [illegible] తత్పదానుసరణమును బట్టి యూహింప నయ్యెడిని. అనేక [illegible] జేసికొనినవారలు కలరు. వారును మఱియొకరికృతుల ననుసరించినవారే కదా? ఇట్లనాదిగాఁ గవులందఱికిని బూర్వులయనుసరణమున్నదియే. అందుచేతనే కవికర్ణరసాయనమున “చం॥ హృదయగతిక్ష బురోతనకవిత్వము లేగని వీధి లేదు నేఁ। దవనుగతిక్ష రచించు కృతితాత్త్వికులక్ష గరగించుచుండునే। మదగజరాజముల్ చనినమార్గమునక్ష గదుంపునింపవే। మదగజరాజయానమదసింధురబంధురయానమానముల్॥” అనిచెప్పియున్నాఁడు. ఇక్కవి ప్రయోగవిషయమునఁ గవిత్రయోత్తములఁ గూడ మన్నించెనని నిరుపాధిక న ణ ప్రాస మొదలగు కొన్ని ప్రయోగములు సూచించుచున్నవి. లేఖనప్రమాదములు తప్ప నీపుస్తకమునఁ దప్పులు లేవు. ఇయ్యనఘుఁడు బ్రాహ్మణద్వేషము లేకయుండుటట్లుండఁ బైపెచ్చు వారలయందపారభక్తిగలవాఁడనుటకుఁ బీఠికలోని వినయపద్యమును ఆశ్వాసాంతగద్యములును నిదర్శనములు. ఈగ్రంథమును బ్రకృతకవివరుని ప్రథమపుత్రుఁడగు వీరేశలింగముగారు నాకుఁ జూపిరి. నేనామూలాగ్రముగఁ జూచి సంతసించి ముద్రణమునకై పురికొల్పితిని. ఈకవి యిప్పటికి 3 సంవత్సరములకుపూర్వము (అనఁగా క్రీ॥ శ॥ 1903 సం॥ మే నెల 23 వ తేదీ వఱకును) జీవించియున్నవాఁడు. ఇందెక్కడనేని లోపములున్నచో సంస్కర్తవిగా నూహించి మన్నింప విద్వద్వర్యులు ప్రార్థింపఁబడుచున్నారు.

11-12-06.
మచిలీపట్టణము.

ఇట్లు శతావధాని,
చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి.

శుద్ధపత్రిక,

పే	ప	త	ఒ
1	8	జ్వల	జ్జ్వల
1	14	చలుఁగ౯	చలుగ౯
3	16	కాశీ	ఁగాశీ
3	28	ముఖులంస్తో	ముఖుల౯స్తో
8	27	రజిత	రజత
9	5	గరుడుని	గరుడారి
9	26	పురి	పుర
10	1	గానాయొనర్వం	గానొనర్వం
10	1	నలంకార	యలంకార
10	17	తే॥ గీ॥	ఆ॥ వె॥
11	9	పసపాడిగ	పసపాడఁగ
11	13	జిలుగు	జిలుఁగు
13	23	భావుడగు	భావుఁడగు
13	25	జ్ఞాడై	జ్ఞాఁడై
15	1	బలుకు	పలుకు
15	7	గ్రొమ్మెఱుం	ఁగ్రొమ్మెఱుం
16	10	చుబరి	చుఁబరి
16	17	బొదల।బొదల	బొదలఁ।బొదల
16	20	నిలుడ	నిలుఁడ
17	10	దెలసి	దెలిసి
21	4	నిర్వఘ్న	నిర్విఘ్న
22	10	పొందపొంద	పొందఁబొంద
22	27	భ్రామ్యత్సుకా	భ్రామ్యచ్ఛుకా
23	19	ధరణీశుడ	ధరణీశుఁడ
25	2	గదసె౯	కదిసె౯
25	3	కదసి	కదిసి
25	7	ప్ర।ఫుల్లా	బ్ర।ఫుల్లా
27	24	కనుల	గనుల
28	2	మరుం	మఱుం
29	24	మంచరు	మందఱు
30	2	కమఠం	ఁగమఠం
31	12	గంధపలి	గంధఫలి
33	5	అట్లు...నెడ	అంత
35	15	ప్రోడయై	ఁబ్రోడయై
36	1	కదసి	కదిసి
36	26	డుండుస్వర	దర్ధిస్వర
37	28	షూవె	ఁజూవె
38	19	దీప్య	దీవ్య
39	1	స్ఫుర	స్స్ఫుర
39	15	పున	ఁబున
42	26	సౌహార్ద్ర	సౌహార్ద
48	1	జూచు।పలుక	జూచుఁ।బలుక
48	1	చిలుక	ఁజిలుక
49	5	నూరు	నూఱు
49	11	వెలుఁగులచె	వెలుఁగులచే
49	11	దొలిగి	దొలఁగి
50	7	నులియ।	నులియఁ।
50	8	చివురు	జివురు
51	7	మల్లెనె	మల్లెదె
51	8	గోవిలి	గోవివి
52	15	మఱలి	మరలి
52	20	గొల్తమిక	గొల్తమిఁక
53	18	శౌరాగ్ని	శౌర్యాగ్ని
55	11	లబదరి	లఁబదరి
56	16	భవుడు	భవుఁడు
57	3	నిడియించి	విడియించి
57	12	రందరు	రందఱు
57	20	నాగ్రక	నాఁగ్రక
59	9	దెల్పగ	దెల్పఁగ
61	15	బొల్పుతో	పొల్పుతో
61	17	లేత	లేఁత
1	25	చోదమి	చోఁదమి
61	28	నిల్చె	నిల్చి
62	14	వేదంద	వేదండ
62	17	మరీచిసద్రీచీ సద్రుచిరంబై	మరీచిరుచిరంబై

AUTHOR'S BRIEF AUTOBIOGRAPHY.

ఉ॥ హూణశకంబునందు శశియున్ బయి దిగ్గజ సింధుయామినీ।
శానుల నిల్వ నెన్నఁదగు సంఖ్యగలట్టి * సమంబునం దిమా।
నేని కులంబునందున జనించితి మామక చర్యసంగ్రహం।
బాని వచించువాఁడ శరభాఖ్యుఁడఁ గావఁగదే పరాత్పరా॥

ఉత్పలమాలిక.

పావనమైన యా వెలమ వంశమునన్ జనియించి కాశికన్।
దేవసమానుఁడైన గురునిన్ గని సంస్కృతభాష శాస్త్రముల్।
శ్రీ వెలయంగఁ దచ్చరణచింతనఁ జేయుచు నెప్పుడింటిపై।
భావముఁ జొన్పకాస్థమెయిఁబాఠము సేయుచు యోగివర్యులన్।
సేవయొనర్చుచుండ ననుఁ జిన్నటనాఁటనె వీడియుంటఁగ।
న్గో వివిధప్రదేశములకున్ గబురంపుచునున్న బంధుగుల్।
తావరమున్ దుదిన్ దెలసి దానినిజంబు నెఱుంగఁ గొందఱన్।
ద్రోవకు సాయముంగొని ననుంగన మామక పత్నితోడఁగా।
శీవరపత్త్రమున్ననుఁ జెచ్చెరఁ జేరి గురున్ స్వదేశమున్।
బోవఁగఁ జెప్పి పంపుఁడని పొక్కుచుఁ బ్రార్థనసేయ భార్యని।
ట్లీవిధి వీడియుంట తగునేయని నాకువచించియుంటికిన్।
బోవఁగఁ జేసె నంత పరమున్ గురువర్యుని వీడలేక యొ।
క్లేవిడి కొంతకాలమున కింటికివచ్చితి నంత పాపపుం।
దోరివకుఁ దార్చు సంసృతినిఁదోగి తదర్థమొకింత హూణవి।
ద్యావిధి సంతరించి జఠరానలమార్చుచు సర్వదా మహా।
దేవ! త్వదంకితంబులుగఁ దెల్గున సంస్కృతభాషఁ గబ్బము।
ల్కేవల మోక్షకాంక్షమెయి లీలరచించుచు యోగశాస్త్రపుం।
ద్రోవల నభ్యసించుచు జనుఃఫలముల్ గనినాఁడ నింతకుం।
దైవము! నన్నిఁకేవిధమునన్ గడతేర్చఁగనున్నవాఁడవో॥

---

* క్రీ॥ శ॥ 1841 సం॥

సీ॥ తిరిగినాఁడనుబుణ్యతీర్థమ్ములందుఁబ్రాజ్ఞతగల్గినట్టిపండితులతోడ।
రచియించినాఁడమేల్గ్రంథమ్ములనుబండితులుమెచ్చునట్లుపేర్మిలుచుకొరకు।
ధర్మార్థకామముల్దనివితీరఁగఁగంటిఁగొమరులఁగాంచితిఁగులమునిలుపఁ।
బదిమందియునుమంచివాఁడీతఁడనమరియాదగాఁగాలమ్మునపనయించి।
గీ॥ తినినిఁకెల్లైనలోపమేదియునులేదు।వార్ధకంబబ్బెదేహమస్వస్థమయ్యెఁ।
గలుగఁజేయుమునాకిప్డుగరుణతోడ।మోక్షమనియెడుపురుషార్థమునుమహాత్మ॥

ఈపైపద్యములు శ్రీమాతండ్రిగారు క్రీ॥ శ॥ 1903 సం॥ మే నెల 23 వ తేదీ సాయంత్రమిఁకనొకజామునకుఁ గైవల్యప్రాప్తులగుదురనఁగా రచించిరి. వీనిలో వారివర్తనము సంగ్రహముగా నుడువఁబడి యున్నది. ఈ అలంకారచంద్రోదయము గాక వారిచే దీనిపీఠికలోని 29వ వచనములో నుదహరింపఁబడిన 1సంపన్నరాజయోగము, 2శివగీతశశికళ, 3గీతగౌరీశము, 4చిత్రకేతూపాఖ్యానము, 5ముముక్షుజనాహ్లాదము, 6కవిజనహృద్యము, 7లక్షణప్రకాశిని, 8భవరోగభిషగ్వరము, 9మోక్షకామినీస్వయంవరములను సంస్కృతాంధ్ర గ్రంథములు కలవు. కానియిందు నాలవదియగు చిత్రకేతూపాఖ్యానము వారు బాపట్లతాలూకాకచ్చేరిలో పనిచేయుచుఁ గారణాంతరముచే మఱియొక గ్రామములో నివసించియుండునపుడు శిథిలమైపోయినది. తిరిగి వారు దానిని వ్రాయుటకెందుచేతనో పూనుకొనలేదు. ఇదితప్ప తక్కిన పుస్తకములను గ్రమముగాముద్రింపించుచున్నాఁడను.

20-12-06.
మచిలీపట్నము.

ఇట్లు విధేయుఁడు
ఇమ్మానేని వీరేశలింగం.



శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః

శ్రీ మఖధ్వజ చరిత్రంబను నామాంతరము గల

అలంకారచంద్రోదయము.

ప్రథమాశ్వాసము.

శా॥ శ్రీమించంగనశేషలోకములుసృష్టింపన్ వగన్ ధాతయై।
ప్రేమన్ బాలనసేయఁగేశవుఁడునైవిశ్వప్రణాశక్రియన్।
భీమాకారముఁదాల్చిసర్వమునుసంప్రీతిన్ వెసన్ దానెయా।
స్వామిన్ మోక్షమయున్ మహామహిముభాస్వత్సంవిదున్ గొల్చెదన్॥ ౧॥

మ॥ చెలువారన్ జిరభూతులిచ్చుటకునైశ్రీమానినీరత్నమై।
తెలియన్ విద్యలకెల్లనున్కియగువాగ్దేవీజగన్మాతయై।
యిలధీవృత్తికిశక్తియౌగిరిజయైయింపొందసర్వంబును।
జ్వలమూలంబునుఁదానెయౌప్రకృతిశశ్వత్ప్రక్రియన్ గొల్చెదన్॥ ౨॥

చ॥ ఒకచెలిఁజేర్మిమైనొడలనొక్కచెలిన్ జడలంధరించియుం।
నొకసతిఁగన్నొంబంగిమతియొక్కతెమక్కువతోడఁగూడుచుం।
టనుమకుటీకృతాహిపఫణాచ్ఛటపెంజరచీరగానవం।
గుకలనఁదేలుశంభుఁడొసఁగున్ బరమేప్సితతత్త్వశీలమున్॥ ౩॥

శా॥ శ్రీలోలాక్షివసుంధరారమణిగాశ్రీవత్సమూహించియా।
నాలేయంచలుఁగన్ స్వదీయకుచయుగ్మంచన్మృగీనాధికా।
శ్రీలక్ష్మంబిదిజూచితేయనుచులక్ష్మిన్ గౌఁగిటన్ జేర్చుసం।
శీలాత్మున్ దగుకృష్ణదేవునిమదిన్ సేవించిభావించెదన్॥ ౪॥

మ॥ అతులాంగద్యుతిశోమలాతపముగా నాత్మీయపీఠాంబుజాం
చితమాకర్ణికకపూర్వపర్వతలసచ్ఛృంగంబుగాఁ బద్మినీ
సతితోఁ బొల్పగు బాలసూర్యుఁడనభాషాయుక్తుఁడై యొప్పన
చ్చతురాస్యుం డఖిలైకవాంఛితములన్ సంధానముల్ జేయుతన్ ॥ ౫ ।

చ॥ చెలువుఁడు నాహరూపములచే శివుఁడొంటనుఁ దాను సర్వమం
గళయగుచున్ బ్రియానుగుణగా వునఁ దద్వపువైక్యమానిత
ద్గళమున నున్న చేదు దొలఁగన్ దనచక్కెరమోవిపానకం
బులఁ దనియించు శైలసుత ప్రోచుత నన్ను నిరంతరంబుగన్ ॥ ౬ ॥

చ॥ మనసిజుఁ గన్నతల్లి వరమానిజనావళికల్పవల్లి మే
ల్గానములపాలవెల్లి సదకుంఠయశోజితమల్లి యిందిరా
వనజముఖీమతల్లి శుభవైఖరులన్ విలసిల్లి సంతతం
బునుఘునమోక్షలక్ష్మి వలెఁ బొంగి వసించు మదాత్మ నెప్పుడున్ ॥ ౭ ॥

చ॥ కరయుగకంకణధ్వనులు కల్పితతాళరవంబులై తగన్
సురుచిరకర్ణదేశసుమశోభితబంభరనాదముల్ శ్రుతిన్
స్వరములఁ బోలఁ బాండురతరపద్మమునందు వసించి వీణ సుం
దరముగ మీటు వాణి శుభదాయిని భారతి నెంతు నాత్మలోన్ ॥ ౮ ॥

సీ॥ ఘనకటస్థగళత్కలితదానజలాళి జరియించు బంభరఝండవిదిత
కాకలీనాదంబు కర్ణోత్సవముగాఁగ బాటకైవడి మించి ప్రబలుచుండఁ
దనరు మొక్కెడిభక్తజనమస్తకోత్కర్షకర్షణడిండిమోత్కంఠమైన
ధ్వానంబుతోఁ నాదంబుకైవడి నొప్పఘేరుండై విను విఘ్నదేవు మతియు ॥

గీ॥ నాగభూషణుఁ డెయ్యది నాయకుఁడయి గరిమ ద్వారదాస్యుఁడయ్యె నేకరదుఁ డగుచు
మహిని వెనకయ్యయయ్యెఁ గుమారపూర్వజన్ముఁ డగు లంబగర్భుని సంస్మరింతు ॥ ౯ ॥

మ॥ వటవృక్షోత్కటమూలవాసు మునిహృద్ధ్వాంతైకబోధాకరుం
బటుచిన్ముద్రప్రస్ఫురున్ బరాత్పరు మహాప్రఖ్యాతిశీలున్ శివున్
నిటలాక్షున్ సుధిని ప్రచారుఁ డగువానిన్ దక్షిణామూర్తి ని
స్ఫుటమన్మానసపీఠిఁ గొల్తు నపరంపరాన్వాంఛితుల్ హొప్పఁగన్ ॥ ౧౦ ॥

సీ॥ వైకుంఠమునకుశ్రీనివాసుదేవుఁడు నేతకైలాసమునకుఁదాఘనుఁడుశివుఁడు।
సత్యలోకమునకుజలజసంభవుఁడాధ్యుఁడమరావతికిభర్త హరిహయుండు।
భూలోకమునకుఁదాభూపతిసాఘుండుపాతాళమునకహిపతియుమేటి।
గ్రహసంఘములకెల్లగ్రహపతియధిపుండు రాత్రులకెల్లరేరాజు రాజు॥

తే॥ గీ॥ గానివిప్రులులోకసంతానములకు। నెల్లరకుఁబూజ్యులధికులునిష్టఫలులు।
నరతపోధనులత్యంతనిరతశుచులు। గానభూసురకోటులఘనతఁగొలుతు॥ ౧౧॥

చ॥ పరమగురున్ మహామహిమభాసితతత్త్వవిలోలుసత్పదున్।
వరదునిఋష్యమూకగిరివాసుశివాత్మకయోగధారణున్।
జిరతరచిద్విలాసపరచింతనునిర్విషయున్ నిరంజనున్।
నిరుపమరామజోగియతినిన్ మతిలోనుతియింతువేడ్కతోన్॥ ౧౨॥

శా॥ శ్రీపంచాక్షరిబోధఁజేసిసుమతిన్ జిన్మార్గతత్త్వంబుని।
శ్లేషానందముగాఁగఁజూపినగురున్ శ్రీముల్లువంశోద్భవున్।
పాపోత్పాతవిమోచనున్ వరదుసుబ్రహ్మణ్యసన్నామునిన్।
రూపింపన్ హృదయాంబుజంబునమహారూఢింబ్రశంసించెదన్॥ ౧౩॥

కం॥ ఘనసంస్కృతవిద్యాగురు। గనరాత్మజ్ఞానపూర్ణుఁగరుణోపేతున్।
వినయితననంతరామా। ర్యునికాశీవాసుయతినినొప్పఁగఁదలఁతున్॥ ౧౪॥

తే॥ గీ। తెనుఁగువిద్యనుజెప్పిననునునిఁజవలు। పాకశ్రీవేంకటాచలపతినినతులుఁ।
బరమసాదేవకులజునపారపుణ్యుఁ। గొలుతుగ్రంథాదినాటిమగురునిమదిని॥ ౧౫॥

తే॥ గీ॥ ప్రేమమద్బాల్యమందునఁబ్రియమెలర్పఁ। దారకంబునుజెల్పినధన్యమాన్యుఁ।
బాపినేన్వంశవననిధిభవ్యసోము। నాదినారాయణునిఁగొల్తునమితభక్తి॥ ౧౬॥

చ॥ తనరఁబితృవ్యనందనునుదారునివేంకటరంగనామస।
ద్ఘనునిరులక్షణైకవరకావ్యముఁగూర్మినిబాల్యమందుసా।
ధనముగబోధఁజేసిమనుధన్యునిమాన్యమహాత్ముశ్రీనిధిన్।
మనమునఁగొల్తుభక్తిసుకుమారునిధారుణిగౌరవంబుగన్॥ ౧౭॥

శా॥ నీరేజాక్షసమానుఁడైనరతపోనిష్ఠాగరిష్ఠాత్మత।
శ్రీరామాయణకావ్యరూపమునవాణిన్ శ్లోకకింబోణిమిం।
పారందెచ్చినవాల్మికూరుతపసియున్ వ్యాసున్ మయూరాహ్వయున్।
జోరున్ భారవిఁగాళిదాసముఖులంస్తోత్రంబుగావించెదన్॥ ౧౮॥

గీ॥ భారతంబునాంధ్రభాషగనొనరించి। వినుతిగనినసత్కవిత్రయమును।
పెద్దనార్యసోమభీమని శ్రీనాధు। శంకరాఖ్యమదినిసంస్మరింతు॥ ౧౯॥

తే॥ గీ॥ అజ్ఞులనుచునుఁగుకవులనఁగనేల। నెవ్వనికిబూర్వకృతఫలమెంతగలుగు।
నంతవిద్యయెవానికినబ్బుధాత్రి। భవునికన్ననుసర్వజ్ఞపతిగలండె॥ ౨౦॥

చ॥ ఘనరసపూరనవ్యపదకల్పితకావ్యముమూర్ఖరాజికి।
న్మనసుననింపుఁజేయునె?సుమానవకోటికిఁగాక కామినీ।
ఘనతరయౌవనాతిశయకాంతివిలాసము బాలుచిత్తము।
న్ననయము మెచ్చుఁజేయునె?రసాత్మునికిన్దగుఁగాకభూస్థలిన్॥ ౨౧॥

కం॥ అనియిష్టదైవనతికవి। జననుతియునొనర్చిరసలసద్బంధురవా।
గనుబంధమొకప్రబంధం। బనుసంధింపన్దలంచియాసమయమునన్॥ ౨౨॥

వ॥ 'ఇట్లు కృతకృత్యుండనై సహచరులగు కతిపయ పండితోత్తములచే నాక లంకారకవిత్వంబుఁజేయ సమర్థతావిశేషంబు లేదని యప్పుడప్పుడచ్చటచ్చటఁ బ్రశం సావిధంబులు గలిగిన నే నిరంతర మోక్షాపేక్షకుఁడనగుటంజేసి భక్తి జ్ఞాన వైరాగ్య ప్రవర్తనంబగు కవిత్వంబేకవిత్వంబుగాని తదితరంబులు వ్యర్థంబులని మానసంబునంద లంచుచు నా రేయి నిశీథసమయంబున విజనస్థలంబున నాసీనుండనై చిత్తత్వప్రబోధ్యం బగు ప్రజ్ఞానబ్రహ్మావలోకనంబు సేయుచుఁజిదాకాశమధ్యంబున వెలింగెడి వెలుంగుంజేరి బయలు బయలంగలపి మనోమారుతంబు లనేకంబుగఁగావించి నిశ్చలత్వంబాచరించి కను చూపుమేరగోచరంబైన హృదయాకాశంబున దీవిలక్షుండనై జీవన్ముక్తి సుఖంబనుభ వించుచుండ నంతఁ బూర్వరాత్రంబగుటయు నపరరాత్రంబున సుఖనిద్రితుండనై తదా లాపజనితస్వప్నకలితుండనైన మామకమనోపృక్పరోక్షంబున నిట్టిపట్టిదని వర్ణింప నలవి గాని త్రిమూర్త్యాత్మకంబగు నొక్క దివ్యతేజంబు గానంబడియె. నది కేవలశివమయంబై తోఁచె నెట్లనిన నాతేజంబును పూజాజపనిర్వృత్తిధ్యానంబులుగావింప గంగాజటాజూ టుండును త్రినేత్రుండును చంద్రశేఖరుండును ఖట్వాంగ [illegible] పాశాంకుశ డమరుకత్రి శూల చాప బాణ భిండివాల గదా శక్తి ముసల తోమర భుశుండి ముద్గర పట్టిస పరిఘ [illegible] చక్రాద్యాయుధహస్తుండును నాగేంద్రపరిహారుండును నాగేంద్రకుండలుండును నాగచర్మాంబరుండును [illegible] పింగళుండును బాండురచ్ఛాయా మండితుండును భస్మ రుద్రాక్ష దామాలంకారుండును పరమతేజోవిరాజమానుండును యోగిపట్టాభిరాముండును నగు శ్రీదక్షిణామూర్తి శివరామయోగి గురువిభుండు తానుత్రి

మూర్త్యాత్మకపరమపురుషుండైనను మదుపాసనా దైవరూపంబున సాక్షాత్కరించినచోఁ
బునఃపునఃప్రణామంబు లాచరించుచు నిట్లని స్తుతియించితి॥ ౨౩॥

ముక్తపదగ్రస్తము॥ అనేకజన్మానుష్ఠితాకామకర్మోపాసనాసమాసాదితేశ్వర
ప్రసాదలబ్ధదర్శనచరణారవింద, అరవిందాసనముఖవినుతశివజీవైక్యనిష్ఠాగరిష్ఠ, గరిష్ఠ
పాపభూయిష్ఠజనాగోచర, గోచరితసకలతత్త్వస్వరూప, స్వరూపసమాలోకితసకలచరా
చరసృష్టిస్థితిసంహారతిరోధానానుగ్రహ, అనుగ్రహాపేక్షువిద్వజ్జనమానసాంభోజభ్రమర,
భ్రమరగుహాంతర్లక్ష్యమాణ నీలతోయదమధ్యస్థతటిల్లతాభాస్వర సుషుమ్నాంతరావచ్ఛి
న్నానావృతచిత్ప్రభాకార, ప్రభాకారనిజచిత్ప్రభావిదారితభక్తజనాజ్ఞానతామస, తా
మసజనాగోచరచిద్విలాసపరిగృహీతగురుశరీర, శరీరభృచ్చిత్తపాకాభివ్యక్తానాహతప్ర
ణవనాదాత్మక, నాదాత్మకానుసంధేయనిష్ఠయోగిజనసులభ, సులభప్రసాద, ప్రసాదితా
శేషమంగళామానస, మానసాధ్యాతభవచ్చరణశ్రీసుదిమ్మానేనిశరభలింగానుగ్రహార్థాసా
దితశ్రీరామజోగిగురుస్వరూప, దక్షిణామూర్తే, నమస్తే, నమస్తే, నమః॥ ౨౪॥

శ్లో॥ శర్వాయముక్తినిలయాయమహేశ్వరాయ। గౌరీశ్వరాయపరమాయనిరీశ్వరాయ।
సర్వేశ్వరాయవితతాయవిలక్షణాయ।భక్తార్థికల్పతరవేగురవేనమస్తే॥ ౨౫॥

గణాగోచరసమగీతిసంయుతసర్వలఘుసీసము.

పరవరపురహరగరధరసుఖకరమురహరశరశివపరమపురుష,
సురుచిరమృగధరనరసురవరఖరహరనిజజనదరహరణసతత।
గుణగణకవిమునిజనజినపశుపతి, స్మరహరగజముఖజనకగిరిశ।
ఘనభవభయహరధనపతిసఖభవ, స్థిరతరవరపుర, యురగధరణ॥

తే॥ గీ॥ సకలజగదవనవరణసమరసహృదయకరిదనుజహరణక్షణ, నికరకరణ।
శశిధరణవరదవిశదశమదమముఖ।విమలసుగుణసముదయయుతమఘహరణ॥ ౨౬॥

మాణవకవృత్తము॥ ఏణధరామ్నాక్షకరా।ప్రాణపదామారహరా।
బాణసుపర్వారినుతా।శోణజటాజూటయుతా॥ ౨౭॥

సీ॥ బ్రహ్మాండములమించిభస్మంబునొనరించిగరళంబుభూమికిఁగదిసినపుడు।
లోకజాలంబులుచీకాకునొందంగఁద్రిపురరాక్షసులువర్తించినపుడు।
సకలబృందారకుల్ సంక్షోభమందంగనలజలంధరుఁడిలవెలసినపుడు।
నిఖిల[illegible]తంబులనిర్మూలముగఁజేయుప్రళయముర్వికిఁబర్విప్రబలినపుడు॥

తే॥ గీ॥ ధీరుఁడైదాఁ బ్రివె నెవ్వఁడపారమహిమ। నాశ మొనరించె నెవ్వఁడునవ్వుతోడ।
గెలిచె నెవ్వఁడునిత్యుఁడైనిలిచె నెవ్వఁ। డట్టిసర్వేశునినుఁగొల్తునఘవినాశ॥ ౨౮॥

వ॥ అనియివ్విధంబునస్తుతియించిననాయందంతఃకరుణావిశేషంబుచేఁదనభక్తపరాధీనత్వంబుప్రకటంబునొందనిజాకారంబుగలింగదేహంబునహృదయలోచనగోచరుండైనిరామయబ్రహ్మజ్ఞానాంశానాహతంబునందుద్భవించిహృదయాకాశంబునకెక్కి బ్రహ్మాండంబుభేదించుచుఁబ్రణవాకారనాదంబువదిశలుపిక్కటిల్లనిట్లనియె, నీవునియ్యాద్వైతవిజ్ఞానవీక్షణంబుచే నెల్లసమయంబులననుదృష్టించుచుజీవన్ముక్తిసుఖంబనుభవించుచునుండఁబ్రారబ్ధలబ్ధావసానసమయంబునఘటాకాశంబుమహాకాశంబునందుమిళితంబైనచందంబునవందంబుగనాయందువిదేహకైవల్యంబునొందెదు సందియంబించుకైనలేదిప్పుడునీవు వేటపాళెంబనుపురంబుననుండుటంజేసి యేతత్పురాధినాథుండనగుమదంకితంబుగమార్కండేయపురాణోక్తంబైనశ్రీమన్నారాయణాంశసంభవుండగుమఖవ్రజునిచరిత్రంబునలంకారచంద్రోదయం బనునామాంకితంబుగఁబ్రబంధంబొనర్పుమున్ను నీవుసంస్కృతంబునసంపన్న రాజయోగంబనుయోగశాస్త్రంబును, శివగీతశశికళయనుగానకావ్యంబును, గీతగౌరీశంబనుయక్షగానవినోదాష్టపదియును, నాంధ్రంబునఁజిత్రకేతూపాఖ్యానంబనుపురాణరత్నాకరంబును, ముముక్షుజనాహ్లాదంబనువేదాంతశాస్త్రంబును, కవిజనహృద్యంబనుబంధకవితాప్రబంధంబును, లక్షణప్రకాశిని యనుఛందోవిషయవాక్యగ్రంథంబును, గేవలబాల్యంబునభవరోగభిషగ్వరంబనువచనకావ్యంబును, మోక్షకామినీస్వయంవరంబనునాటకంబును, రచించితివివాని నేఁబరమాదరణంబునఁగైకొంటినిప్పుడిదియునువిష్ణులీలాభివర్ణనంబుగావున॥ ౨౯॥

కం॥ సంతానసప్తకములోఁ। జింతితఫలదమయికీర్తిఁ జెలఁగిజగద్వి।
శ్రాంతమగుఁగానఁగూర్పుమ। నంతచమత్కృతిగఁగృతి మదంకితనియతిన్॥ ౩౦॥

వ॥ అనియివ్విధంబునసెలవొసంగిక్షణమాత్రంబునకఖిలైక్యంబగుస్వపదంబునొందినగొంతతడవునకేనాసిద్రాసమాధియందుమేల్కని మదభీష్టార్థంబుసిద్ధించెననిపరమానందకందళితహృదయారవిందుండనై మొదలమద్వంశప్రకారంబభివర్ణించెద॥ ౩౧

సీ॥ కల్పాదివిష్ణుండుఘనపయోనిధిశేషతల్పశయనుఁడైనతఁడనిహరికి।
నాభికమలమందునలువబుట్టఁగనతని వెనుకనుదయించిరివరమతులు।
భద్రపద్మలునాగభద్రయశులువారివంశంబునందునవరుసఁబుట్టి।
నాదెనపద్మనాఖ్యాదులువీరిలోఁబ్రథమపుత్రునికులప్రభవమైన।
గురుతరపువ్వాడగోత్రంబునందునఁబరమేమ్మనేన్వంశవరుఁడునమిత॥

తే॥ గీ॥ దానగుణభాసితుండుసన్మాననీయ।వైభవోల్లాసశుభకరవర్తనుండు।
గోనసార్యుండుశివభక్తిగురుఁడనంగ।యశముఁగాంచెనుజగమందువిశదముగను॥ ౩౨॥

చ॥ అతనికిఁబాపనాహ్వయమహామహిముండునుదారసత్యవా।
గ్వ్రితపవనాత్మజాగ్రజుఁడవార్యసముద్భవశౌర్యసూర్యసం।
హృతకితవాహితప్రితతిహృత్కుహరాంచదఖర్వగర్వగా।
ఢతమతమస్సమాజుఁడుదృఢప్రతిభుండుజనించెధీరుఁడై॥ ౩౩॥

ఉ॥ శ్రీకరుఁడిమ్మనేనికులశేఖరుఁడుఙ్సుగుణాన్వితుండును।
శ్లోకుఁడశేషదీనజనసుస్థిరపాలనదక్షుఁడార్యపూ।
జాకరుఁడీశ్వరార్చనలసన్మతిశాశ్వతభక్తియుక్తుఁడి।
చ్చాకనడిందిరాలయుఁడుశాంతిఘనుండగుబాపనయ్యనుఙ్॥ ౩౪॥

శా॥ శ్రీవీరేశ్వరలింగసత్పురుషుఁడుఙ్శ్రీయాదినారాయణా।
ఖ్యావిర్భావుఁడుఁగోటిలింగపతియుఙ్హర్షాత్ములీమూఁడుతే।
జోవంతుల్సుగుణాన్వితుల్వితరణాస్తోకప్రసిద్ధుల్సుతుల్।
శివింగల్గిరిసాధుచిత్తకవిగోష్ఠీప్రీతచేతస్కులై॥ ౩౫॥

వ॥ వెండియువారెట్టివారననందుఁబ్రథమపుత్రుండు॥ ౩౬॥

సీ॥ భవునివైఖరిపద్మభవునివైఖరిభవ్యభూతిచేశేముషీభాతిచేత।
చంద్రుకైవడిహరిశ్చంద్రుకైవడికళాయుక్తిచెవరసత్యసూక్తిచేత।
నింద్రుపోలికభూధరేంద్రుపోలికభోగపూర్తిచేధైర్యవిస్ఫూర్తిచేత।
మిత్రుచాడ్పునఁజైత్రమిత్రుచాడ్పునభూరిదీప్తిచేలలితరూపాప్తిచేత॥
తే॥ గీ॥ నలరిపొగడొందెనిజహృదయారవింద।కందళితభక్తినందితనందివాహ।
నందనుఁడుభూసురారాధనప్రియుండు।నమరవీరేశలింగాఖ్యుఁడవనియందు॥ ౩౭॥

వ॥ ద్వితీయనందనుండు॥ ౩౮॥

సీ॥ శారదాభ్రశతారతారకాశరకాండకాండజాసనకాండఘనయశుండు।
రమణీయనలరాజరాజరాజకుమారమారసన్నిభసుకుమారమూర్తి॥
రమ్యచింతారత్నరత్నాకరభమిత్రమిత్రజద్యోద్రుమామితవితీర్ణి।
జ్వలితదావజ్వాలజాలాంబురుహబంధుబంధుప్రతాపశోభావిభాసి॥
తే॥ గీ॥ జగతిఁబొగడొందెనగణితసుగుణభగణ।సదృశహీరలలాటికాసంపరిష్కృ।
తాఖిలాశాంగనాలలాటాళిబుధవి।ధేయసుభగుండునాదినారాయణుండు॥ ౩౯॥

వ॥ తృతీయాత్మజుండు॥ ౪౦॥

సీ॥ తనదానమహిమసంతతమర్థిజనపుత్రపౌత్రాన్వయావనప్రౌఢి నెసఁగఁ।
దనచేతిహేతిదృప్తవిపక్షవక్షఃకవాటపాటనపాటవంబు నెఱపఁ।
దనధైర్యగరిమమందరధరాధరవరస్థిరవిస్ఫురణతోడఁ జెలిమి సేయఁ।
దనవాగ్విలాసంబు ఘనసుధారసఝరీపృథుమాధురీసాధురీతి నెసఁగఁ॥

గీ॥ దనవిమలసన్నిధానంబు తతమనీషి।జనమునకు సన్నిధానమై మనఁగ సకల।
తీర్థయాత్రాపరిష్కృతదేహయష్టి।కోటిలింగాఖ్యుఁ డుజ్జ్వలగుణవరుండు॥ ౪౧॥

ఆ॥ గీ॥ అందుఁ బ్రథమపుత్రుఁ డైనట్టివీరేశ।లింగమహితయశు నిరంగదమల।
భక్తిపరుని దానభాస్వరువరలీల।లెన్నఁదరమె భువిని నెవరికైన॥ ౪౨॥

వ॥ అదియెట్లన్న॥ ౪౩॥

ఉ॥ తత్త్రితయంబునం దమితధార్మికతావిభవప్రసిద్ధచా।
రిత్రుఁడు వీరయాఖ్యుఁ డలశ్రీనిధు లాదియకోటయాహ్వయుల్।
పాత్రతఁ దమ్ములై తనద్విబాహువులున్న లెఁ బేర్మి మైమనన్।
ధాత్రినిఁ గీర్తిఁ బొందె శుభదస్థితి సర్వదిగీశ వేద్యుఁడై॥ ౪౪॥

వ॥ మఱియు నవ్వీరేశలింగమనాయకుండు, సదవనాస్పదదయారసహృదయుండును, సుమహితసమస్తార్థిజనకుముదప్రమదకరసకలకకుబంతరనిరంతరవిశ్రాంతవిశ్రాణనహిమకరోదయసముజ్జృంభితశుంభద్యశఃకలశార్ణవనటద్విశాలసుగుణకల్లోలవిలంఘితావధికుధరరోధఃప్రఘాణుండును, తనూధృతవినూతనకనత్కనకదుకూలాంచలావధీరితచంచలావితానుండును, త్రిపురభేదనభేదనోద్యమసముద్యత్కోపాటోపమహాకాలఫాలానలాభీలజ్వాలామాలికోపమప్రతాపతపనదారితసమదారిప్రమదాకుచలికుచనిచితచకచకద్రుచిరముక్తాహారతారకావారకచని చయరుచితిమిరనవఘనవిఘుస్మితచంద్రికావిలాసుండును, నిఖిలాశ్రితజనవనవసంతాయమానానూనదానలక్ష్మీనివాసుండును నగు నాసద్గుణభాసుఁ డుండద్దంకి, కోట దేవరాయపల్లి, గూడూరు, సంగంబు, మొదలుగాఁగల నేకపురవరంబులఁ దహశీలుగారునామకోద్యోగంబుఁ జేసి, యాధిక సుకృతవంతుండును, దిగంతరాక్రాంతయశఃపరిపూరితుండును నై వర్తిలె నెట్లన్న॥ ౪౫॥

సీ॥ తతదివ్యచంద్రికాధవళాంశుకముఁ గట్టి గగనగంగాకంచుకంబుఁ దొడిగి।
హిమశైలరజితశైలములను సాలిం గ్లప్పైఁ దారకాహారపటలి మెఱయ।
నమరశాఖిసుమాళియవతంసముగ రాగాలవీణాశ్రుతినినల్వ రాణివాడఁ।
గలశాంబునిధితరంగమృదంగనిస్వనంబలర మహానటుం డాటఁ గఱప॥

తే॥ గీ॥ ఘనశరద్ఘనమనుతిరస్కరణమించి।చంద్రవదనంబునోఁపలాస్యంబొనర్చ।
బరగవీరేశలింగధీవరునికీర్తి।కాంత బ్రహ్మాండభవనరంగంబునందు॥ ౪౬॥

సీ॥ ఉరమందుఁబూనకచరమాంగముసఁబూనుకమఠనాథుని పొందుఁగనఁగనేల।
యురుమదోన్మత్తతఁబఱగిమేనెఱుఁగనిదిగ్గజంబుల పొందుదివురుచేల।
కుటిలభుజంగుఁడైచటులవృత్తిఁజరించుగరుడునితోడసఖ్యంబదేల।
గ్రావపూరితమయికడుజడత్వంబునఁగదలనిగిరులసాంగత్యమేల।
తే॥ గీ॥ యనుచుఁగూర్మహరిద్విరదాహినాథ।పర్వతంబులకూటముల్వరుసవిడిచి।
సరసవీరేశలింగధీవరునిభుజము।నందువసియించెసుఖముగనవనికాంత॥ ౪౭॥

సీ॥ శ్రీకరార్యస్తుతాస్తోకధర్మైకశోభాకరుండువిభావిభాకరుండు।
చండబాహార్జితాఖండసద్వైభవాఖండలుండుజితారిమండలుండు।
శేషాహిభాషావిశేషానుకారిసంభాషణుండురుదయాభూషణుండు।
బంధురత్క్షణకళాబంధురప్రతిభాధురంధరుండువితీర్ణికంధరుండు।
తే॥ గీ। దుష్టరిపుభీతికరవనదుర్గసహిత।మహితవిలసదరల్పురిమందిరుండు।
సుందరుండుమహాధైర్యమందరుండు।దివ్యవీరేశలింగసుధీవరుండు॥ ౪౮॥

తే॥ గీ॥ అట్టివీరేశలింగార్యుఁడాదెమాంబ।యనెడుసాధ్వినిఁబెండ్లియైఘనుండు।
శరభలింగాఖ్యునను గాంచెసద్గురూప।దేశుశివభక్తువరచిదాకాశమతిని॥ ౪౯॥

వ॥ ఇట్టినేను॥ ౫౦॥

షష్ఠ్యంతములు

కం॥ శ్రీరామజోగిసద్గురు।ధీరసునామునకు దేవదేవునకుభవో।
ద్ధారకునకుదాతునకు।నారాయణసఖ్యునకునున్యాయపథునకున్॥ ౫౧॥

కం॥ ధీరునకుసకలనిగమా।ధారునకునిరంతరాత్యుదారునకునిరా।
కారునకుభక్తజనమం।దారునకుననాద్యఖండితశరీరునకున్॥ ౫౨॥

కం॥ రంభాకుచకుంభపరీ।రంభానందద్విపక్షరాణ్నుతశౌర్యా।
రంభునకున్శుంభజ్జయ।సంభాసితనిజభుజాసిసంరంభునకున్॥ ౫౩॥

కం॥ నగపతివరచాపునకున్।నగధరసద్బాణునకునునగజేశునకున్।
మృగచర్మాంబరధరునకు।మృగయాపురివర్యునకునుమృగధరణునకున్॥ ౫౪॥

వ॥ సమర్పితంబుగా నాయొనర్పంబూనిన నలంకారచంద్రోదయంబను మహాప్రబంధంబునకుం గథావిధానం బెట్టిదనిన మున్ను మార్కండేయుండు క్రోష్టియను శిష్యునకెఱింగించిన తెఱంగున నందిరంబుగ జైమిని మహామునికిం బక్షులిట్లనియె। ౫౫॥

కథాప్రారంభము.

సీ॥ ఏవీట సౌధాగ్రసౌవర్ణకలశంబు లబ్జకోశంబులౌ నమరధునికి।
నేవీట సతులతనూవిలాసంబులు ప్రార్థనీయంబులౌ నచ్చరలకు।
నేవీట మణిదీపికావిభావిభవమభావంబొనర్చు విభావరులకు।
నేవీటఁ జంద్రశాలావితానస్థహారములు తారావళీభ్రాంతినొసఁగు॥
తే॥ గీ॥ తుంగతరరోహణాచలశృంగతులిత।గురురుచిరరత్నశోభితగోపురంబు।
చెలఁగు నైశ్వర్యసుషమావిశేషహసిత।సురపురంబు ప్రతిష్ఠానపురవరంబు॥ ౫౬॥
చ॥ ధరనొకరాజశేఖరుని తానకమై తగు వెండికొండవి।
స్ఫురణమెఱంతయంచ వధిభూధరరాజమనేక రాజశే।
ఖరులకు మన్కియై బహుళకాంచనసంపదఁ దాల్చియస్ఫురిన్।
స్థిరముగ నిల్చె నాఁగ నకశృంగసమున్నతవప్రమొప్పగున్॥ ౫౭॥
కం॥ అన్నగరికోటకొమ్మలు।కెన్నఁగఁ గల్యాణసహితపృథుమణివరణా।
గోన్నతిగలుగుటయరుదే।సన్నుతవిష్ణుపదసేవసతతముదారకన్॥ ౫౮॥
తే॥ గీ॥ కలశభవుఁడు తన్నుఁ గడునల్క వెండియుఁ।ద్రావునేమొయనుచుఁ దల్లడిల్లి।
యబ్ధి ఖేయమగుచు నప్పురి డాగెనో।యనఁగ డెత్తదనగు నద్భుతముగ॥ ౫౯॥
కం॥ పాతాళభువనపన్నగ।జాతము తత్ఖేయతోయజాతమృణాళ।
వ్రాతములఁ గాంచి నిజకాం।తాతనులతలనుచుఁ బెన్నుచుఁ బత మోహమునన్॥ ౬౦॥
ఉ॥ మేలిపసిండి మువ్వగమి మించుపతాకలు చిత్రరత్నపాం।
చాలికలజ్జరాగకలశద్యుతులుంగల చంద్రశాలికా।
జాలము వొల్చు పట్టణపు సంపదఁ గన్గొన నిల్చు నిర్జర।
స్త్రీలనభస్స్ఫురచ్ఛిఖరదివ్యవిమానవితానమో యనన్॥ ౬౧॥
చ॥ అరుణగభస్తిమున్న హరహంబుననంబరవీధినేగఁగాఁ।
బురవరభర్మహర్మ్యచయముల్ గమనంబునకడ్డమైనచోఁ।
దురఁగములన్మరల్చి ధృతితోనగరోత్తరయామ్యపార్శ్వస।
త్సరణులఁ దేరనూరుఁడు వెసన్ గడపన్ జనుచుండునెప్పుడున్॥ ౬౨॥

కం॥ నెచ్చెలులభంగినిచ్చలు।వచ్చుచుఁబోవుచునెయుండువాతాయనముల్‌।
సొచ్చుచుఁదరుణులనఖరుచి।మెచ్చుచుఁదారకలువీటిమేడలఁద్రోవన్‌ ౧౩॥

చ॥ అలగ్రహరాజు తేజమిసుమంతయుఁగన్పడకుండ నెప్పుడున్‌।
గలఁచఁగఁగోరికేతువుపగంగొనివిష్ణుపదంబుముట్టియుం।
పలరననేకరూపములనర్కునిఁగప్పెననంబరంబునం।
దలరుసురత్న సౌధశిఖరాళినటత్స్ఫుటకేతుజాతముల్‌॥ ౧౪॥

కం॥ చందురుడందులమేడల।సందులఁజనుచుండి కావ్యసంగీతకళల్‌।
సుందరులవలనవినితాఁ।జెందెఁగళానిధియనం బ్రసిద్ధిధరిత్రిన్‌॥ ౧౫॥

ఉ॥ లలితజలోర్ధ్వయంత్రఝురులంబసపాడిగధూపధూమకుం।
తలములఁగేతుహస్తకలనన్నగ శేందిరవిప్పి సొమ్ములం।
దళియలనుంచెఁబ్రోవులుగ నాఁబొలుపొనవరత్నరాసుల।
న్విలసిలుకాంచనాంచితవణిగ్విపణీరమణీయహట్టముల్‌॥ ౧౬॥

చ॥ జిలుగుకడానివన్నియలఁజెన్నగునున్నతసౌధవీథి వే।
డ్కలశశికాంతజాలములడగ్గరిసారెకుఁదొంగిచూచుక।
న్నెలముఖలక్ష్మికిన్‌ సురధునీవికచాబ్జములో డెఁగానిదో।
లలినవిదుర్యశంబళికులచ్ఛలనన్వహియింప నేటికిన్‌॥ ౧౭॥

కం॥ శ్రుతిముఖ్యసకలవిద్యల।గ్రతుసద్వ్రతజపతపఃపరంపరనచటన్‌।
శతధృతిసృజియించెనరా।కృతులుగననఁదనరుదురుపురిన్‌ విప్రవరుల్‌॥ ౧౮॥

కం॥ మారులువరరూపమునఁగు।మ్మారులుదోశ్శక్తి, భూతిమహిమంబునఁగా।
మారులు, దానమునరవిను।మారులు, వణిలుదురరాకుమారులువీటన్‌॥ ౧౯॥

కం॥ ఆర్యనుతులగుచునచటన।హార్యసమానధనరాసులార్జింపుచున।
ర్యార్యాపతిహితసములుమీ।హార్యులుదనరుదురకుంఠితౌదార్యములన్‌॥ ౨౦॥

కం॥ హలరేఖలులక్ష్మీకర।విలసనములుబహులభద్రవిభ్రమగతులుం।
గలిగిహరిచరణసదృశత।నలరుదురలఘుబలమొప్పనప్పురిశూద్రుల్‌॥ ౨౧॥

తే॥ గీ॥ బలవదుత్తుంగరూపవైభవమతిస్థి।రాభరణలీలతతగండశోభితరుచి।
శ్రితఘనాళిసదావనశ్రీయుఁగలిగి। పొలుచుభూభృన్నిభంబులప్పురినిభములు॥ ౨౨॥

చం॥ స్థిరతరరాజమార్గహిత సేవకులంబున కెల్లఁగల్లగా।
హరిణములాదిదుర్గములనాయతసత్కరణాప్తి నుండిస।
త్త్వరచితసారయోగగతివాయుజయంబొనఁగూడవీటిలో।
నరయననంతవర్ణకములైహరులైబహుళత్ప్రవర్తిలున్॥ ౨౩॥

కం॥ ఘనచక్రఘటనసంపదఁ।దనరిప్రభాతంబులట్లధరణీశులరీ।
తినివిలసిల్లుఁబురవరం।బునఁగాంచనరత్నదీప్తములగురథంబుల్॥ ౨౪॥

సీ॥ సంగీతనృత్యకౌశలము మెచ్చుటఁబలెగాయన్నటీకైశికములునిమిరి।
దంపతీప్రణయవాదములుదీర్పఁబలెవేకువలసౌథగవాక్షకోటిదూఱి।
స్వపథశ్రమంపునీర్వట్టుచేఁబలెరతిశ్రాంతాంగనాస్యఘర్మజలమాని।
సాంకవమృగమదచంద్రసౌరభములుగైకొనంగఁబలెనంగళ్ల మెలఁగి॥
తే॥ గీ॥ పురతురంగమగమనచాతురికినోడి।వింతసిగ్గునఁదనయొక్కరింతవడిగ।
నడవమిననంగజడనగునడకలడర।నందొలయుచుండుమలయమందానిలుండు॥ ౨౫॥

సీ॥ అమితరసప్రౌఢినలరెడిసరసులనెనయుటవలనఁబద్మినులనంగ।
లలితబంధవిశేషములమహాభోగులఁడనుపుటవలనభోగినులనంగ।
ఘనతరాగములఁబెంపెనసిపల్లవశోభగరిమఁదాల్చుటఁగలకంఠులనఁగ।
తజ్జ్ఞులువినుతింపఁదగువెలలందుచుమనుటచేసురుచిరమణులనంగఁ।
తే॥ గీ॥ ప్రబలితతమంజులాస్యవిభ్రమసమృద్ధి।లలరఁబ్రీతిభరతరహాస్యములనువలఁతు।
లగుచురంభాదులజయించుసొగసునఁబురి।వఱలుచుందురువారసుందరులుబళిరె॥ ౨౬॥

సీ॥ రమణియెత్తులకేమిరతికల్పచయమిమ్మువలదందునిడుదుశేవచ్చినపుడ।
వెలయనీపుష్పాప్తివేళఁదెల్పుముతావులంటిచూచినఁదోఁచునడుగనేలఁ।
దిలకింపుమెలతామరలదండనొసఁగుమునెనరొప్పఁగావలసిననుగొనుము।
విలువఁజేకొనియెదనలరుబంతులనిమ్ముచనుబంతులిప్పుడుడంటిననుగందు॥
తే॥ గీ॥ ననుచునర్మోక్తిరచనలననుచువేడ్కఁ।దమ్మునలరమ్మమేటిచైదమ్ములఁగని।
సరసతలుచూపువిటులకుసరములిడుచుఁ।బుష్పలావికలుందురప్పురమునందు॥ ౨౭॥

మ॥ సురసాంచద్ఘనపుష్పపూరితములైసాంపొందిదృప్తాండజో।
త్కరసంచారపటుత్వముల్గలిగిరంగద్భృంగసంగీతము।
ల్వఱలన్సారససౌరభానిలసదాభంగాగమంబుల్దగన్।
బురినుద్యానములున్సరోవరములున్బొల్చున్సమత్వంబునన్॥ ౨౮॥

శా॥ ఏతాదృఙ్మహనీయసంపదలపుట్టిల్లైశుభస్థానమై।
ఖ్మాతన్వీనవరత్నకీలితవతంసంబైనయాపోలువి।
ఖ్యాతిం జెందఁగ నేలుచుండు గుణరత్నాంభోధిశత్రుంజయుం।
డాతండాతతశాతహేతిపవికృత్తారాతివీరాద్రియై॥ ౧౯॥

సీ॥ తనయశోనల్పకల్పనగాటవికిఁ బయోభృత్పథంబు కపరభృతముగాఁగఁ।
దనప్రతాపమహాజ్వలనకీలములకర్కబింబంబు విస్ఫులింగంబుగాఁగఁ।
దనజయలక్ష్మీనితంబినికఖిలదిగ్వలభులు విహరణస్థలులుగాఁగఁ।
దననిరంతరదానధారావదిక్సాగరములు గర్భజలాశయములుగాఁగ।
తే॥ గీ॥ తనవినిర్మలచరితసుధాసరోంతరమునకబ్జభవాండభాండములుపుండ।
రీకముకులాళిగాఁగ వర్తిలుఘనుర్వి।ధానమృత్యుంజయుండుశత్రుంజయుండు। ౨౦॥

వ॥ మఱియునీసమస్తప్రశస్తనిస్తులామేయసుగుణవిస్తారుండగుశత్రుంజయుండు నిఖిలాశావిలాసినీకర్ణమండితమండనాయమానకుండలీకృతకీర్తిలతాక్రాంతవిశ్రాణనపల్లవసల్లలితోల్లాససకలభూతదయాకుసుమగుళుచ్ఛుండును, నిరంకుశప్రతిభాప్రభావిభాసితుండును, కదనక్షోణీసదనసమదహృదయవైరివీరవారపరిహారప్రకారప్రచారావార్యధైర్యశౌర్యవీర్యధుర్యుండును బ్రచండాఖండకోదండవిద్యాషండప్రశాండప్రజ్ఞానధురంధరుండును, ధీరోదాత్తగుణధరాధరుండును, నయి తనకప్రతిష్ఠానపురవరంబు రాజధానిగా రాజిలరాజరాజునుంబోలెఁ దేజోవిరాజమానుండై సకలకువలయంబవక్రవిక్రమంబున నేకచక్రంబుగఁ బరిపాలింపుచుండె॥ ౨౧॥

కం॥ ఆరాజశిఖామణికిఁ గు।మారుండుకుమారసదృశమానితవీర్యో।
దారుఁడు మఖవరిజాఖ్యా।క్ష్మారమణుండలరుచుండు సద్గుణనిధియై॥ ౨౨॥

సీ॥ సరసిజాక్షుఁడువోలె సిరితోడఁ జెలరి భర్గునిభంగి సాంబానుకూలుఁడగుచు।
గంధద్విపేంద్రజక్కనిరూపుఁ దాల్చియబ్జునిమాడ్కి సుకళాపూర్ణుఁడగుచు।
పరమేష్ఠిగతిమంజుభాషాఢ్యుఁడై సరిత్పతిపోల్కి నిమ్నస్వభావుఁడగుచు।
సూర్యునిపగిదిఁ దేజోమహత్త్వముఁ గాంచి ఛినానునకైవడి దానకలితుఁడగుచు॥
తే॥ గీ॥ నాగమార్గస్థుఁడై వివిధాస్త్రశస్త్ర।వేదియై పంచనీతిపరీణుఁడగుచు।
నమరుసమధికభోగమహావిభవ।చివిభుండు మఖవ్రజపాలవిభుండు॥ ౨౩॥

ఉ॥ ఆవిభుమోముసొంపుఁగనియద్భుతమందుచుక్షీణుఁడయ్యెఁదాఁ।
జావకనైల్యమొందితగఁజంద్రుఁడుదూరపదంబుఁజెందఁగన్।
భావజుఁడింతయున్వినుచుభంగమునొందినమామఁదేర్చవే।
భూవరుఁజేరియందమునఁబోలకనంగతనొందెనిద్ధరన్॥ ౧౬॥

వ॥ మఱియునతండునారాయణాంశసంభూతుండగుటంజేసివినీతుండునసమప్రజ్ఞాసమేతుండునుంగావునజనకుననుజ్ఞయౌవరాజ్యాభిషిక్తుండై, నల, నృగ, సగర, భగీరథ, దుందుమార, సుహోత్ర, మాంధాతృ, శ్రీరామాదులకరణి ధరణీభరణదక్షుండై, దీనాలాపంబులుశరణాగతశాత్రవముఖంబులయంద, వక్రిభావంబులధిజ్యశరాసనంబులయంద, దృఢబంధంబులుసురతంబులయంద, కుటిలనటనంబులువేశ్యాజనంబులయంద, సదాపత్ప్రాప్తిచే మొఱవెట్టుటతరుణీమంజీరంబులయంద, మదాంధత్వంబునందిరుఁగుటకరిఘటలయంద, పరుషదండంబువలనఁజక్రిప్రికంపంబులువాడముటకులాలకృత్యంబులయంద, సమస్తవస్తుసంపదలందోఁచుటలీలాదర్పణంబులయంద, పాంసులాత్వంబవనియంద, చెన్నొందుచుండెఁ, దనధర్మంబునకభావంబును, దనదానంబునకప్రమాణతయుఁ, దనక్రోధంబునకస్థిరత్వంబును, దనవిక్రమంబునకసహ్యతయు, దనయశంబునకతివ్యాసంగవ్యాప్తియుఁ, దనగుణంబులకత్యాశాపరివృత్తియుఁ, దనలేమికిలేమియుండవులంజేసి యఖండసామ్రాజ్యధుర్యుండై, మహావీరుండయ్యునంబరలోకకథాభీరుండై, కామార్థపరుండయ్యునవిమలధర్మప్రధానుండై, యనేకపరిజనపరివృతుండయ్యుననేకధనుస్సహాయుండై, భూమండలంబుననెల్లెడనిరంతరపయోధారాసారంబులుజలధరంబులందుంబోలెధేనువులందును, ననంతకళ్యాణాలంకరణంబులుజనశరీరంబులందునుంబోలెగృహంబులయందును, సంపూర్ణఫలవిలాసంబులారామంబులందుంబోలెసస్యంబులందును, నపరిమితామోదంబులుసరిక్కందనాదులందుంబోలె సకలప్రాణిచయంబునందుంగలిగి విలసిల్లుధర్మపరిశీలనంబునంబ్రజాపాలనంబుఁగావింపుచుండ॥ ౧౭॥

మత్తకోకిల॥ అంతభూరమణీధృతాభినవారుణాంశుకరూపసం।
క్రాంతపల్లవకాంతిదంతురకాననాంతమనంతమో।
హాంతరంగవధూనితాంతదృగంతకాంతలతాంతసం।
బ్రాంతిభృంగలతానిశాంతముబల్వసంతముభాసిలెన్॥ ౧౮॥

చ॥ శ్రుతిహితవాక్యముల్ బలుకుచున్ ద్విజపాళి మెలంగఁ గేళిప।
ర్వతశుభ వేదులందుఁ బ్రసవర్తుదినాత్మవివాహవేళను।
న్నతలతికామహీజమిథునంబులపైనితరేతరంబుదా।
రతనిడుముత్తియంపుతలఁబ్రాలనజాలకరాజిరాజిలెన్॥ ౭౬॥

చ॥ ఎలయఁచుఁ దేఁటిమొత్తఁపుమొయిల్పయిఁగప్పిరవంబొనర్పఁగో।
యిలలనువానకోయిలలు హెచ్చఁగనచ్చఁపుఁబూవుఁదేనెసో।
నలుగురియన్వనానిలమునంగొమరొప్పఁజలించెఁగ్రొమ్మెఱుం।
గులగతిఁదియ్యమావియెలగున్నలఁగెందలిరాకుజొంపముల్॥ ౭౭॥

మ॥ వనరాశ్యుద్గతఫేనముల్ వనరమావక్షఃప్రభారమ్యమం।
డనరోచుల్ మధుపప్రతానమధుపానప్రక్రియారోప్యసా।
త్రనికాయంబులు చైత్రరాత్రిముఖనిర్యత్తారకల్ వల్లికా।
వనితాంచద్దరహాసముల్ సితసుమవ్రాతంబులొప్పెన్ వనిన్॥ ౭౮॥

చ॥ చివురుఁగటారులున్ విరులసింగిణులుందలిరాకుబాకులు।
న్నవవళిశింజినుల్ సుమపరాగమునన్మెఱుఁగెక్కఁజేసిమా।
ధవుఁడనుఁగైనమారునకుఁదానొసఁగూర్చినయస్త్రశాలల।
ట్లవిరళలీలనొప్పెవనినంచితమంజునికుంజపుంజముల్॥ ౮౦॥

చ॥ కొలఁకులఁదేలి తేలితొవగుంపులకంపులసోలిసోలిమ్రా।
కులపయిఁ ద్రాలిద్రాలిసుమగుచ్ఛసుగంధముఁ గ్రోలిక్రోలితీ।
వలగమిఁ గ్రాలి క్రాలితరుపజ్ఞులనీడలఁదాళితాళిమే।
ల్మిలుకడనీ చెనామునివనీతలశీతలవాతపోతముల్॥ ౮౧॥

కం॥ అలినీకుటుంబినులకున్। లతినీరఁపుబొమ్మరిండ్లలతికాపాంచా।
లులనవపుష్పోద్గమవే।కలవనరమతేనెవిందులనుగావించెన్॥ ౮౨॥

కం॥ వసుపతితానగుటనునల।వసుపతిమైత్రికిఁదదాశవఱలెనవిభా।
వసుఁడుత్తరంపుఁద్రోవను।మసలెన్ దనమిత్రభావమహిమవలిర్పన్॥ ౮౩॥

తే॥ గీ॥ విరహితతిమీఁదదండెత్తుమరునివిజయ।కాహళులభంగిమొరసెఁబికవ్రజంబు।
లమరెఁగోరకములుఁగింశుకములుఁగాన।నస్థలీస్త్రీలకెంపులనత్తులనఁగ॥ ౮౪॥

సీ॥ నవరసామోదంబుసవరించెనెయ్యదితరులయందునుఘనతరులయందు।
సుమనోవికాసంబుసమకూర్చెనెయ్యదిశ్యామలందుననవశ్యామలందు।
మధుపరాగసమృద్ధిమననిచ్చెనెయ్యదితమ్ములందునులతాంతమ్ములందు।
లలితకుంకుమపత్రకలనమెయ్యదినించెఁగొమ్మలందెలమావికొమ్మలందు।
తే॥ గీ॥ నట్టిసురభికిసురభివిఖ్యాతిగలుగు।టరిదియేసత్ఫలములుద్విజావళులకు।
బాలగణికలకునవీనపల్లవాప్తి।లలిఁబ్రసవయుక్తివంధ్యాదులకునొసంగ॥ ౬౫॥

జయవిభాతి.

తళతళనిమెఱుఁగలరెనలరులనుగలికలనుజలజలనివజదలుగిబలుమధువువాలెన్।
గిలకిలనికలికిచిలుకలపలుకులులిసెనలబలములలికులములనుగలయఁబోలుపారెన్।
ఫలరసములులిచిలతికలకొనలఁబోలిచెఁగలగలమనుచుబరిణతఁపుదశ్రములిలరాలెన్।
జెలువులకుఁజెలులకునువలపులెదపెలసెఁగలకలరుతులఁగొలకులనునెలకొనియెనంచల్॥

సీ॥ తరులలోఁదీవపందిరులలోవిరులమంజరులలోమకరందఝరులఁగ్రోలి।
గములైతనర్చుపూగములపైఁవగిపరాగములుపైకొనిసురాగములమించి।
చెలువొందుగుజ్జమావులయందుఁపలిరుఁగ్రోవులయందుననలతావులఁబెనంగి।
స్ఫుటములైకలితనిష్కుటములైశ్రితపుష్పపుటములైఘనవనీతటములరసి।
తే॥ గీ॥ తమినిమొగపెంటిపిల్లతండములుఁగలసి।గలశిరంబులఁజూదేనెగప్పికొనఁగఁ।
గొనగరులువిప్పియపుడుఝుమ్మనుచుఁబొవల।బొపలరొదలిడికొపమతుమ్మెదలుమెపలు॥

మ॥ కలితాశోకలతాంతదీపరుచిరంగత్కుంజగేహంబులోఁ।
గలకంఠీతతిరాగవీక్షణమునొకన్ దార్చఁగాదక్షిణా।
నిలుడల్లల్లనఁదావులంటుకొనుచోనీరంధ్రమాధ్వీరస।
చ్ఛలఘర్మోద్గములైవడంకిరిలవాసంతీలతాబాలికల్॥ ॥

మ॥ ఘనరంగంబులపైఁదమాలవృతినేపథ్యంబులొప్పంబిక।
స్వనగీతంబులతోమరున్నటుఁడులాస్యప్రౌఢిసేప్పంగను।
శ్శను కేల్డ్రిప్పుచుపల్లిపాత్రములగుంపాడవ్వసంతప్రభుం।
డనుకంపామతిమెచ్చియిచ్చెఁగుసుమప్రాంచన్మణీసూనలన్॥ ౬౬॥

లయగ్రాహి.

చందనమహీరుహములందుఁ బెనగొన్న గురువిందను నుదీవియలపందిరులలోఁ బెం
పొందివిరవాజిపువుగందవడిలేచిచనుమందమలయానిలునిఁ జెందుపెనుతావిన్
గ్రందుకొనిఘుమ్మురనుచుఁ దనరుపూబొదలసంగులమెలంగిబలుచందములచేమా
కందసుమబృందమకరందరసబిందువులవిందులుగఁ గ్రోలెనుమిళిందతతులెల్లన్॥౧౦౦॥

సీ॥ మునుమాపు నులివిచ్చుబొండుమల్లెలుసోగఁ గ్రొమ్ముడి నెరతావిఁ గుమ్మరింప
నునుజిగురాకుపాన్పులవిరిపరుపుల నెసఁగు నేలకి పొదరిండ్లఁ జొచ్చి
మధురసీధురసాత్తమదమాంద్యమునఁ బునఃపునరుపగూహనంబునమిటారి
వలిచన్నుఁగవలురంబున నాటనఁ టులకపురంపుఁ బోడిఁ జిమ్ముకమ్మతెమ్మె॥
తే॥ గీ॥ రలునితాంతోపరతిపరిశ్రమసముద్ధకరమగల్లతలస్వేదకణికలార్పఁ
బతులదెసఁ గూర్కు సతులు లేపకడఁ జెలసి రలఘునిష్కుటశుకపికకలకలములు॥ ౧౦౧॥

వ॥ ఇట్లు సకలజగదామోదకరవిలాసభాసురంబులగు వసంతవాసరంబులు జరుగు చుండనఖండసౌందర్యధుర్యతామకరధ్వజుండగు మఖ్యవజుండు పుడమిం బాలింపుచుండె॥

కం॥ అనిమార్కండేయమహాముని క్రోష్టికిఁ జెప్పినట్లు ముదమునఁ బక్షుల్
వ్వినుపించిననపుడా జైమినియవ్వలికథనుఁ జేర్మి మెయినడుగుటయున్॥ ౧౦౩॥

చ॥ సురగిరిధీరధీరచితశోభితదివ్యకలాప్రసంగసం
గరజయశూరసూరిజనకల్పకపాదపపాదసావనా
చరచరమార్గసారగురుసన్మయచిన్మయసాక్షిభాస్వరా
స్వరపరిభావభావభవసంహరసంహితసంహతిస్తుతా॥ ౧౦౪॥

కం॥ ప్రేమాస్పదవరకామాకామాంతకయంతకాంతకాకాంతియశో
ధామాధామవిజితరిపు భీమాభీమబలయోధభీమస్తోమా॥ ౧౦౫॥

పంచచామరము.

మలీమసప్రణాశభాసమానితాత్తధీరసా
విలాసమానసప్రకాశవిశ్వకృద్దయారసా
కలాపసత్కళాకలాపకావ్యకంజఖంజనా
పలాశభంజనప్రతాపభక్తచిత్తరంజనా॥ ౧౦౬॥

మాలినీ.

నిరుపమగుణజాలానిర్మలానందలోలా।
సురుచిరశుభలీలాశోభితాత్మైకహేలా।
స్మరహరవరఖేలాసంవిదామేయశీలా।
సురమునిపరిపాలాశూలిసృష్ట్యాదిమూలా॥ ౧౦౭॥

గద్య.

ఇదిశ్రీమదిమ్మానేన్యన్వయపయఃపారావారరాకాసుధాకరానవరతదేవబ్రాహ్మ
ణపూజావిధేయదిగంతరాక్రాంతయశఃపరిపూరితశ్రీబాపనార్యపౌత్రవీరే
శలింగనాయకపుత్త్రశ్రీమద్గౌరీరమణచరణారవిందామందమకరంద
పానతుందిలేందిందిరాయమాణశ్రీదక్షిణామూర్తి రామజోగి
గురుప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రభాషాచతు
రకవితావితానానూనవైభవబుధజనవిరాజ
మానశరభలింగాభిధానప్రణీతంబైన
యలంకారచంద్రోదయంబను
మహాప్రబంధంబునందుఁ
బ్రథమాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

శ్రీ మఖధ్వజ చరిత్రంబను నామాంతరము గల

అలంకారచంద్రోదయము.

ద్వితీయాశ్వాసము.

క౦॥ శ్రీరమ్యగుణాభరణా। నారాయణబాణవరణనతజనవిస్తా।
రారాధితనిత్యదయాంకూరామృగయాపురీశగురుగుణవేశా॥ ౧॥

తే॥ గీ॥ అవధరింపుముమునుమృకండ్వాత్మజుండు। క్రోష్టికి తేటఁగించినట్లు సద్గోష్ఠినమరు।
జైమినికినెమ్మనముగడుసంతసిల్లఁ। బక్షిరాజంబులిట్లు చెప్పందొడంగె॥ ౨॥

వ। అంతనొక్కనాడుమఖధ్వజుండుపురోహితామాత్యబంధుమిత్రాదిపరిజనసమే
తుండైజనకుసన్నిధానంబుననిండోలగంబునఁగొలువైయుండుసమయంబున॥ ౩॥

సీ॥ ఉదయించురవిమించునదలించుజగిమించునొడలితోముడిచినజడలతోడ।
సరసీరుహాముఁగేరుకరమునమీరుదండంబుతోనూర్ధ్వపుండ్రంబుతోడ।
బంగారుజిగిసారుపొంగారుకుండలద్యుతులతోశ్రుతివాక్యతతులతోడఁ।
దెలిజందెములపొందికలఁజెందునక్షమాలికలతోనరుణశాటికలతోడ॥
తే॥ గీ॥ సలలితామలజలకమండలువుతోడ। డంబుమీఱినకృష్ణాజినంబుతోడఁ।
దనరనరుదెంచెగాలవమునివరేణ్యుఁ। డశ్వరత్నంబొకటివెంటనడుగుదేర॥ ౪॥

శా॥ ఆరీతింజనుదెంచియమ్మునివరుండస్తోకచామీకర।
స్ఫారోదారకవాటగారుడరుచివ్యాకీర్ణరాణ్మందిర।
ద్వారంబున్నతరోహణాద్రికటకోదంచన్మహాగహ్వరా।
కారంబుద్ధతనీరముల్గడచిరాఁగాఁబార్శ్వభాగంబునన్॥ ౫।

సీ॥ కరదీప్తికనకకంకణకలక్వణముతో రమణీమణులుచామరములువీవఁ।
జరణనూపురములసాలభంజికలట్లుశరణాగతనతారివరులుదోఁప।
సామంతభూపామణీమయూఖములుసంధ్యారుణాతపములనవఘళింప।
వివిధవేదాగమవిదులగువిద్వజ్జనులుశ్రుతిస్మృత్యర్థములనుదెలుప॥
తే॥ గీ॥ హారకుండలమకుటకేయూరకటకమణులుదీపింపఁగులశైలమధ్యమేరు।
వనఁగసభికులనడుమసింహాసనస్థుఁడగుచుఁగొలువున్నశత్రుంజయనృపుఁగనియె॥ ౬॥

కం॥ కనుఁగొనిఘనమగుముంగిటఁగనదిందూపలనిబద్ధకక్ష్యాంతరసీ।
మనుబ్రతిబింబితమైనిజతనురుచిదనరమునియవనిధవుదరికరిగెన్॥ ౭॥

కం॥ వచ్చినమునిఁగనియెదురుగవచ్చిప్రణామంబొనర్చివరభక్తినయం।
బచ్చుపడనర్ఘ్యపాద్యములిచ్చిసుఖాసీనుఁజేసినృపవరుఁడనియెన్॥ ౮॥

ఉ॥ ఓమునినాథభూరిసుకృతోదయమీసుతశిష్యకోటికిన్।
సేమమె? వహ్నులన్ గ్రతువిశేషములున్విలసిల్లునే? ఫల।
స్తోమముతోడనాశ్రమవసుంధరభూరుహసస్యశాలిగో।
ధూమములుండునే? వ్రతవిఘ్నదగు నే? విగతాంతరాయతన్॥ ౯॥

కం॥ మీరుమహాత్ములరక్షకులరారయమీదర్శనముశుభాస్పదముగదా।
మీరాకవలనఁబావనమైరాజిలెమన్నివాసమమలచరిత్రా॥ ౧౦॥

కం॥ అనివినుతించినజనపతికనియెమునీంద్రుండుసావరాగ్రణియుష్మ।
ద్ఘనధర్మపాలనంబుననిశముసకలంబుభద్రమయ్యెడుననినన్॥ ౧౧॥

ఉ॥ మానవనాథుఁడిట్లనియెమౌనివరేణ్యభవన్మనోరథం।
బేనొనఁగూర్తుమీరిచటికేమికతంబుననేగుదెంచినా।
రానతియిండుశీఘ్రముగనన్నఁదురంగవతంసమున్మహీ।
జానికిఁజేతఁజూపిమునిసత్తముఁడిట్లనిపల్కెవెండియున్॥ ౧౨॥

మ॥ వినుముర్వీవరయజ్ఞమేనొకటిఁగావింపంగదీక్షింపుచో।
దనుజుల్కొందరుసింహసూకరమృగాదవ్యాఘ్రరూపంబులన్।
ఘనమాయాగతివచ్చిహెచ్చిమసువిఘ్నంబాచరింపందదా।
హననోద్యుక్తుఁడనయ్యుమత్తపమువమ్మౌనంచులోనెంచుచున్॥ ౧౩॥

కం॥ కొండొకవెరవూహింపుచు।నుండఁగ మఘశాలికాంతరోజ్జ్వలహోమా।
ఖండంబగుకుండములో।నుండి మహోద్దండతేజ మొక్క హయంబున్॥ ౧౩॥

తే॥ గీ॥ యజ్ఞపురుషుండు గొనివచ్చి యాతఁ డనియె।నోయి మునివర్య యీతురగోత్తమంబు।
నలమఖవ్రజునకొసంగుమతఁడు నీదు।సవము నిర్విఘ్నముగఁ జేయఁజాలు వెలమి॥ ౧౪॥

వ॥ మఱియు నీయుత్తమాశ్వం బధికబలసంపన్నం బేకరాత్రింబునం జతుస్సముద్ర ముద్రితవసుంధరావలయంబునం బ్రిమ్మరివచ్చు నితరలోకగమనంబును గగనయానంబునుం గలిగి యాహవజయంబొనఁగూర్చునదియు నుంగాక గరుడుని యంశంబునం బ్రభవించిన యీ తురంగరత్నంబు నీమఖవ్రజుండు పక్కని తరులెక్కంజాలరతండు దుష్టనిగ్రహశిష్టపరిపాలనార్థంబునకై తజ్జనకతపోమహిమంబునం జేసి శ్రీమన్నారాయణుం డేతద్రూపంబున నవతరించిన మహామహుండును, సర్వభూతాంతర్వ్యాప్తుండుఁ గావున వాసుదేవుండును, సచ్చిద్రూపుండుఁ గావునఁ బ్రజ్ఞాఘురంధరుండును, మఖవ్రజసంరక్షకుండుఁ గావున మఖవ్రజనాముండునై వెలుంగుచున్న వాఁడ మహాత్ముండు భవన్మఖరక్షణంబుఁ గావింపనోపుఁ గాన నవ్విధం బాచరింపుమని యెఱింగించి యయ్యగ్నిభట్టారకుండంతర్హితుండగుటయు సవిస్మయహర్షంబుతో నీయశ్వరత్నంబుఁ దోడ్కొని భవత్సముఖంబునకరుదెంచితిం గావున, నరేంద్రా? నీనందనుండిక్కార్యనిర్వహణంబు సేయుటకై జన్మించిన శ్రీమన్నారాయణుండు గాని కేవలనరమాత్రుండుగాఁడ స్మదీయమఖరక్షణంబున నద్దివ్యతేజానకు లగ్గగునని పలికిన నాశత్రుంజయభూభుజుం డట్లకాక యనియత్యంతసంతుష్టాంతరంగుండై నిజనందనుం దిలకించి నీవీమునివర్యునియభీప్సితంబుఁ దీర్చుట యవశ్యకర్తవ్యంబు గావున॥ ౧౫॥

కం॥ మున్నలవిశ్వామిత్రుని।జన్నము రక్షించు రామచంద్రుని గతినీ।
జన్నంబుఁ గాచి సుజనో।ద్యన్నుతిఁ గైకొనుము శోభితనయా తనయా॥ ౧౬॥

ఉ॥ వీరు మహాత్ములార్యులు వివేకపరిష్ఠులు సత్తపోనిధుల్।
కారుణికోత్తముల్ మునులుఁ గావున వీరలయజ్ఞరక్షకై।
ధీరత నేగి దానవులఁ దీవ్రశరంబుల గెల్చి విక్రమో।
దారతఁ జెందిదీవెనలనందిర యమ్మునరమ్మునావుడున్॥ ౧౭॥

కం॥ మునిఁ దొలుతననిచి పిమ్మట।జననాయకనందనుండు జనకాజ్ఞనుఁ గై।
కొనివల్లెయని యపుడ।మ్మునియాశ్రమమునకు నరుగ ముదితహృదయుఁడై॥ ౧౮॥

సీ॥ పసఁగుల్కు పసిఁడిఱొమ్మిసిమిపాగ ధరించి డంబుమీఱిన కత్తళంబుఁ దొడిగి।
కానునజిలుఁగు చెంగావికాసె బిగించి కళుకు బంగరు సూరెమొల ఘటించి।
కురువిందచూడమైకొలుకేడెము పచ్చపఱుజువాలు నుగటిపైనమర్చి।
దుగదొనల్ భుజములఁ దగిలించి నిగనిగనీన్లలంపుసింగిణి కేలఁ బూని।
తే॥ గీ॥ చరణముల గండపెండెరఁపు రుచి గప్పఁ। గరతలంబున వీరకంకణము మెఱయ।
వీరరసమిట్లు మూర్తిభవించెననఁగ। నమరె గమనోద్యమమున దేజము తలిర్ప॥ ౨౦॥

సీ॥ హురుమంజిపనుల పక్కెర పైని సాంపారపారసీకపు పట్టుపల్లమమర।
జిగిపెంపు రతనంపు మొగపట్టి మెఱుఁ గొప్పగొప్పతళ్కుల పాగ గొనబు మీఱ।
దుగవంకనకలంకమగు నంకవన్నెలు పన్నెలు గుల్కు మువ్వసరులెసఁగ।
శిరమునఁ బీలికుంచె తురాయి పొలుపొంద పొందళ్కు పాదనూపురము లడర।
తే॥ గీ॥ ఖడ్గఖేటకతూణశార్ఙ్గముల నుభయ। పార్శ్వముల నొక్క సాహిణి బన్ని యనుప।
మునివరానీతధవళాశ్వమును నరేంద్రుఁ। డెక్కె నుచ్చైశ్రవము నెక్కు నింద్రుపగిది॥ ౨౧॥

కం॥ వందిజనం బందందన। మందగతి నొప్పియ రాజమార్గంబున నా।
నందముతో ముందరభట। బృందము తనుఁగొలువ నగరు వెలువడి యంతన్॥ ౨౨॥

చం॥ క్షితిపతి మెల్లనన్ దఱటు చేసిన నత్తురగోత్తమంబు తి।
ద్రుతగతినై చలచ్చపలరూపునఁ జాపవిముక్తమార్గణా।
కృతినుడు వీధిఁ బర్విడు ఖగేంద్రము రీతి మరుత్తరశ్చర।
త్సితఘనఖండమట్లు బఱచెన్ ఖురజోరురజోవృతాధ్వమై॥ ౨౩॥

పంచచామరం॥ ఘుళంఘుళాయమాన కంఠఘంటికా విరావమై।
ఝుళంఝుళం నినాద పాదసక్తనూపురాఢ్యమై।
ధళద్ధళత్కృకాటికాగ్రధౌతకేసరౌఘమై।
హళాహళిన్ సమీరవేగమత్తురంగమేగఁగన్॥ ౨౪॥

కం॥ ప్లుతవల్గితరేచితధో। రితకాస్కందితముల నెడుపృథుగతుల సమం।
చితచతురత నయ్యశ్వము। నతిదూరముఁ బఱపి నెమ్మి నరుగుచు నెదుటన్॥ ౨౫॥

మ॥ అచలాభర్తగ నెన్ మునిప్రికరదత్తానర్ఘ దేవార్ఘ్యతో।
యచిరాసేచనలబ్ధపుణ్యఫలశంకాపాదిశుంభత్ఫల।
ప్రచురానమ్రనవామ్రిక్రమవిటపభ్రామ్యత్సుకానీకస।
ద్వచనాళీప్రకటీకృతార్థనిగమాంతం బాశ్రమోపాంతమున్॥ ౨౬॥

శా॥ అంతేవాసికృతాగమాంతపఠనం బారబ్ధదేవార్చనా।
త్యంతోద్గీర్ణసహస్రనామకమునిత్యాజ్యాదిహోమక్రియా।
సంతుష్టోజ్జ్వలనంబు శీఘ్రఫలితశ్యామాకనీవారసం।
క్రాంతంబై కనుపట్టె గాలవమునీంద్రప్రస్థానమా తేనికిన్॥ ౨౭॥

మ॥ అలరెన్ గొంజివురాకుపెన్నెడలతో నాదీర్ఘశాఖాభుజాం।
చలచంచత్కలికాక్షమాలికలతో సారంగగానాగమం।
బులతోఁ బుష్పడిబూదెతోఁ దరువరంబుల్ మౌనిసమ్రాట్త్వమం।
డంబుపాథోలవవర్థితంబు లగుటన్ దాద్రూప్యమున్ దాల్చెనా॥ ౨౮॥

కం॥ చుంబితశుకశిశుకబిడా। లంబుతరత్నవ్రజోపలాలితసారం।
గంబావృతభుజగమయూ। రంబగుచుఁ దదాశ్రమంబు రాజిలెనరుదై॥ ౨౯॥

సీ॥ హరిణశాబములు జిహ్వాపల్లవములచే మునికుమారులపదంబులు స్పృశింపఁ।
గ్రతుశాలికావినిర్గతహోమధూమమున భ్రాంతిఁ గని మయూరంబు లాడ।
ఘనవాయసౌఘముల్ వనభూతబల్యర్థముక్తాన్నకబళముల్ మ్రాఁగి మెసవ।
స్థండిలన్యస్తకాషాయంపుమడతల నెత్తిదుప్పిపిల్లలు నిదురఁ బోవ।
తే॥ గీ॥ ఫలసమిత్కుశకుసుమాదిభరితమనుప। మాంబుపూరితపద్మాకరంబు నగుచుఁ।
దనరి నతదాశ్రమముఁ జొచ్చె ధరణివిభుఁడు। సంభ్రమాశ్చర్యములు మదిసందడింప॥ ౩౦॥

కం॥ క్రమోలఁగనుంగొని యొనుజన। పాలుం డనపాయనియమపరిణతమేధున్।
పాలితసాధుసుబోధున్। గాలవమునినాథు సామగానసనాథున్॥ ౩౧॥

చం॥ కనితురగంబు డిగ్గి కుతుకంబున నద్ధరణీశుఁ డత్తపో।
ధనునకుఁ దత్సమీపగతతాపసకోటికి భక్తియుక్తి వం।
దన మొనరింప స్వస్తివచనంబు లదీవెనలిచ్చి యంచితా।
సన మొసఁగన్ వసించి విలసద్వినయంబున వారికిట్లనున్॥ ౩౨॥

ఉ॥ మీరు మహానుభావులరు మీమహిమంబు లగణ్యముల్ తపః।
పారగులార లోకనుతపావనభవ్యచరిత్రులార మీ।
భూరికృపాకటాక్షపరిపూర్ణతగల్గుటచే భవత్పదాం।
భోరుహసన్నిధానముఁ బొందితి ధన్యుఁడనైతి నెంతయున్॥ ౩౩॥

ఉ॥ నావుడు రాకుమారువచనంబులకమ్మునిసంతసింపుచున్।
దావచియించెనిమ్మధుదినంబులుసర్వమఖక్రియార్హముల్।
గావునసర్వతోముఖమఖండఫలప్రదమాచరించెదన్।
క్ష్మావర?నీవుతత్క్రతువుఁగావుమువిఘ్నమువొందకుండఁగన్॥ ౩౪॥

కం॥ అనినియమించినజనవర।తనయుండటుగాచియుండఁదత్క్రతువిధిక।
మ్మునివరుఁడుదీక్షఁగైకొని।ఘనులగుఋత్విజులఁగూడిగావించుతరిన్॥ ౩౫॥

చం॥ ఒకఁడుమృగేంద్రరూపముననొక్కఁడుబెబ్బులిరూపుఁదాల్చివే।
ఱొకఁడురుభల్లుకంబుగతినొక్కఁడుభీకరసూకరాకృతిన్।
ప్రకటమహాస్వనంబులడరంగనరాళకరాళదీర్ఘదం।
ష్ట్రికలెసఁగన్దదాశ్రమముఁజేరిరిక్రూరసురారులొక్కఁటన్॥ ౩౬॥

శా॥ ఆరీతిన్జనుదేరఋత్విజులుశాలాభ్యంతరాగ్నిక్రియా।
ప్రారంభంబులుమానిభీతిమెయిఁగంపంబొందనధ్వర్యుఁడా।
హారావంబులొనర్పఁగావెఱవకుండంచున్రణోద్యుక్తుఁడై।
యారాజన్యకుమారుఁడయ్యెడనవార్యంబైనశౌర్యంబునన్॥ ౩౭॥

చం॥ తురగమునెక్కిచాపమునఁదూపులనేపునఁగూర్చిధైర్యవి।
స్ఫురదురులక్ష్యలాఘవవిశుద్ధులెసంగఁదొలంగకామహా।
సురకుహనావిడంబమతిసూక్ష్మజవమ్మునవమ్ముగాగని।
ష్ఠురశరజాలముల్బఱపుచున్గవిసెన్గొనయంబుమ్రోయఁగన్॥ ౩౮॥

శా॥ క్ష్వేళాఘూర్ణితదిక్తటంబుకుహనాసింహంబుజంభారిదం।
భోళిస్పర్ధినఖాంకురంబులఁగరంబున్నుగ్గుఁగావించుచున్।
వ్యాలోలద్రసనారుణాగ్రవివృతాస్యంబైమహీజానిపైఁ।
గీలాడించినజంత్రమట్లుఱికలంఘించెన్బలోదగ్రతన్॥ ౩౯॥

ఉ॥ కింకదలిర్పనట్లుగమకించినసింగఁపురక్కసున్మహా।
హుంకృతిమీరఁగేడెముననొడ్డుచుదక్షిణపాణిచేతన।
భ్రంకషధాళధళ్యరుచిరాజిధురీణకృపాణమెత్తియే।
శంకకులుండతండుదునుమాడెఁబ్రమత్తతదుత్తమాంగమున్॥ ౪౦॥

క౦॥ గొబ్బునఁ గేళ్ళు ముకుచు మెయి। గబ్బునకున్ మాఁగుదంశగణ మొలయంగా।
నబ్బురపుబొబ్బరింతల। బెబ్బులి పొలదిండి దండివిభుపైఁ గదిసెన్॥ ౭౧॥

చ౦॥ కదసిన వారువంబుఁ బెడగా నుఱికించి మఖవ్రజప్రభుం।
డొదవినరోషవిస్ఫురణ నొక్కవడిన్ సెలవింట నిష్ఠుర।
ప్రదరముఁ గూర్చి యేసె నుదరంబదరన్ ఖిదురంబు దాఁకిన।
స్లైదవిదళించి శోభయకృదీక్షణమాకపటంపుఁ గ్రోల్పులిన్॥ ౭౨॥

క౦॥ భల్లూకరాక్షసుఁడు నుపరి। ఫుల్లారుణనయనుఁడగుచు భోడునరాఁగా,
వల్లభుఁ డొకభల్లమునం। దొల్లిఁటియట్ల నెవినిర్జితునిఁ గావించెన్॥ ౭౩॥

మ॥ శరకుంతక్షురికాదిసాధనవిశేషప్రౌఢి నిట్లా నిశా।
చరదోర్దర్పమడంచి మానులు సురల్సంతుష్టులై మెచ్చన।
ధ్వరముస్సాంగముగాఁ గ్రబోచి ముదితస్వాంతంబుతో నుండ భూ।
వరుతో మార్కొనె సూకరాసురుఁడు దుర్వ్యాపారమే పారఁగన్॥ ౭౪॥

సీ॥ ఘుర్ఘురధ్వనులీన ఘోషించి సటలుబ్బఁ గొమ్ములనశ్వంబుఁ గుమ్మి కుమ్మి।
వ్రేటుకోలందికి వెసనందకందినట్లడరి వేఱొండెడ కరిగి యరిగి।
కుఱుఁగట నుండి కన్నొత్తిఁగించి వవ్వగాఁ దొలఁగి యొక్కచోట నిలిచి నిలిచి।
బిరబిరఁ బరువెత్తి పెనఁగి పైకొని డాసి బెదరి పెన్బొదలలో నొదిగి యొదిగి।
తే॥ గీ॥ గట్టుపుట్టయనక యిట్టట్టుఁ ద్రిప్పలఁ। బెట్టి బెట్టిదంపుమట్టి చిప్ప।
మట్టి బిట్టు జిమ్మి గుట్టు నన్నృపుఁ బట్టిఁ। బట్టి చలముఁ బట్టి కొట్టఁ దలఁచి॥ ౭౫॥

లయగ్రాహి.

వంచనగతిన్ మిగులఁ జంచలమతిన్ బొదలఁగం జెలసుదూఱి సముదంచితరవంబున్।
మించి యొనరించి కడుఁ బొంచి మెయిఁ బెంచి జడిపించి మఱపించి యలయించి బలుశీవిన్।
జించితరుసంచయముఁ గుంచితముగాఁ గఁబఱపించి సడలించి పెకలించి బహుదూరం।
బెంచి మఱలించి బురణించి కనుపించి కికురించి కుదియించి గమనించి కిటి మించెన్॥ ౭౬॥

క౦॥ దానవపఁగ్రగుఁడగు కిటి। దానవుఁడుగ్రుఁడయి జవని దానవరగతిన్।
దానవలీలఁగ విసెడెం। దానవసుమతీధవుండుఁ దలఁకక కడఁకన్॥ ౭౭॥

క౦॥ పటుదంష్ట్రానిహతాశ్మచ్ఛటననలకణంబు లాలుకఁ జనుదెంచెడున।
క్కిటిదైత్యు మేనఁ దూపా। క్కుటిమిక్కుటమగుచుఁ బ్రక్కగాఁడఁగ నేసెన్॥ ౭౮॥

కం॥ ఆయమ్ముతీవ్రగతినై । యాయమ్మున సాటిపాటి తాస్థికమై బ।
ల్గాయమ్మెమ్మనర్పనొచ్చిన। కాయమ్మున నెత్తురొలుకఁగ దువడిఁ బఱచెన్॥ ౪౯॥

చం॥ బరువడిఁ బర్వఁ దోడ నెన్నృపప్రవరుండునుఁ గూడ ముట్టి భూ।
ధరవనదుర్గసాగరనదంబుల నేకములుత్తరించి త।
ద్గురుహయమే సహాయముగ దూరమునం జని కాంచెఁ జూంబితాం।
బరశిఖరోల్లసన్మణిసమాజము రోహణశైలరాజమున్॥ ౫౦॥

సీ॥ తతశిఖామరకతద్యుతుల దూర్వాంకురశంక మేయఁగ నెలజింక గదురఁ।
గటక గారుడములఁ గన్గొని భీతిమైరవిరథభుజగరజ్జువులు జార।
నమితేంద్రనీలగండములకిభభ్రాంతిని రుదరీసుప్తోద్ధహరులు దుముక।
ఘనవజ్రశృంగాటకములు గంగార్ఘురులనుచు దేవర్షులు మునుఁగఁ దొడరఁ॥

తే॥ గీ॥ ప్రకటితాధిత్యకా పుష్యరాగములకు। సురుచిరాగమసుమపరిచ్యుతమరంద।
బిందుతృష్ణమిళిందముల్ గ్రందుచున్న। యన్నగము విన్ననువు మెచ్చె నవనివిభుఁడు॥

చం॥ పవిధారం దెగినట్టిచట్టుపలు పైపై రాయిడిం జిందునైం।
దవబింబామృతబిందురాజిఁ బునరుత్పన్నంబులై యుత్కట।
చ్ఛవులం గార్కొనెనోయనం గిరిపార్శ్వచ్ఛన్ననీరంధ్రవే।
ణువనంబుల్ శుకవర్ణపర్ణతతులం దోఁచెన్ నృపాగ్రంబునన్॥ ౫౨॥

ఉ॥ రంగదహార్యశృంగనలరాగవిభాగత రాగమైవియ।
ద్గంగతరంగపంక్తి దవుదవ్వులమింట ననంతదీప్తియ।
య్యెంగురుచిత్రలీలగగనేందిర దాల్చినయింగిలీకపున్।
రంగు తెఱంగునం గడుహొరంగగు చీరచెరంగులోయనన్॥ ౫౩॥

తే॥ గీ॥ తరణికిరణోష్మఁ గరఁగి యిధ్మములఁ దొరఁగి। వజ్రఫలకమ్ములంటి జవ్వాది వలచు।
తీవెయిండులు కానన దేవతాళి। కేళికా శాలికల భంగి గిరిఁ జెలంగె॥ ౫౪॥

కం॥ సల్లకిపల్లవములు దిన। నెల్లెడఁ దుండములు సాచు నిభముల రొదభీ।
తిల్లు తెలిజల్లిమెకముల। జల్లులు రెల్లుల్లసిల్లుచాడ్పునఁ దోఁచెన్॥ ౫౫॥

సీ॥ పైపట్టముగ్రవాలుపరువంపుఁ జంపకప్రసవాళులనఁగ భర్మమయతటులు।
తటులందు వెదురుముత్యముల నెత్తములాడు చెంచుగుబ్బెతలదీపించు పొదలు।
పొదలపైఁ బొదలు నంబుదములు గర్జింపఁ దొలిమొల్కలెత్తు వైదూర్యమణులు।
వైదూర్యమణుల తేవలకుల్కి మింటఁ గట్టనితోరణంబులై చనుశుకములు॥

తే॥గీ॥ శుకములకుబింబికాఫలస్ఫూర్తిఁ దెలుపు। పొలుపుగలవాతెఱలవేలుపుంజెలులునుఁ।
గలిగివిలసిల్లునస్మహాచలముపజ్జ। ధరణిపతివెంటరాఁగిటిదానవుండు॥ ౫౬॥

ఉ॥ చీకురువాయిచిమ్మెటలుజీబనిఁద్రోయఁగగబ్బిడాయిపె।
స్వాఁకలగబ్బులుబ్బమునముంగిఁటమర్కటకీటనిర్మితం।
బైకనుపట్టుమగ్గములనంటినపాఁపపొరల్చలింపఁగాఁ।
జీకువలన్ననోయనుచుఁజెన్నగునొక్కగుహాంతరాళమున్॥ ౫౭॥

ఉ॥ తూకొనినన్మహీపతియుఁదోడనెతద్గుహఁజొచ్చిడాయఁగా।
నాకిటిదానవుండునిబిడాంజనపుంజములంజయించుపెం।
జీకఁటిలోనడాగివెతచేతనదృశ్యతనొందెఁబిమ్మటన్।
రాకొమరుండుధైర్యమడరంజనియెన్గవిలోననొంటిగన్॥ ౫౮॥

కం॥ క్రౌంచవివరంబువెలువడు। నంచపగిదిఁదన్మహాగుహాచరమద్వా।
రాంచలమునిజసితాశ్వము। దంచితగతిఁగడచినడువనధిపునకెదుటన్॥ ౫౯॥

సీ॥ ఏలాలతాజాలడోలాకలితకీరబాలానుస్ఫుటాలాపలాలితంబు।
మందారమాకందబృందామితమరందసందోహనందితేందిందిరంబు।
ఝిల్లీకుచోల్లీఢమల్లీలసద్గుచ్ఛవల్లీమతల్లీపరివేల్లితంబు।
పారావతనటన్మయూరాతతకిశోరవారామితారవోద్గీరణంబు॥
తే॥గీ॥ మానితానూనపికకాకలీనినాద। లీనకాననదేవతాగానజాయ।
మానసూనప్రియాళుప్రతానలీన। పీనరుచియైనయొకకానకాననయ్యె॥ ౬౦॥

సీ॥ మాతులుంగలవంగమందారజంబీరచందనపిచుమందసాలతాల।
కురువకభల్లాతకోవిదారకదంబకరవీరఖర్జూరకనకపనస।
బదరీవకుళనాగభంటాకిపున్నాగకపళీప్రియాళుమాకందకుంద।
మాధవీతక్కోలమరువకహింతాలవంజుళశింశుపాపాటలమధూక।
తే॥గీ॥ కుటజమోరటభండీలకులకకిలిమి। కాంచనాహ్వయకాండేక్షుకారవల్లి।
నారికేళాదిభూరుహవారములను। కనులపండువనొందెడికాననంబు॥ ౬౧॥

వ॥ అట్లుపొడచూపిననవ్వనప్రాంతంబవనీకాంతుండుడాయనచ్చెంతలననంతహ
సంతికావాసంతికాక్రాంత వకులతర్వంతరనిరంతరదంతురలతాంతనిష్క్రాంతఘుమఘు
మాయమానసుగంధబంధురగంధవాహకిశోరవిహారంబులును, హారమౌక్తికవ్రాతంబుల

చెన్నునఁజెన్నలరు క్రొన్నిగ్గుమొగ్గలనెలకొన్న పొన్నగున్నలమిన్నలము క్రొన్ననలసన్నపు
పొప్పొడులయొప్పునఁగుప్పతెప్పలైయనఁటిపొరలనుప్పతిల్లు కప్పురంపుదుమారమ్ములమరుం
గుపడునీరంబులును, నీరంధ్రతమతమాలద్రుమసముదయతమోవిమోచనసమర్థద్యుమణికి
రణాయమానంబులగునశోకానోకహకుసుమగుచ్ఛంబులవలనజలజలనఁజిలుకునలరుబలుదే
నెసోనలకు వానకోయిలల చెలువునఁగలయ మెలఁగునలికులంబుల కలఝంకారంబులకను
సారంబులగుసమీరపూరితవేణురంధ్రనిర్గతనిస్వనంబులునుంగలిగివివిధతరులతాజాలంబు
నకాలవాలంబును, మధురఫలసముదయంబునకుదయంబును, సుగంధకుసుమప్రకరంబు
నకాకరంబును, శృంగారలతాభవనంబులకుఁగులభవనంబును, శుకపికప్రముఖసకలశకుంత
వారంబునకాధారంబునుఁ, గెంపుసొంపులనింపారుచివురుజొంపంపుఁబట్టులకువిడిమట్టు
ను, గంబుర్రాపచ్చికస్తురితట్టుపునుంగులతావులకుఁదావును, చలువవెలఁదాల చెలువులకు
నెలవును, మావిమోకలతీవికిదీవియు, తలిరాకులతేటకుమాటయునైనెనీటలరి, ముగు
దపగిదినవవయోవిలాసంబునంజెలఁగి, ఋతుస్నాతరీతినాతతహరిద్రాంకంబులందనరి, బా
లింతపోలికలాలితప్రసవసంపదంబొనరి, యింద్రజాలంబుచందంబునవిచ్చుమొగ్గలనె
సఁగి, శుభవస్తుప్రభవవిభవాభిరామంబగునయ్యారామంబారామపట్టాభిషేకసమయం
బునుంబోలెఁబ్రశోభితభూమిజాశేషశాఖామృగకాండంబై, కాండంబునుంబోలెనూ
త్నపత్రసుందరంబై, దరంబునుంబోలెబహులార్జునప్రభామహిమంబై, హిమంబునుం
బోలెనసహమానఖగరాజోదయంబై, రాజోదయంబునుంబోలెసంభరితసారంగంబై, సా
రంగంబునుంబోలెనధిగతమహీభృత్సన్నిధానంబై, నిధానంబునుంబోలెఁగనకరత్నాగ్ర
జన్మంబై, యగ్రజన్మసముదాయంబునుంబోలెగాయత్రీజపాసక్తాలోకంబై, లోకంబునుం
బోలెవర్ధమానసకలప్రాణిచయానందకంబై, నందకంబునుంబోలెమాధవాలంకృతంబై,
మన్మథావేష్టితంబయ్యునునీలకంఠసమన్వితంబై, దేవవల్లభవిరాజితంబయ్యునుబహుళ
పలాశోపచితంబై, వితతకీచకసంవృతంబయ్యునుసంతతానిలడింభకసంచారంబై, పూత
నారమ్యంబయ్యునుఁగృష్ణసారప్రకాశమానంబై, కుంభిజాతస్ఫురితంబయ్యునువిజృంభి
తమహావీరద్రుపదంబై, గంధర్వసేవితంబయ్యునుగంధర్వసేవితంబై, లలితోత్కలికాకలి
తదివ్యమహిళాగణంబయ్యును లలితోత్కలికాకలితదివ్యమహిళాగణంబై, సుమధురసా
లాన్వితంబయ్యును సుమధురసాలాన్వితంబై, వానప్రస్థనివాసంబయ్యునువానప్రస్థని
వాసంబై, ప్రకాశింపుచుండఁదదీయమధ్యప్రదేశంబునందురగంబునడుపు మంజనుచుం
డెనాసమయంబున॥ ౬౨॥

సీ॥ పూచినసుఁజిన్నిపొన్నగున్నలచేతవిరిసినమొల్లపందిరులచేత।
పండితేనియలొల్కుపనసమ్రాకులచేతననిచినసంపంగికొనలచేత।
మకరందములుజిందుపవకులపంక్తులచేతభుగభుగవలచుపుప్పొడులచేత।
పొరలఁగప్పురములొప్పననంటిగమిచేతపన్నీటివఱపతుంపరలచేత॥
తే॥ గీ॥ మించునొకకేళివఁగమ్మతెమ్మెరలువీవ। సురుచిరానంతరత్నమందిరముచెంత।
సంతసముగూడఁబుష్పవృత్తములనీడ। నళులుశ్రుతులీననుఁగునెచ్చెలులలోన॥ ౭౩॥

సీ॥ చన్నిచ్చుహారిణులసగముగ్రోలుకిశోరనివహంబులునుసెంతనిదురఁబోవ।
నలఘుమూర్ఛనలచొప్పాలించుననుఁగుబిత్తరులుచిత్తరువయందంబునొంద।
తానున్నచంద్రకాంతపువేదిగరఁగిపాదాలక్తకములంటిజాలువార।
రాగసంగతిఁజొక్కుసోఁగకన్గవనీటులరమోడ్పువమ్ములతెఱఁగుఁజూప॥
తే॥ గీ॥ మించుచెలువూనివీణవాయించుదాని। దానికెలలోనిచెలులైనరానిదాని।
దానినడకలదానిఁగడానిబొమ్మ। వోనియొకమానినినిధరాజానిగనియె॥ ౭౪॥

కం॥ అతఁడటుగనితతశంపా। లతమోధృతజీవకనకలతయోవనదే।
వతయోయనియరుదందుచు। లతికాపృతిమాటునకుదొలఁగిమదిలోనన్॥ ౭౫॥

వ॥ తానువిష్ణ్వంశసంభవుండగుటంజేసియిట్లనివితర్కించె॥ ౭౬॥

సీ॥ ఈపద్మపాణిఁబేదఁగూర్పఁజాలినపురుషోత్తముని దెసూభోగగరిమ।
యీయార్యనెమ్మేననెనసినరాజశేఖరుని దెసూవెభాసురవిభూతి।
యీహంసయానతోనెనఁగుపక్షిజాధినాయకుని దెసూచిరసుకృతమహిమ।
యీనవపద్మినితోననురక్తినొందినయినుని దెసూవెఘనతపంబు॥
తే॥ గీ॥ గనివినియెఱుంగమిమ్ముజ్జగములనున్న। నరగరుడసిద్ధసాధ్యకిన్నరసురాహి।
రాజకన్యకలందునీరాజవదన। కెనయగుమిటారినిదియెమారునికటారి॥ ౭౭॥

ఉ॥ మించులమించులన్మఱియుమేల్మిపసిండియుఁజంద్రుసారము।
జ్ఞాంచితసౌరభంబునివియన్నియునొక్కటమేళవించియ।
క్కాంచనగర్భుఁడాత్మమతికౌశలమందరుమెచ్చదీనిని।
ర్పించెనొకాకయిట్లునెఱిమించునెయీమెయిచాయయేయెడన్॥ ౭౮॥

కం॥ ఈరమణిచరణసంగతిఁ। గోరిపునర్భవతఁగాంచిగోరులనఁగఁబెం।
పారెనటుఁగాకయుండినఁ। దారకలేరీతిసత్పదస్థితినమరున్॥ ౭౯

కం॥ తదుపరిపదవిజితమగుట। నొదిగించగువారిఁ జేరియున్నఁ దాఁ జేసై।
యిదియన్నత మేనికమతం। బదిముడుచుట యేలభీతినఖిలాంగంబుల్॥ ౨౦॥

కం॥ కలమోదరములుఘనసే। తులసత్ క్షేత్రమునఁ దపముఁ దొలిఁ జేసిగదా।
చెలిజంఘులకెనవోలెను। ఫలసిద్ధి చెలంగకున్నె వరశాలులకున్॥ ౨౧॥

తే॥ గీ॥ కరికరంబులమానంబుకదళిజిగియు। కరభముల సౌకుమార్యమిీకలికి తొడలు।
గైకొనఁగ మలినతయుదృక్కఠినతయును। జిన్నతనమునునవియొాజఁ జెందుచుండె॥

ఉ॥ ఆకమలాసనుండుదనుజాపహృతంబగు నేమొ వెండియున్ ।
శ్రీకమనీయమైనధరణీవలయంబనితన్ని జాంకమిా।
స్త్రీకటిచక్రసీమగసృజించిమఱుంగునడాచెఁ గాక ర।
త్నాకరమేఘులాంకవిపులాకృతియైయదియేల పొల్పగున్॥ ౨౩॥

కం॥ ఉన్నదియొ లేదొయనఁదగు। కన్నియ నెన్నడుము విన్నగాఁ బోలును గా।
కున్ననురోమావళి రా। హున్నతనీలరుచులచట నుండఁగ నేలా॥ ౨౪॥

చం॥ తృణమగు విల్లిదేటికనియిక్షుశరాసముడించి వేణికా।
గుణయుతమైనయీకుసుమకోమలికోమలగాత్రవల్లిసిం।
గిణిగనొనర్చికొన్మరుఁడు కేలనుఁ బట్టెఁ దదంగుళీనిక।
ర్షణభవ రేఖలొప్పెనన రాజిలు బిత్తరమైనముత్తరుల్॥ ౨౫॥

కం॥ ఘనజఘనంబను పులినం। బునఁ బొడమిన పొన్నగున్న పూవనఁ దగు మా।
సినినాభియారుతద్వా। సనకైయరుదెంచునళులచాల్గాకున్నే॥ ౨౬॥

సీ॥ నాభీనదమునుండిననడుమనుమింటిపైఁ గవగూడియెగయుచక్రంబులేమొ।
స్ఫురదురోలావణ్యసరసిజనించిన మొనచూవు పొంబమ్మిమొగడలేమొ।
నవవయోలక్ష్మియీయువిద పొందూనికానుకయిడ్డరత్నకందుకములేమొ
వరతనూశృంగారవనములో విహరించు మనసిజకుంభికుంభంబులేమొ॥

తే॥ గీ॥ ప్రకటరోమావళీలతాగ్రప్రభూత। సరసవిలసితసుఫగుళుచ్ఛంబులేమొ।
తిన్ననయిసిబ్బెములవన్నెఁ జెన్ను మిగిలి। యెన్నఁదగియున్న చెలిగబ్బిచన్ను లేమొ॥

మ॥ తతముక్తామణిహారనిర్ఝరపయోధారల్ స్తనస్వర్ణప।
ర్వతభాగంబులఁ బుట్టి కాంచనరుచిన్వ్యాపించి పెన్సోగలా।
లతలౌ నీలతకూనచొక్కమగు కేల్గావేని బాలాంగుళీ।
గతచంచన్నఖపుంజఁ పుంజివురు మొగ్గల్పుట్టనం దేటికిన్॥ ౨౭॥

కం॥ కుందనఁపుందళుక్కందము।క్రిందుపడందనరుసుందరీకంధరమా।
చందనఁపుంజెలువొందుచుఁ।జిందము పొందూనుఁజర్చ నేయందరమే॥ ౭౯॥

సీ। తమలోఁ శ్రవణభూషణములు దోఁచుటఁ గపోలములు క్రొమ్మించుటద్దములు గావె।
ఘుమ్మని నెఱితావిఁ గ్రుమ్మరించుట మోము నవ్యఫుల్లారవిందంబు గాదె।
లలిసువర్ణంపుఁగమ్మలసొంపుఁ గనుటచేఁ గర్ణముల్ శ్రీవర్ణకములు గావె।
మొనచూపు చూపుతూపులఁ జిమ్ముచుంట వంగిచెలంగు బొమలు సింగిణులు గావె॥
తే॥గీ॥ విబుధసంవేద్యమహిమమై వెలయుచుంట।లలనమృదువాక్ప్రతతిసుధాలహరి గాదె।
యీజగన్మోహినిని సృజియించినపుడు।ధృతి దరలకున్నె మతిశతధృతికినైన॥ ౮౦॥

తే। గీ। వదనముకురంపు బరణిలో మదనుఁ డనుప।పల్లవము వోలె వెలికిఁ గన్పట్టుచున్న।
రదనవరహీరమాలిక తుదఁ దనర్చు।నాయకంబనఁ గెమ్మోవి నారి కొనరు॥ ౮౧॥

కం॥ నలినము నుశంకనళులీ।లలనావదనంబుఁ గ్రమ్మి లావణ్యరసా।
వళిఁ గ్రోలకుండుటకునై।నలువటగంధఫలి నిలిపె నాసదగున్॥ ౮౨॥

కం॥ దరహాసచంద్రికాభ్రమఁ।దరుణీమణివిమలముఖసుధాకరబింబాం।
తరమున వ్రాలుచకోరక।వరయుగమనఁ గన్నుదోయి వలనొప్పారున్॥ ౮౩॥

ఉ॥ మంగళలీలఫాలతటమండితమండననీలరత్నరా।
జింగిఁ గురించి వక్త్రసరసీరుహసౌరభవీచికాచర।
ద్భృంగములో యనంగ వినుతింగొనుచుంగొనబొమ్మెఱుంగులం।
బొంగి చెలంగు నుంగరఁపు ముంగురులంగన కుంగనుంగొనన్॥ ౮౪॥

తే॥ గీ॥ మౌళిమాణిక్యరుచితటిన్మంజులంబు।రుచిరనవరత్నసీమంతరోహితంబు।
నైన యీమోహనాంగిసోయగఁపునీల।కచము ఘనవిభ్రమస్ఫూర్తిఁ గాంచుట రుదె॥

సీ॥ ఊరుకచ్ఛపవిలాసము పరిపాదములందు వరనీలరుచికచస్ఫురణయందు।
పద్మరేఖాస్ఫూర్తి పాణులందును మహాపద్మసారూప్యంబు వదనమందు।
శంఖవైభవము రాజత్కంఠతటియందు మకరవిభ్రమము జంఘికలయందు।
గురుముకుందాసక్తి సరసచిత్తమునందుఁ బగుకుందలీల దంతములయందుఁ।
గీ॥ గలిగి విలసిల్లునట్లుఁ గాఁగ మలభవుఁడు।నవనిధుల నొక్కయెడఁ గూర్చి యువిదరూప।
ముగ సృజించెనయా యీముద్దుగుమ్మ।మనసుఁగొను వాని రాజరాజనఁగవలదె॥ ౮౫॥

కం॥ అని యిట్లు మదిని విస్మయ।మెనయఁగ నయ్యన్న మిన్న నెన్నుచు పరియం।
జనితభ్రమాపాతిశయం।బున కానందాబ్ధిఁ దేలి మునుఁగుచునుండెన్॥ ౮౬॥

కం॥ అనిమార్కండేయమహా।మునిక్రోష్టికిఁ జెప్పినట్లుముదమునఁ బక్షు।
ల్విసుపించిననపుడా జై।మినియవ్వలికథనుఁ జేర్మి మెయినడుగుటయున్॥ ౮౮॥

చం॥ పరమపవిత్రగాత్రపురభంజనకుంజరకోణపాంతకా।
గరళగళాకళానిధిసుకల్పితగోళకమౌళిపాళిస।
త్కరకరుణాలవాలగిరికార్ముకధార్మికమానవావనా।
నిరుపమసత్యనిత్యవరనిశ్చలతామహితప్రవర్తితా॥ ౮౯॥

కం॥ బ్రధ్నాబ్జవహ్నిలోచన।బుధ్నప్రజ్ఞాననిపుణబుధ్నకేశసఖా।
గృధ్నామరరక్షయహి।ర్బుధ్నజగత్సృష్టివృత్తిబుధ్నసులక్ష్యా॥ ౯౦॥

కందగర్భితమణిగణనికరవృత్తము॥

సురనరవరశివసురుచిర,వరణా।వరగుణహరిశరవసుపతిశరణా।
స్మరహరభవహరసమరస,నిరతా।నిరుపమపురహరనిజసుఖమహితా॥ ౯౧॥

పృథ్వీవృత్తము॥ ముదాకరసదామరప్రకరమోక్షకృల్లక్షణా।
సదాశివహృదంతరప్రవణసచ్చిదామోదదా।
విదారణసుదారుణప్రతిభవిక్రమాశుక్రమా।
నదీపతిసుదీపితప్రథితనందితానారతా॥ ౯౨॥

మాలిని॥

సకలసుగుణజాలాసంవిదామేయలీలా।ప్రకటనిరతహేలాపార్వతీచిత్తలోలా।
సుకరసుజనపాలాశోభితాత్మైకఖేలా।నికటభజనశాలానిర్మలామోదశీలా॥ ౯౩॥

గద్య.

ఇదిశ్రీమదిమ్మానేన్యన్వయపయఃపారావారరాకాసుధాకరానవరతదేవబ్రాహ్మ
ణపూజావిధేయదిగంతరాక్రాంతయశఃపరిపూరితశ్రీబాపనార్యపౌత్రవీరే
శలింగనాయకపుత్రశ్రీమద్గౌరీరమణచరణారవిందామందమకరంద
పానతుందిలేందిందిరాయమాణశ్రీదక్షిణామూర్తిరామజోగి
గురుప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రభాషాచతు
రకవితావితానానూనవైభవబుధజనవిరాజ
మానశరభలింగాభిధానప్రణీతంబైన
యలంకారచంద్రోదయంబను
మహాప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

శ్రీ మఖధ్వజ చరిత్రంబను నామాంతరము గల

అలంకారచంద్రోదయము.

తృతీయాశ్వాసము.

కం॥ శ్రీరంజితసచ్చిత్సుఖ। కారణసత్కారణవరణకరుణారసహృ।
త్పారణవారణకోణప। మారణమృగయాపురీశమంజులకోశా॥ ౧॥

తే॥ గీ॥ అవధరింపుముమునుమృకండాత్మజుండు। క్రోష్టికెఱిఁగించినట్లుసద్గోష్ఠినమరు।
జైమినికినెమ్మనముకడుసంతసిల్లఁ। బక్షిరాజంబులిట్లుచెప్పందొడంగె॥ ౨॥

వ॥ అట్లమ్మఖధ్వజభూభుజుండాసుందరీతిలకంబుఁదిలకించునెడ॥ ౩॥

చం॥ పదములనానియూరువులఁబొఱినితంబమునాటినాభికన్।
బొదలివళిత్రయంబెనసిముద్దిడినిద్దపుటూరుహత్తిపై।
నుదుటుగనున్నయున్నతపయోధరయుగ్మమునాక్రమించెన।
మ్మదవతిఁజూచునానృపకుమారునిమోహనదృష్టిజాలముల్॥ ౪॥

వ॥ ఇవ్విధంబునజవ్వనులనడుమనివ్వటిలునవ్వారిజాక్షి నీక్షించుచు జలధరతిరస్కారణిఁవెలువడునిండుచందురునిచందంబునలతావరణంబుఁగడచియక్కందర్పశతసుందరుండాసుందరీబృందంబుముందరనిలుచునవసరంబున॥ ౫॥

సీ॥ ప్రకటాస్యచంద్రచంద్రికవోలెమొలకనవ్వొలుకువానిముదంబుఁగులుకువాని।
బలుసోయగమునఁగల్వలఱేనివలఱేనిమించువానికడానిమించువాని।
హరినీలనీలాభనలరారుమీసంపులీలవానిపసిండిచేలవాని।
నరవిందములకువిందగుకన్నుఁగవతళ్కులొలయువానిసుకాంతివెలయువాని॥
తే॥ గీ॥ హారకేయూరకటకకోటీరకుండ। లాగ్రిమాణిక్యభాగధగ్యములవాని।
నప్పుడమిఱేనిహర్షలోలాంతరంగ। లగుచుఁగనిలేచినిలిచిరయ్యబ్జముఖులు॥ ౬॥

కం॥ కలయవెలుఁగొందురుచిఁ జు।క్కలమధ్యమునందునిందుకళవోలెమరు।
ల్లలనారత్నంబనుఁగుం।జెలువలలోనుండివింతచెలువముఁదోఁపన్॥ ౭॥

చం॥ తమకమునబ్బురంబునుముదంబునెదన్గదియంగనేత్రప।
ద్మములుప్రఫుల్లముల్సలలితంబులునైచలదృఙ్మిళిందసం।
ఘములనుగ్రుమ్మరింపఁగుచకందుకముల్పులకింపఁగాంచెఁబ్రే।
మమలరనద్ధరావరకుమారునినవ్వరమాకుమారునిన్॥ ౮॥

మ॥ తొలుకార్మించులసంచులైకువలయస్తోమైకదామంబులై।
బెళుకుంబేడిసమీలలీలలయిదీప్తిన్ఖంజనాప్తంబులై।
తెలిసెత్తమ్ములతమ్ములైతళుకులైదీవ్యచ్చకోరాళికా।
ళులునైయొప్పుగఁగప్పెనప్పుడునృపాలుంబాలికాదృక్తతుల్॥ ౯॥

ఉ॥ వేలుపువాలుగంటిబోమవింటివిలోలదృగాశుగాళిభూ।
పాలువిశాలవక్షమునఁబర్వఁగనయ్యెదనెంచియించువి।
ల్దాలుపుదంటవింటఁబదిలంబుగఁదుమ్మెదనారిమ్రోయఁబ్రో।
యాలిపయింగడంగికుసుమాస్త్రములేయఁదొడంగెనేపునన్॥ ౧౦॥

ఉ॥ కోరికలూరునెమ్మొయిగగుర్బొడుచున్గడకంటఁదారకల్।
సేరిపరిభ్రమించునుసుఁజెక్కులఁజెమ్మటగ్రమ్మునెమ్మినో।
య్యారపుఁజూపులజ్జబెరయన్మగుడున్వలపూనిక్రమ్మఱ।
న్నారెకువెల్వడున్నృపతినందనుఁజూచునెడన్మృడంతికిన్॥ ౧౧॥

కం॥ ఈరీతిఁగాంచిదివిష।న్నారీతిలకంబురాజనందనునవళ్ళం।
గారాకారమునకునిం।పారఁగదున్మెచ్చిచొక్కియాత్మగతమునన్॥ ౧౨॥

సీ॥ తనకాంతిదదహాసముననిల్పిభూవరుండగుచువర్తించుసుధాంశుఁడొక్కొ।
తనదుపద్మాంబకత్వమునుగన్నులఁదాల్చిసాంగుఁడైమొనయుననంగుఁడొక్కొ।
తనసౌరభమువక్త్రముననించినిజవిలాసముఁజూపవచ్చువసంతుఁడొక్కొ।
తనహరిడింభకత్వముమధ్యమునఁబూనియననికిదిగజయంతుఁడొక్కొ॥
తే॥ గీ॥ గాకయుండిననీభువనైకమోహ।నాకృతియునీశుభాంగకసౌకుమార్య।
మీయతులదివ్యతేజమీమృదులశీల।మొనరుచుందునెయొందునింకొకనియందు। ౧౩॥

చం॥ నరసురసిద్ధచారణఫణాధరఖేచరయక్షసాధ్యకి।
న్నరులకుమారులన్ జగమునన్ బ్రొడఁగాన మెవీని మేనివి।
స్ఫురణములోశతాంశమునుఁ బోలఁగఁజాలదు రేమఱుందుమ।
త్సరిచరుఁడై మెలంగఁడెయితండకటానను చెట్టవట్టినన్॥ ౧౪॥

మ॥ కరితుండంబులు బాహుదండములు శ్రీకారంబులాకర్ణముల్।
కురువిందాకృతి మోవికీవినునుఁజెక్కుల్ చంద్రఖండంబులన్।
నిరసించున్ హరినీలముల్ నెఱికురుల్ నెమ్మేను మేల్పైఁడియ।
ద్దిరయీతని వరింపఁగల్గు వనితాకేసుమ్ము భాగ్యంబిలన్॥ ౧౫॥

సీ॥ అనిమిషత్వంబు ధన్యత నొందఁగా వీని చెలువంబుఁగోరి వీక్షింపవలదె।
విమలగాంధర్వంబు వినుతికెక్కఁగ వీనిపైని గీతంబులు పాడవలదె।
కులుకుగుబ్బలసౌరు గొనబుమీరఁగ వీని దృఢపరీరంభ మర్థింపవలదె।
కమ్మకెమ్మోవిచొక్కపుఁజవుల్గ వీనినునుఁజెక్కుగవ ముద్దుఁగొనఁగవలదె
తే॥ గీ॥ విలువఁదెలుపఁగరాని యీతలిరుఁబ్రాయ। మొలసి ఫలమంద వీనితోఁ గలసి మెలసి।
వలచి వలపించి తమిఁబెంచి తలిరువిలుతు। కేళికలఁదేలి సుఖలీలఁ గ్రాలవలదె॥ ౧౬॥

కం॥ అని యిటులూహింపఁగఁదన। యనుఁగుంజెలులందుఁ బ్రౌఢయైతగు కలవా।
ణి నయమధురభాషలని। ట్లనియెన్నతురతపలిర్వనవనీపతితోన్॥ ౧౭॥

ఉ॥ అయ్యమరేంద్రనందనుని యందమునందగు నీవునీదు పే।
రెయ్యది మన్కియైనపుర మెయ్యది యెవ్వరివాఁడవన్వయం।
బెయ్యది యిప్పుడిచ్చటికి నేగుచు నిచ్చటికేగుదెంచితో।
చయ్యనఁదెల్పుమిందరిహయసన్నిభ వాహన లోకమోహనా॥ ౧౮॥

వ॥ అనియడిగికలవాణి నిజవయస్యానుమతంబున రత్నపీఠంబొసంగిన నందు సుఖాసీనుండై నృపసూనుండిట్లనియె॥ ౧౯॥

ఉ॥ ఏను మఖిప్రజాధిపుఁడ నిందుకులుండ గుణ స్త్రజిన్మహీ।
జానిసుతుండ నొక్కముని జన్నముఁగావఁదలంచి మత్ప్రతి।
ష్ఠానపురంబు వెల్వడి వసజ్జను రంచితదంత రాయకృ।
ద్దానవులన్వధించినఁ బదంపడియందొక రుందుఘోణియై॥ ౨౦॥

కం॥ కదసిమదీయనిశాత। ప్రదరాహతికురికియిటకుఁబఱ తెంచిగిరీం।
ద్రదరిన్గను మొఱఁగిననే। వెదకుచునిటువచ్చినాఁడవినుమబ్జముఖీ॥ ౨౧॥

వ॥ అనిమఱియునద్దివిజకాంతారత్నంబునుద్దేశించియిట్లనియె॥ ౨౨॥

శా॥ శ్రీవాణీగిరిజాశచీరతులధాత్రీనిన్నిందుమబ్బోటుల।
న్దీవామాక్షి యొకర్తుగామదికి నెంతేసందియంబయ్యెడు।
న్నాభవంబేర్పడనాకుఁ దెల్పుము శరత్పర్వేందుబింబాననా।
యీవిద్యుల్లతికాంగిజన్మకథనంబీబాలికానామమున్॥ ౨౩॥

కం॥ అనవుడు రాకోమరునకి। ట్లనియెన్గలవాణి కాననగుని దమత్ప।
త్తనముకమలావిలాసం। బను పేరన శేషసంపదావాసంబై॥ ౨౪॥

సీ॥ ఏవంకఁ గన్గొన హేమమయోద్దీప్త సుందరతరములౌ మందిరములె।
యేదారి వీక్షింప నిభకుంభమౌక్తికతోరణాళిప్రభాపూరితములె।
యేచాయఁ జూచిన నినమండలావృతధ్వజచామరచ్ఛత్రవరణతతులె।
యేమూలఁ బొడఁగన్న శ్రీమించు దీర్ఘికా ప్రాకారగోపురప్రాంగణములె।
తే॥ గీ॥ యెందుఁ బరికింపనందితానందవనము। లెటులఁ దిలకింపనద్భుతభటనికాయ।
మేమి చెప్పుదుఁ గమలాఖ్య నెసఁగునట్టి। పురమునందుననింద్రునిపురముఁ బోలి॥ ౨౫॥

వ॥ మఱియును॥ ౨౬॥

సీ॥ అచటిభూసురకోటి యఖిలవిద్యాధాటిఁ గమలజు మెచ్చని విమలమతులు।
నచటిక్షత్రియజాతి యతిశౌర్యవిఖ్యాతిఁ బరశురాముని నైన సరకుసేయు।
దచటికోమట్లలకాధినాథునకైన ధనరాసు లిచ్చెడి ధన్యతములు।
నచటి నాలవవారు సుచరిత్రగుణభూతి బ్రాహ్మణభక్తిచేఁ బ్రబలువారు॥
తే॥ గీ॥ నచటి వేశ్యాంగనల్మించునట్టి నాట్య। మందు రంభాదులనుఁ దీవి నిందఁ జేతు।
రచటి పొలములు సస్యోన్నతాప్తిఁ జెలఁగు। నచటి సకలవస్తువులు ననర్ఘమణులు॥ ౨౭॥

మ॥ కలఁడేతత్పురనేత యాతతసమాఖ్యా బాలికాకేళికా।
నిలయీభూతజగత్త్రయుండఖిలవిజ్ఞేతృస్తుతాత్మీయరా।
జ్యలసచ్ఛ్రీనిధి వారితారిహిమ తేజోఖండమార్తాండమం।
డలుడుండున్స్వరజిత్సమాహ్వయుఁడు గంధర్వాధినాథుండిలన్॥ ౨౮॥

చం॥ అతఁడు శుభాంగి నాఁబరగు నాత్మసఖీమణితోడఁ జేర్మిమై
నతులితభోగవైభవమునందుచు మున్నొకనాఁడు కేళికాం
చితవనులన్నదీపులినసీమలసత్కృతకాద్రికందరా
యతనముల న్ముదంబున విహారము సల్పుచు నేగ నవ్వలన్॥ ౨౯॥

సీ॥ లేమిఁ బాపఁగ నోపు లేమ పుట్టినయిల్లు పాఁపపానుపు శౌరి పడకటిల్లు
వేసిమ్రాకుల నీను పేరైన యెలదోట మైనాకుఁ గాచిన మనువుకోట
వెలలేని మానికంబుల పెన్నిధానంబు బహుసుధాహారుల పానసంబు
హరిదిభంబుల కేళికలరు కేళాకూళి జలధరావళి పానసదనపాళి॥

తే॥ గీ॥ పంటకలువకంటిగంటల యొడ్డాణ మమితమకరమత్స్యకమఠకర్క
టాదివాశ్చరముల కాస్పదమగుచోటు కలశజలధి యెదుటఁ గాననయ్యె॥ ౩౦॥

కం॥ పొడఁగని తత్తీరంబునఁ బుడమిపడంతుకపిఱుందుపోలికఁ గన్పట్టెడు నొకయున్నతపులినము కడ నిలిచి యతండు దెలిపెఁ గామిని కెలమిన్॥ ౩౧॥

మ॥ అమరశ్రేణుల కోగిరంబు నిజకన్యారత్నము న్శౌరిక
య్యమరాధీశునకున్ సితాశ్వగజముఖ్యంబుల్ పయోదాళికు
త్తమమా జీవనమిట్లొసంగుటఁ జుమీ దాల్చె న్యశం బీసము
ద్రము విష్వక్చలదూర్మికానికరనిర్యత్ఫేనదంభంబునన్॥ ౩౨॥

మ॥ చటులాంతర్జ్వలదౌర్వకీలముల వెచ్చం గ్రాఁగి కూలంకషో
త్కటదుగ్ధంబు గఁ బొంగినాగ గగనవాతక్షిప్తకల్లోలవి
స్ఫుటవేగంబున నీపయోంబునిధి నుబ్బున్మీగడల్మింటిచ
క్కటికిన్ జిడ్డెటిఁగించు వాసనలతోఁ గంటే కురంగేక్షణా॥ ౩౩॥

సీ॥ మథనవేళాభ్రమన్మందరత్వరఁ బూని తెరలకున్నవి పోలెఁ దిరుగుసుళ్లు
పైనున్న హరితల్పఫణి మేని మడతలవడువున నిడుదలయ్యెడు కరుళ్లు
పరిభవించు తటినచ్చరల విల్లోకనలోలతల నభ్యసించె నా జెలుకుమీలు
తారల పొందుఁ బొందఁగఁ బోలె మిన్నందు కల్లోలధుతపయఃకణచయంబుఁ॥

తే॥ గీ॥ దనర తావకముఖచంద్రదర్శనప్ర భూతకౌతూహలంబునఁ బోలె నతివ
తెరలి యుప్పొంగెరవమునఁ దేజరిల్లి పొందుదుచు తెల్లకడఁజల్లి పాలవెల్లి॥ ౩౪॥

కం॥ తమముడిపి కువలయానందము సంధిలఁ జేసి సత్పథక్రమణవిలా
సముఁ గని సర్వజ్ఞవతంసమయిన రాజిందుసూ వెజనియించెఁ జెలీ॥ ౩౫॥

వ॥ అనిప్రియాంగనకెఱిఁగించుచునగ్గంధర్వవిభుండనతిదూరంబున, ౩౬॥

శా॥ ఆనందంబునఁగంఠదేశవినిబద్ధాన్యోన్యహస్తాబ్జులై।
నానారత్నవిభూషణప్రభలుసంధ్యారక్తిమంబూన్పనె।
మ్మేనిగ్గుల్చపలాసితాంబుదములన్మేలంబులాడంగల।
క్ష్మీనారాయణులిర్వురున్విహరణక్రీడావినోదంబునన్। ౩౭॥

తే॥ గీ॥ మెలఁగుచుండఁగనబ్బురంబలరఁజూచి। తానుఁదనకూర్మిబోటియుఁదత్పదాబ్జ।
ములకుఁబ్రణమిల్లిభక్తినంజలులుఫాలతలములఘటించివినుతించిరెలమినిట్లు॥ ౩౮॥

భుజంగప్రయాతము॥ నమస్సర్వలోకైకమాతాపితృభ్యాం।
నమశ్చంపకేందీవరాభాంగకాభ్యాం।
నమోదేవదేవాదిసంసేవితాభ్యాం।
నమోదివ్యరుగ్భ్యాంనమశ్శ్రీహరిభ్యాం॥ ౩౯॥

వ॥ అనిమఱియునయ్యాదినారాయణునుద్దేశించియిట్లనిరి॥ ౪౦

దండకం॥

శ్రీమజ్జగద్రక్షణాక్షీణదీక్షాభృదీక్షాసమంచత్కటాక్షా స్వపక్షామరక్షేమకృత్కా
ర్యదక్షా విపక్షోరురక్షోగణక్షోభకృద్విక్రమానీడజేంద్రవక్రియా యిందిరాసుందరీహృన్న
ళేందిందిరా మానిభాస్వన్మనోమందిరా బాహుపీతాంగదామందరత్నీభవన్మందరాసుంద
రాకార గోవింద దామోదరా చారుమందస్మితోద్యన్మరందావృతాస్యారవిందా ముకుం
దా శతానందసంక్రందనాద్యర్చితాంఘ్రిద్వయా భక్తరాజీవరాజీవబంధూదయా మం
డితాఖండలోద్దండవేదండశుండాభదోర్దండదీప్యద్గదాశంఖచక్రాసి శార్ఙ్గప్రభాహారి
శౌరీ మురారీ హరీ మత్స్యకూర్మాద్యనంతావతారా శతారాబ్జతారా సుధారశ్మిమందార
డిండీరహీరాదిరాజద్యశఃపూరకర్పూర కాండప్రపూర్ణత్రిలోకీకరండా మహాఖండవే
ఖండభాండప్రకాండాధివాసత్ప్రచండా ప్రచండోష్ణరుఙ్మండలీమధ్యవర్తీ హృషీకేశ
సర్వేశ దేవేశ చిత్కేశ విశ్వేశ శశ్వత్ప్రభా శాశ్వతా మేయ విశ్వంభరా నీమ
హత్త్వంబచింత్యంబనద్యంబఖండంబభేద్యంబసంగంబబోధ్యంబబాధ్యంబువాఙ్మాన
సాగోచరంబవ్యయా భవ్యసేవ్యాగుణాతీత సర్వాత్మకా నీకచంబుల్మహామేనుముల్లోక
నాథా సుధాభానుభానుల్ భవన్నేత్రముల్ శేషవృక్కర్ణతల్పాకకుబ్భాగముల్నీకుఁగర్ణం
బులంభోజనాభాకృశానుండునీమోమునారాయణా శారదాదేవినీజిహ్వ సౌవర్ణకాశేయ

ధారీ భవత్ప్రాణమెన్నంజగత్ప్రాణమస్తోకవక్షస్స్ఫురత్కౌస్తుభా సాగరంబుల్భవద్గర్భ గోళంబులంభోజపత్రేక్షణా యంతరిక్షంబునీనాభికాక్రోడమీశా త్వదీయోరుపాదంబులీభూతలంబచ్యుతా నీశరీరంబువిశ్వంబు భూతాంతరాత్మా సముద్రంబునందూర్మికాబుద్బుదశ్రేణిచందంబునందేవతిర్యఙ్నరాదిప్రపంచంబు నీయందసర్గప్రవృత్త్యంతము ల్గాంచుచుండు న్జగన్నాటకప్రక్రియాసూత్రధారీశిఖావంతుడిద్ధంబులందున్నమాడ్కిన్మనోబుద్ధిదేహేంద్రియాద్యైకసంద్రష్టవై ప్రాణులందెల్లెడన్జీవసంజ్ఞన్ప్రవర్తింతువీవేకదా సచ్చిదానందరూపా జితక్రోధమోహుల్సమస్తాగమార్థజ్ఞులధ్యాత్మనిత్యుల్వివిక్తస్థలాసీనులాచారవంతుల్మనుల్నిన్నువీక్షింతు రాదిత్యచంద్రాగ్నితారాతటిత్వజ్జులెవ్వోట దేజంబువాటింపగాజాలవద్దాని ధీరుల్ప్రవేశించిపూనయోంభవప్రాప్తిలేకుందు రచ్చోటునీదివ్యధామంబు నీతత్త్వమెవ్వారికైనం నిరూపింపశక్యంబుగాకుండు మేమేమివర్ణింపగానేర్తుముధ్యద్దయాదృష్టినీక్షించి రక్షింపు మోక్షార్థచింతామణీ దైవచూడామణీ వాసుదేవా నమస్తే నమస్తే నమః॥ ౭౧॥

సీ॥ అనియిట్లులక్ష్మీసమన్వితుండగునాదినారాయణునిజగన్మాన్యచరితు।
నమరుగద్గదికతోహర్షాశ్రుపూరితనేత్రులైపులకితగాత్రులగుచు।
బ్రస్తుతింపుచుపునర్వందనంబులొనర్చునతులగంధర్వదంపతులభక్తి।
పారవశ్యమునకపారకృపాస్వాంతుడైహరిభవదీప్సితార్థమెద్ది॥

తే॥ గీ॥ యనినవారలురమబోలునట్టిపుత్త్రినంగభవుబోలుపుత్త్రునిమ్మనుచువేడ।
నట్లయగుననివరమిచ్చియంబుజాక్షుడప్పుడంతర్హితుండయ్యెనతివతోడ॥ ౭౨॥

వ॥ అనంతరంబాపురజైత్రుండునుందనయింతియునత్యంతసంతోషితస్వాంతంబులతోమగుడనిజపురంబుబ్రవేశించిసుఖంబుండిరంత॥ ౭౩॥

కం॥ జానగుతమినయ్యిరువురు।నానావిధమదనతంత్రనవ్యసుఖశ్రీ।
తోనిరవొందుచునుండం।గానవ్వేలుపువెలందిగర్భముదాల్చెన్॥ ౭౪॥

కం॥ నెలదప్పవింతచిన్నెలు।నెల్లవగునెలతుకకునిండునెలవెన్నెలవ।
న్నెలగెలుచుదెలుపుచెక్కులు।నెలకొననవిచంద్రశకలనియతిన్దనరెన్॥ ౭౫॥

మ॥ నవగర్భోదయవేళయన్తొలుకరిన్మందంబులైహంసయా।
నవిశేషంబులుడిందెనూర్పుగములన్వ్యాజంబునందూర్పుగా।
డ్పువెసనీవచెంబయోధరంబులొగినుష్పాంనిన్వినీలంబులై।
నవకంబేర్పడెమించెజిట్టుములుసోనల్గాగురంగాక్షికిన్॥ ౭౬॥

కం॥ వళులవశేషితరేఖా। వళులయ్యె న్మెఱుఁగుటారు ప్రకటంబయ్యె।
న్దలమయ్యె నుదర మింతికి। నలసట యును నిదురయు రుచియధికములయ్యెన్॥ ౮౭॥

తే॥ గీ॥ మున్ను కటికోడి సూత్మ్మమై యున్నకలికి। కౌను చూలింత తనము రాఘునతఁగాంచి।
దాని నెదురించె జితుఁడైన హీనబలుఁడు। బలము సమకూడుత త్విైరి గెలుచుఁగాదె॥

చం॥ చల్లని తమ్మి తూఁడ్లకిరియఁ జల్వవహించిన చేతులన్విభు।
న్నెల్లనఁ గౌఁగలించు మను ద్రిమ్మింగినకమ్మని నోరమోవిన।
ల్లలన నానుఁ గాంక్షితరతాదులకున్ మదిఁగొంకి ప్రార్థనా।
భ్యల్లసదుక్తియై యెయుబుసువు చ్చుఁ బ్రియు న్జెలియప్డు గ్రీడలన్॥ ౮౯॥

చం॥ నెలలొగినిట్లుఁ దొమ్మిదియునిండఁగ నెమ్మదిఁ బుణ్యభామినుు।
ల్బలుముద మొందనొక్క శుభలగ్నమునన్దరలాక్షి గాంచెన।
క్కలువల కొనినిందిరను గాంచిన దుగ్ధపయోధివీచికా।
తిలకము రీతి వేల్పులు నుతింపఁగు మారుఁగుమారికామణిన్॥ ౯౦॥

మ॥ వెలుఁగొందెన్దివిఁ దారకాగ్రహముల వ్వేళన్నర ద్వేళను।
బలెసాంద్రంబుగ దేవదుందుభిరవవ్యాజైకగర్జా సము।
జ్జ్వలకల్ప ప్రసవ ప్రవర్ష మొదవెన్ సౌరభ్య యుఙ్మారుతం।
బులుపీ చెన్నటియించె నచ్చరల గుంపుల్సొంపుదీపింపఁగన్॥ ౯౧॥

తే॥ గీ॥ అపుడు పురజైత్రుఁడమిత హర్షాంబురాశిఁ। దేలి పుత్రోత్సవము నర్చిద్విజతతులకు।
రత్నకాంచన భూషాంబరములనొసఁగె। మంగళాశీర్వచో విభ్రమంబులలర॥ ౯౨॥

తే॥ గీ॥ అఖిలజగదీశుఁడైన పద్మాయతాక్షు। వరమహిమ చేజనించుట వలననక్క।
మారున కుధీరతనునలంకారచంద్రుఁ। డనుచుఁ భేరి డెనతఁడతిహర్షమెసఁగ॥ ౯౩॥

కం॥ కళలభ్యసించి చంద్రుని। కళభంగి మనోజ్ఞరూప కాంతిస్ఫురణ।
న్వెలయు నిదియనుచు జనకుఁడు। కళావతియటంచుఁ బేరుకన్నియకొసఁగెన్॥ ౯౪॥

మ॥ పాలు పొన్నజ్జలకంబులార్చి జిలుఁగున్బొత్తిళ్ళలోఁ జేర్చితా।
ళ్పలరాగిల్లు పసిండి గిన్నియలనుగ్గుల్వోసి కన్దోయిఁగ।
జ్జలము న్గస్తురి ఫాలమందునిడుచున్జన్నిచ్చి యమ్ముద్దుపి।
ల్లలమేల్బంగరు తొట్టెలందునిచి జోలల్పాడి రాళీమణుల్॥ ౯౫॥

కం॥ ఇంతులిటులూడిగముల। శ్రాంతంబునొనర్ప రూపసంపన్నత చే।
నెంతయు బాలామణియం। తంతన్బాలేందు రేఖయట్లుగ నెగడెన్॥ ౯౬॥

కం॥ చెలువలమంజులహస్తాం గుళులాంత్రగ [illegible] నునుజిలేమ,
వ్వలరతనప్పఁగడిమస్తులు [illegible] యమొంఁగరే॥ [illegible]

తే॥ గీ॥ మడిరి మేడలజాఁగుడుమహాంత్రలాడు [illegible] ప్రాంచాలులోన
జానొకటిమైరెలంగనప్తు [illegible] [illegible]॥

సం॥ [illegible] ఫాలికఫాలి [illegible] ద్రముకి,
[illegible] జీనగుజ్ఞనగాంక్షణంగల,
బాలునసఁజేతు తో నౌనఁగిబొ [illegible] యోనర్చి [illegible] యుష్మ,
లెల్లందులతో సనందమనొకవేశసుభావహాలక [illegible]॥　[illegible]॥

సీ॥ స్తుతమనోరథబృందబృందారకముగాళ్ళగమునబుచుంపయానములు సేర్చి,
విబుధేంద్రసుతవిశ్వవిద్యాధరసుధాకర [illegible] హితీబోధ మొసంగ,
గానజగన్మోహనగాంధర్వగాంధర్వకామిమల్లంగితక [illegible] ఉంగ,
భవ్యగీత్యసుధా [illegible] పృష్టులు [illegible] వినఫోషిము ముఁగూర్చ॥

తే॥ గీ॥ మునిప్రసంగ [illegible] నిగమార్థముఖ్యనియమములు [illegible] వన్మింటి [illegible] యఁగుచుఁ,
బలుకుముద్దియమద్రిజ [illegible] యమ [illegible] మునఁ జెలుతెన్నఁ జెలువమిన్న॥

తే॥ గీ॥ బాలయౌవన [illegible] యు సేవ [illegible] కప్పంటికేశ్ర [illegible] చెలిమిఁ,
బాలనముగ్నేయుననాట [illegible] టిలెల్ల [illegible] కళానేర్పఁగఁ జెలుపు॥　[illegible]॥

కం॥ చిలికెడుచూపులనమృతము చిలికెడువచనములమిసిమిఁ జెందెమొలకలై,
కులికెడులేఁజన్నులసి [illegible] లాలికెడునెలఁ బ్రాయముప్పమువిపగుఁదోఁచెఁ॥　[illegible]॥

సీ॥ పాణి [illegible] దాధరపల్లవంబులరక్తిపేరు పొంపఁగలకంతసినవ మొసఁగెఁ,
దోరంపు మెఱుఁగులఁదోర్లతల్కాన్ సాఁగ నభినవోత్కలికనొయ్యనఁ పన్ని,
నరసంపు సెకిసుబ్బ [illegible] మందాక్షవృక్షసం [illegible] ప్రబలె,
దరహాసరుచిమరందప్రసౌరఁజిలుకంగ [illegible] కంబులసు విభ్రమముఁ బాల్చె॥

తే॥ గీ॥ [illegible] కన్నెయ [illegible] వాపలనతను భాసు [illegible] మూలు [illegible]
[illegible] నిజోద్యానవనము [illegible] ముమున.　[illegible]॥

వ॥ ఇట్లు [illegible] రూపక [illegible] తోనొక్క [illegible]
కన్నియ [illegible] [illegible] నాసను
[illegible] ధానంబున సహజ [illegible] సంప్రకటితంబుగ [illegible]

రంబునం దివినుండిదివిజగురుండచటికరుదెంచిన నతనిసముచితసత్కారంబుల నారాధిం చిసుఖోపవిష్టుంగావించిపురజైత్రుండగ్గురుచరణంబులకుఁదనముద్దుబిడ్డలఁజేయివట్టిప్రమొక్కించియిక్కన్నియకేయేలక్షణంబులుగలవరుండులభించునీయలంకారచంద్రుండెట్టిప్రభావంబుగలవాఁడగుననియడిగిననాశుభప్రశ్నంబులకుంగొండొకతడవూహించిసముచితమనీషావాక్పతియగు నవ్వాక్పతి గంధర్వపతికిట్లనియె॥ ౬౪

మ॥ వనజాతాత్మువరప్రభావముననివ్వామాక్షిజన్మించెఁగా।
వునభూమండలభర్తయైసిరులకున్బ్రోవైగుణాంబోధియై।
దనుజార్యంశజుఁడైసువిక్రమయశోధారేయుఁడౌనొక్కచ।
క్కనిమర్త్యేంద్రుఁడుదీనికిన్విభుఁడగున్గంధర్వరాజోత్తమా॥ ౬౫

వ॥ మఱియు లక్ష్మ్యంశసంభవయగు నిక్కళావతీసతీమతల్లికిసహజన్ముఁడగు నీయలంకారచంద్రుండు ప్రథమభవంబున దేవదానవు లమృతంబునకైక్షీరసాగరంబుమందరధరాధరంబుచే నమందగతిమథించుతఱియందబ్జాలయయగు నిందిరాదేవికిందోఁబుట్టువై యబ్జుండనునామంబుననుద్భవిల్లి రోహిణీపతియనవిశ్రుతింబొంది నిశాధినాథుండైవర్తిల్లె. ద్వితీయభవంబున నత్రియనుమహర్షికి ననసూయాదేవియందు హరిహరులయంశంబులంబ్రభవించిన దూర్వాస దత్తాత్రేయులతోఁబుట్టువై బ్రహ్మాంశంబునఁజంద్రుండనుపేర జనియించి నావలనసకలశాస్త్రంబులభ్యసించి యింద్రియలోలత్వంబునబాల్యవశంబునంజేసినాకపకారంబుఁగావించితారాప్రియుండైయుడుపతియనంబ్రసిద్ధివహించె. నీతృతీయజన్మంబునవిశ్వరూపుఁడగు శ్రీమన్నారాయణువరదానంబునంజేసి తత్సంకల్పవశంబున "చంద్రమాహృదయేజాత" యనువాక్యానుసారంబుగనీకళావతీసతికినసుజన్ముండైనీకుంజన్మించె నీగంధర్వలోకంబుసత్ప్రథాధిష్ఠితంబెగావునగగచరుండైకువలయాధినాథుండనంబ్రఖ్యాతింబొందుమఱియును॥ ౬౬

సీ॥ కవిచకోరకదంబకంబులానందించువిమతాననాబ్జపాళిముకుళించు।
లలిమిత్రకువలయంబులువికాసమునొందుఖలజనచక్రవాకములుగుందు।
బంధుబృందానందసింధువులుప్పొంగుఁగనదధర్మధ్వాంతగతులడంగు।
సత్సంతతులకభీష్టార్థంబులిరవొందుఁగుమతిచోరప్రచారములుడిందు॥
గీ॥ సవనిఁబొగడొందుఁబరమసాహార్ద్రహృదయుఁ। డమితదరహాసచంద్రికావిమలుఁడాప్త।
భూరికరుణాసుధారసపూర్ణుఁడగుచు। సత్ప్రథాప్తినలంకారచంద్రుఁడలరు॥ ౬౭

చ॥ అనివాచస్పతిమున్నభావిశుభవాక్యాభ్యుదయాధివాసుశ్రిచ్చియా।
త్మనివాసంబునకేగెనప్పలుకులత్యంతప్రమోదంబున।
న్వినియిక్కన్నియనాఁటఁగోలెసురలన్వీక్షింపదయ్యాత్మనం।
దనులంగోరదుమానసంబిడదుగంధర్వాదులందున్దమిన్॥ ౧౮॥

కం॥ జననాథాగ్రణిమైన।జ్జనవినుతచరిత్రుఁడైనచక్రినివరపా।
లునివరియించెదనని నె।మ్మనమునననయముఁదలంచుమానిని నెమ్మిన్॥ ౧౯॥

శా॥ ఆగంధర్వకుమారియీచెలివయస్యల్వీరలిచ్చోట హా।
చ్చైగన్పట్టెడురత్నసౌధములుశుద్ధాంతప్రదేశంబులీ।
శ్రీగంధాగ్రమమధూకకల్పసుమనోరింఛోళికాసంగిభృం।
గీగానోపవనీనికుంజచయముల్క్రీడావిహారస్థలుల్॥ ౨౦॥

కం॥ అనుచుఁగలవాణికన్యా।జననాగతియుంవదీయసద్వాంఛితము।
న్వినయమునఁదెలుపఁబురజి।త్తనయామణినధిపుఁడాత్మధనముగఁదలఁచెన్॥ ౨౧॥

చ॥ తలఁచినశేంద్రుఁడప్పుడుముదంబుననచ్చెలితోడవెండియుం।
బలుకుభవాదృశత్రిదశభామినులందిలకించిమాకు।
మీకలితవిపంచికామధురగానసుధారసధారవీనుల।
న్నెలకొనముచ్చటించుటలునేఁడుగదాగలిగెన్దలోదరీ॥ ౨౨॥

తే॥ గీ॥ అనినవ్విభుహృదయమావనజనయన।భావమునెఱింగికలవాణిపలికెనిట్లు।
లోకనాయకనీదగురాకవలన।నధిగతాభీష్టయయ్యెమాహంసయాన॥ ౨౩॥

కం॥ పురుషోత్తమనీసన్నిధి।పరిపూర్ణములుగమదీయభాగ్యములెల్ల।
న్వరుసఫలింపనోనర్చె।న్వరశోభమదీయపద్మపాణికిఁగూర్చెన్॥ ౨౪॥

కం॥ కావునమునుదేవగురుం।డేవెరవుననానతిచ్చెనిపుడదిసఫలం।
బైవెలయుశుభముతఱిరా।దైవంబనుకూలుఁడగుచుఁదానెఘటించున్॥ ౨౫॥

చం॥ ధరణినృపాలకోటికవతంసమవీవునెలంతలందుభా।
స్వరగుణరూపశీలములవన్నియకెక్కెత్రిలోకసన్నుత।
స్ఫురితకళావిశేషములఁబొల్పగునీపురజిత్కుమారిమీ।
యిరువురఁగూర్పఁగేని,విధినెంతుఱివేల్పులువేల్పుపెద్దఁగన్॥ ౨౬॥

మ॥ అనినన్నిగ్గునమోముపంచియపుడయ్యబ్జాక్షిచన్దోయి వేఁ
గునలేఁగౌనసియాడనిస్తులతులాకోటిస్వనాకృష్టకా।
ననమాయూరమరాళియైకటితటీనాట్యోల్లసద్వేణియై।
జననాథుంగనుఁగొంచునేగెజననీసౌధాంతరక్షోణికిన్॥ ౨౨

వ॥ ఇట్లునృపనందనసందర్శనసందీపితానందమోహపరవశయయ్యు నయ్యిందువదననవోఢగావునసఖీపరిహాసజనితలజ్జాభరంబున జనయిత్రికడకరిగినం దోటిబోటులును నంకూరితస్మేరముఖారవిందలైవెనువెంటన్జనుటయు నప్పుడుకలవాణిరాజనందనా! సందియంబువలదిష్టార్థసిద్ధినీకగునీయుద్యానసీమనుండుమేనుభయదాగమనంబుమారాజునకెఱింగించెదననియతనివీడ్కొనియేగి సభాంతరంబునఁగొలువున్న పురజైత్రునింగనికృతాంజలియైయిట్లనియె॥ ౨౩

ఉ॥ రంజితసర్వలోకుఁడొకరాకొమరుండుమఖప్రజాండునా।
రంజిలునవ్యరూపమకరధ్వజుఁడిందుకులాఢ్యుఁడైనళ।
స్త్రంజయయుపుత్రిఁడాజినొకరక్కసుఁడిమ్ముగఁబాఱఁ।
దజ్జయేచ్ఛనన్నుఁదెంచెనేఁడుమనసాంపత్రితరోపవనాళిలోనికిన్॥ ౨౪

చం॥ అనిచెలివిన్నవించుటయునప్పురజైత్రుఁడనంతకౌతుకం।
బునశిఖిపింఛవర్ణహయసూషితదివ్యరథాధిరూఢుఁడై।
కనకకిలాపముల్లెఱయఁగాఁఖచరానుచరాళిగొల్వన।
జ్జనపతిఁజూడవచ్చెవిలసన్నిజకేళివనంబులోనికిన్॥ ౨౫

ఉ॥ వచ్చిమఖప్రజాధిపునవారణఁగాంచిబహుప్రియంబునన్।
గ్రుచ్చికవుంగలించియనుకూలతనప్పురజైత్రుఁడిట్లునా।
మెచ్చెనుమామకప్రియసఖుండుభవజ్జనకుండుతెస్సరయే।
గ్రచ్చలుగల్గిబాంధవులురాష్ట్రజనుల్ విలసిల్లుచుందురే॥ ౨౬

కం॥ నీవిక్రమగుణరూపము। లేవేళన్మనులుదెలుపనెఱిఁగిగ్గనుఁగొన।
న్భావింతునేఁడెయాత్మము। గావాంఛితముల్ఫలించెఁగామాకున్నన్॥ ౨౭

తే॥ గీ॥ అనినగంధర్వపతికరఁడనియెనుగుణ। సహితసౌహార్ద్రవ్యపయులుమానఘనులు।
నగుభవాదృశహితులుమాకిమరభద్ర।ములుగొలంతయోగంధర్వకులవరేణ్య॥ ౨౮

వ॥ అనిననతనికిఁబురజైత్రుండిట్లనియె॥ ౨౯

కం॥ మన్నగరముల్లదేబల। నిన్నగరమువన్నెనమసెఁబృథ్వీనాథా।
విన్నానెదునామేపలు। విన్నాణముచూడనేఁనువిచ్చేయఁగదే॥ ౩౦

వ॥ అని సకలందుమునిజనవిన్నకాంతలగుమారుతి యుపస్వేవకార్థం భాంటిసైయువచ్చెనుగావున నేడిందుండి మదీయసభాదివ్యతివారంబు గాదె నెల్లిమాపురంబున కరుణాంకపవనిగంధర్వనాథప్రసన్నకృతంబుగనొక్క మహోత్సవముగావింపుమనినివసించి, యమునితో సముచితసల్లాపంబులం బ్రొద్దుపుచ్చుచుండెనని వినిపించెను. శిష్యులనవ్వలివృత్తాంతం బెఱింగింపుమనుటయు॥

శా॥ పాకేశాయతపలాసభాసురపరబ్రహ్మైకరూపాకరా!
కాపట్యాంబుధిభక్తసంతరణవిఖ్యాతాప్తనామాక్షరా!
ఘాటింధర్యమహాత్మ్యసంకలితభోగప్రాప్తిసత్సారయా!
గాయాథప్రదమోక్షభాగ్యకరనిత్యానందసంధాయకా॥

కం॥ సుబ్రహ్మణ్యప్రవరణయబ్రాహ్మణీఘటకీటయుక్తాశరసా।
నరబ్రహ్మనాథబాణముని బ్రహ్మసుతేంద్రవిహితనిత్యార్చనరా॥

కలికంఠము॥ వరశేషోజ్వలపర్యాస్వరక్షరిణారమువినుతా!
కరుణాకరసవరసాసుఖకరణానతవరదా!
పురభంజనగురురంజనభువనావనకలనా!
కరిదానవహరహాశివసురసన్నగధరదా॥

మాలిని॥ వినమితబుధరక్షా విశ్వకృత్యైకదక్షా
గుణనిధిసకలేశా కోటిసూర్యప్రకాశా
ఘనకలుషవిరామా ఖండితాశేషకామా
యినశశిఘృణినేత్రా యాశ్రితానీకమిత్రా॥

గద్య.

ఇది శ్రీమదమ్మాసేన్యాన్వయపయఃపారావారరాకాసుధాకరానవరతదేవబ్రాహ్మ
ణపూజావిధేయదిగంతరాక్రాంతయశఃపరిపూరితశ్రీబాపనార్యపౌత్రవీరే
శలింగనాయకపుత్రశ్రీమద్గౌరీరమణచరణారవిందామందమకరంద
పానతుందిలేందిందిరాయమాణశ్రీవత్సకామమూర్తిరామయోగి
గురుప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రభాషాచతు
రకవితావితానానూనవైభవబుధజనవిరాజ
మానశరభలింగాభిధానప్రణీతంబైన
యలంకారచంద్రోదయంబను
మహాప్రబంధంబునందు
తృతీయాశ్వాసము.
శ్రీ శ్రీ శ్రీ



శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

శ్రీ మఖవ్రజ చరిత్రంబను నామాంతరము గల

అలంకారచంద్రోదయము.

చతుర్థాశ్వాసము.

కం॥ శ్రీగౌరీకుచకుంకుమ। రాగోద్భాసితసువక్షరమణీయమహః।
భోగీంద్రభూషసంహృత। యాగామృగయాపురీశయఘచయనాశా॥ ౧॥

తే॥ గీ॥ అవధరింపుము మునుమృకండాత్మజుండు। క్రోష్టికెఱిఁగించినట్లు సద్గోష్ఠినమరు।
జైమినికి నెమ్మనముకడుసంతసిల్లఁ। బక్షిరత్నంబులిట్లు చెప్పందొడంగె॥ ౨॥

కం॥ ఆవిధమున మణిగృహమున। నావిభుతోఁ గోష్ఠిసల్పియచటఁ దదనుసే।
వావిధిభృత్యులనునిచిని। జావాసంబునకుఁ బురజిదాహ్వయుఁడరిగెన్॥ ౩॥

ఉ॥ పిమ్మటనమ్మహీవిభుఁడు పెల్లనురాగముతోడ వేలుపుం।
గొమ్మను నెమ్మదిందలఁచికొంచుఁగనుంగొనలందునశ్రువు।
ల్గ్రిమ్మఁగ నమ్మణీభవనరంగమునన్గలయంగ వేమఱుం
గ్రిమ్మరు నమ్మరుండు వళుకుజ్జిలుకుల్బలుకిన్క సేయఁగన్॥ ౪॥

సీ॥ లలితపంజరశుకాలాపముల్వినసైననతివపల్కులటంచునాలకించుఁ।
గాంచనపాంచాలికాశోభగవసైనబాలికాకృతియంచుభ్రమవహించుఁ।
బటువజ్రముకురబింబములచాయలఁజూచిముదితాస్యరుచులంచుమదిఁదలంచుఁ।
గురువిందకుట్టిమసరణులారసియోషిదంఘ్రిలాక్షాంకంబులంచు నెంచుఁ॥
తే॥ గీ॥ జిత్రభిత్తికఁ దద్రూపచిత్రలీలఁ। గాంచిక్రొమ్మించుబోఁడినీక్షించితినిపు।
డంచుడాయఁగగమకించుఁబంచబాణ। బాణధుతధైర్యుఁడగుచుభూపాలసుతుఁడు॥ ౫॥

చం॥ అసదృశకల్పపాదపఫలాతిరసాద్యము లెల్లజాళువా।
వెసలలనుంచియూడిగపువేల్పువెలందులు దెచ్చియిచ్చిన।
న్నెసవఁడు వేఁడికొన్న బలిమిన్జవిఁజూచునుగాని చూడఁడిం।
పెసఁగఁగ ముచ్చటాడఁడు మహీపతి తద్విరహార్తచిత్తుఁడై॥ ౬॥

తే॥ గీ॥ అనిశము తదీయ నిశ్చలధ్యానయుక్తి।నలరునృపునకు బహురూపములఁ బ్రసన్న।
యయ్యె మోహనలక్ష్మి నానప్పుడెల్ల।కడలలో వెలిఁగను పట్టుక లికి రూపు॥ ౭॥

వ॥ ఇట్లు మితవేదనాచలితహృదయుండై నృపతనయుండు నిజాంతర్గతంబున॥ ౮॥

సీ॥ తొలిజన్మములను నెచ్చెలులేమి నోములునోచిరో చెలిచెల్మి మోచియుండ।
రతనాలవీణె యెట్టితపంబు సల్పెనో బాలిక చేపట్టుఁ బాయకుండ।
సుమణిహారంబులే సుకృతంబొనర్చెనో కాంతాకుచాగ్రభాగముల మెలఁగ।
సదనదర్పణములే సద్విధుల్ చేసెనో ప్రమదానుబింబభాగ్యములు గలుగ॥

తే॥ గీ॥ నిచటిమణిచిత్ర సౌధంబు లిచటి తమ్మి।కొలఁకు లిచ్చటి యుపవనీకుంజతటులు।
నెట్టియుపకృతిఁ గావించి యొసఁగనొక్కొ।రమణికేళీవిహారసంప్రాప్తి నొనర॥ ౯॥

చం॥ అలచెలియూరురంభలభుజాచ్ఛబిసంబుల హాసచంద్రికన్।
బలితపుగబ్బిగుబ్బవిరిబంతులఁ జెక్కులికప్పురంపుబి।
ళ్లలజిగిమోవిపానకములందని పొందినఁగాక యేక్రియ।
న్దలమగుచున్న యివ్విరహతాపభరంబు శమించు నాకిఁకన్॥ ౧౦॥

చం॥ చెలిదలపువ్వు చంద్రుఁ నిగఁ జెందిరపుందిలకంబు ఫాలమం।
దలిసెగకన్నుఁగా నెదఁగనంబడుహారములన్భుజంగభూ।
షలుగ జటన్గపర్దముగ సారెదలంచి గిరీశభీతిచేఁ।
గలఁచుట మానినన్నొకనిఁ గ్రాఁచుట యోవలరాయ? న్యాయమా॥ ౧౧॥

ఉ॥ ఎన్నఁడు కన్నులారఁ దరళేక్షణఁ గ్రమ్మరఁ గాంతుఁ గాంచియ।
య్యన్నులమిన్న తోడ నెనరానఁగ ముచ్చటలాడి మోవిమేల్।
జున్నులు గ్రోలి మక్కువలఁ జొక్కుచుఁ గౌఁగిఁట గారవించుచు।
న్గొన్నన వింటివాని బలుకూటమి నెన్నఁడు గూడఁగల్గునో॥ ౧౨॥

కం॥ అని యిట్లు మోహవివశత।మనుజాధిపనందనుండు మణిమయసదనం।
బున నుండెనిటఁ గళావతి।యును దదధీననిజమానసోత్కటవృత్తిన్॥ ౧౩॥

తే॥ గీ॥ ప్రాణసఖులవింతపడఁ తులుగాఁజూచు। పలుకరింపఁ దెలమిచిలుక నైనఁ।
జెవరుకురులఁ జక్కఁ జేయదు మైమర। పూనినిలుచుఁ జింత నుస్సురనుచు॥ ౧౪॥

మ॥ మృదుమధురోపహారములొకించుకవాచవి కైన మోవిఁజే।
ర్పదు వరపారిజాతసుమవల్లరులంటదు కేల నైనఁ జూ।
డదుకడకంటనైన నెదుటం దగుపంకజపత్త్రిళి మైనలం।
దదుసునసారసాంకవకదంబమునంబుజనేత్రచిత్రజేక్ష॥ ౧౫॥

సీ॥ హృదయస్థితానంగుఁ డెడనేయములు శులమొనలు పైఁదోఁచెనా మొలచేఁబులక
లానంగశిఖికిఁదోడైవచ్చుకమ్మవీవడులనవలపుటూర్పులుజనించెఁ।
దద్వాతనిహతిచేతవియోగజలధియుప్పొంగనాఘార్మాంబుపూరమొదవె।
నానీటివెల్లిపైనలముడిండీరకాంతులనాఁగనైమ్మేనఁదెలుపువొడమె॥
తే॥ గీ॥ తెలుపునకుఁదోడునీడలై వెలయుహార। కలితమౌక్తికములు పెనుగాకఁగ్రాఁగి।
బాష్పధారలఁగరఁగిపైపైనఁగ్రమ్మ। కొమ్మసాలిండ్లమవెండికొండలట్లు॥ ౧౬॥

కం॥ అనిశధ్యాతనృపతినం। దనవదనేందురుచిమరుప్రతాపప్రభచే।
తనునరపమునులితములై। కనుపమ్ములుతనరెనమరకామినికంత్తక్ష॥ ౧౭॥

ఉ॥ నాటకప్రసుక్కబాహుబిసవల్లులనాఁగుచాభరోశము।
ల్తోటప్పఁగంకణావళులతోడనెజాఱెసనుంచితోర్మిక।
ల్పారెగలంగజీవనముశ్వాసమహోష్ణసమీరవారవి।
స్ఫారగతిన్వియోగవసువర్తి దినంబునఁజారు వేణికక్ష॥ ౧౮॥

కం॥ సొగసుగుచములంతులపై। జిగిదగుమగరాలసరులు చెలిసాంజననే।
త్రగళజ్జలములజూయ్యని। పొగలెగయఁగనింద్రనీలములసరులయ్యెక్ష॥ ౧౯॥

ఉ॥ నూతనమంపెలీకృతధనుర్లతికాపరివేష ధారి [illegible]॥
[illegible] హృద్భయంక [illegible] రాళికరప్రకసంచుచిత్తసం।
జాప [illegible] పెంచ [illegible]
[illegible] నాంగ్రసుమ్ము [illegible] క్ష॥ ౨౦॥

తే॥ గీ॥ చెలివి [illegible] సుప్రనమేనుఁ జేర్పవవియు। స్వయని [illegible] సేజంగొ [illegible]
[illegible] సెల్లికత్తెలఁగన్ను [illegible] హారిన్నరిగొప్పిం గాచనికి॥ ౨౧॥

కం॥ కలికిమలయుంప్రవలిగ [illegible] చలికమయూ [illegible]
నళికీర [illegible] సిలికతప్వసం [illegible] మొంగుక్ష ౨౨॥

సీ॥ తలిరుటాకులజొంపములుదావశిఖలంచు నెంచియందులఁ బ్రవేశించఁజూచు।
నునుఁదీవలురగంబులనిడాసితత్పల్లవాగ్రజిహ్వాలు కేలనంటఁదివురు।
వెడలుపూఁదేనియవిషధారలనుచువితర్కించిసారెకుఁద్రావఁదలఁచు।
శశికాంతకృతమహీజాతాలవాలంబులూనరడిగ్గియలంచునురుకఁదొడరుఁ॥
తే॥ గీ॥ గదిసిమదనుండువదలకయదనెత్రింగి। పదులునూరులుగుదులుఁగనెదనదిమెడు।
నురుశరమ్ములవిసరులకోర్వలేక। తనువుఁదొలగంగఁడలఁచియవ్వనజగంధి॥ ౨౩॥

ఉ॥ నెచ్చెలులత్తటిన్వరమణీభవనాంతరపుష్పశయ్యపై।
నచ్చపలాక్షిఁగానకరయంబునమారునిబాత్రికోర్వలే।
కిచ్చటనుండిగోలయిపుడెచ్చటికేగెనొయంచుఁదద్వనిన్।
జొచ్చినికుంజపుంజములచోటులనారసియందునొక్కచోన్॥ ౨౪॥

కం॥ కలువలచెలివెలుఁగులచే। నలువుఁదొలిగినిదురఁజెందునలినియుఁబోలె।
న్దలమగువలరాయనికా। కలనలయుచుసొలయులలనఁగనుఁగొనియెలమిన్॥ ౨౫॥

కం॥ దరియంజనినునుఁజెక్కులఁ। దొరఁగెడుకన్నీరువొవఁదుడుచుచునంస్తో।
పరిపిరిదిలిజాఱుఘనకచ। భరమునుసవరించియిట్లుపలికిరిచెలిమిన్॥ ౨౬॥

ఉ॥ అరనిమసంబుమమ్మనకటాయెడఁబాయనిదానవౌంటిసే।
తెరఁగునవచ్చితమ్మదరిఁదేలనిభూరిమరందసింధులే।
తెరఁగుననీదికమ్మవనిఁదెప్పరమాకపురంపుతిప్పలే।
తెరఁగునదాఁటితమ్మసుదతీతెగువల్లగునమ్మయిమ్మెయిన్॥ ౨౭॥

చం॥ ఇలనెలఁబ్రాయపుంజెలువలిచ్చవహింపరటమ్మదివ్యమా।
చెలువముగల్గుచెల్వలకుచిత్తమునందిటుతాల్మిఁదక్కచిం।
తిలుదురుటమ్మమేనువెనుతియ్యనితియ్యనివింటిమేటికా।
కలనలయింతురమ్మకొఱగాములునెల్లునటమ్మయింతికిన్॥ ౨౮॥

ఉ॥ నెమ్మదితాపమేలతరుణీధరణీరమణుండునిన్నుశీ।
ఘ్రమ్మునగారవింపననురాగమునన్విభవంబులందెదో।
యమ్మగొనమ్ముమద్వచనమాత్మధనమ్ముగలెమ్మురమ్ముతో।
రమ్మగునివ్వనమ్మునదిరమ్మగుసంపదఁజూతమిమ్ములన్॥ ౨౯॥

క౦॥ అనిబాలంగని కేలం। గొని లీలం దిగిచి యెత్తి కూరిమితోఁ దో।
ఢ్కొని కేళీవనపాళికిఁ। జనె నాళీజనము మనము సంతసమందన్॥ ౩౦॥

సీ॥ అధరబింబములకై యరుదెంచు చిలుకలు తనుసంకుమదగంధమునను బఱవ।
ముఖపంకజముల పైముసరు తేఁటులచాలు విమలనాసాచంపకములఁ దొలఁగ।
నక్షిమీనములఁ డాయఁగ వచ్చుకోకముల్ నగవు వెన్నెలలచే నెగసిపోవ।
భుజమృణాళికలఁ గప్పు మరాళికలు నీలకబరికాభ్రములఁ జేఁగలఁగి పాఱ॥
తే॥ గీ॥ జనుచెలుల మాపులఁ గరంబు లునిచి పొదల। విరులనిట్టూర్పు గాడ్పుల వేఁడి నులియ।
చివురుటాకులు నెమ్మేనఁ దవిలి వాడ। విరహతాపాప్తి వనవీధి వెడలె రమణి॥ ౩౧॥

క౦॥ ఓజవనీభూజసుమస। మాజవిభవ మెఱుక పరచెమా నినికపుడా।
శీజనమే తత్కాధన। వ్యాజంబునఁ బ్రొద్దుపుత్తమను చున్ బ్రేమన్॥ ౩౨॥

చం॥ వరసుమనోనురాగవిభవంబున గుచ్ఛకుచంబులానిసం।
భరితరుచిం జెలంగు మృదుపల్లవపాణులఁ బూగ నాథుకం।
ధరను గవుంగలించు చులతావనితామణి భృంగనాదసా।
దరమృదువాగ్విలాససముదారత మంతన మాడెఁ జూచితే॥ ౩౩॥

చం॥ మునుపువుఁ దే నెనల్కతెలి మొగ్గలము త్తెపుఁ బ్రుగ్గువెట్టియిం।
పొనరు పరిభ్రాళిదీపికలు నొప్పగు పూఁబరపు ల్ఘటించి కుం।
జనిలయసీమ లిట్లు వరుసన్నయి సేసి మరుద్వరాప్తికై।
కనదళి వీక్షులై యెదురుగన్గొనెఁ గం టెలతాసతీతతుల్॥ ౩౪॥

చం॥ అనిశ మహానురాగ సముదంచిత తౌసరసాంతరంగ ప।
ద్మినుల మదాంధత న్విడచి ద్రిమ్మరుతు మ్మెద నెమ్మి తాఁ డుదా।
సనయముఁ జూచి తేయ వినయమ్మునఁ బుష్పిణులైన కొమ్మలన్।
బనరఁగ నొందుచుం డెవనితామధుపాళుల కేడనిల్కడల్॥ ౩౫॥

సీ॥ వితతాళిమాలికా వేణువు ల్మ్రోయించి బలునెమ్మి నటనము ల్వేలయఁ జేసి।
కలకంఠకాకలీగానంబు లలరించి సూనమండలవిలాసగతులు పూని।
కమనీయశుకభాషణముల సుచ్చటలాడి వలపూరవిబలన వ్వులొప్పవించి।
మంజుకింజల్కరోచింపగుచ్ఛస్తనాంచన్మహాశాసహస్రముల నెనసి।
తే॥ గీ॥ క్రమశాఖాభుజంబులఁ గౌఁగిలించి। కలరవస్వామణితము [illegible] యుండు [illegible]।
కేళిఁ జూపించె నాశింశుకృష్ణమూర్తి। యిన్వనంబు [illegible] నగనాఁగొం [illegible]॥ ౩౬॥

కం॥ వనిసాఘమాఘుకరగో।ష్ఠినివర్తిలుచున్నతపసిచిత్రంబుగనా।
తనశోభనలసగణికల।నెనసిమొగడఁజన్నులంబెనిదిఁగనుఁగొంకే॥ 37॥

మ॥ నలుపైకారుమెయిగ్లభంగిదివినంటన్ బ్రాకిసాంద్రచ్ఛదో।
జ్జ్వలతంబొల్చుతమాలసాలములలోసంపుష్పితాశోకశా।
ఖులుమందానిలకందళాహతులచేఁగంపింపఁ మందీవనిం।
చులుఁబోలెం నెటిమించెఁగాంచితెవనిన్శోణప్రవాళాధరా॥ 38॥

సీ॥ ఆమ్రవల్లరికేలనంటుమల్లెనెబాలతిలకింపుమీదీనిఁదిలకమేని।
సుపతితాచఁగదమ్మయిదియశోకపుఁగొమ్మకాఁగిలింపుముతావిఁగనయఁగ్రోలి।
యిదిప్రియాళువునాతిగదిసిపాదముగీతిముచ్చటాడుమ నేసుముదితగోఁగు।
కాంచనంబిదియింటినించితేమఖకాంతిచేరిచవ్వుము పొన్నచెలియమిన్న॥

తే॥ గీ॥ శ్వాసమొందింపుమిదిసింధువారమతివ।యువిపకేసరమిదిదీనిసుమియుమమ్మ।
యిటులొవర్చినఁగాకయివ్విటపములుసు।మంబులీనవువింటివేమంజువాణి॥ 39॥

కం॥ అనిజవ్వనికవ్వనితలు।వనితరువిభవంబు వెలిపివక్షసువభిరజం।
బునఁబసిమిఁదాల్చితనులత।లొనరఁగఁబుష్పాపచయసముత్సుకలగుచున్॥ 40॥

ఇభగతిరగడ। పొలఁతి?, యీగొజ్జంగిపొవలత్తేనియసోన్న।
కళులు పటుచాతకములై మసలె వనిలోనఁ।
జిన్నిసునఁజివురాకుఁ జిదిమితివె కెంగేల।
కన్ను లెఱ్ఱగఁ జేసెఁ గదవె కోకిల బాల?।
ఘనకనకములుఁ గొనుచుఁ గదలె డెమ్మొరముచ్చు।
వనలక్ష్మిసొమ్ము లని వదలఁ డేమనవచ్చుఁ।
గొమ్మ?కయి నంటి ననఁ గోయు మిఁక వంపకుమా।
నెమ్మొగము చాయలననిచి నదీచంపకము।
కనవనిలగతినెగయు కప్రిపు దుమారములుఁ।
గసి వెన్నెలని పఱచెఁ గదె కోకవారములు।
బింబ మని యొదుసుకొనె విహచి శుక మెలనావి।
సంబుసుహాసయున? వవ్వ రసి నీకెమ్మోవి।
జడిగొనఁదొరంగెఁ గేసరముల మరందములు।
తడిసెఁదద్బిందువుల ధమ్మిల్లకుందములు।

పటు మధుప వితతులభ్రములని మయూరములు।
నటియించెఁ గంటె తన్నటనపుటొయ్యారములు।
క్రూరఫణులనుఁ జుట్టుకొనియె నీచందనము।
చేరఁబోకచటి కోచెలినీకు వందనము।
కేదంగిఁ గోయ కేగదవేటికి మిటారి।
కాదటే?మరునకది కడుబంగరుకటారి।
కలికి వనదేవతల కర్ణికాకారములు।
దెలిపెనిచ్చటఁజూచితేకర్ణికారములు।
వేడుకగ వినవేల పికకుహూకారములు।
చేడె యవి విరహిణుల చెవులకుఁ గఠోరములు।
లతలచాటునఁ బెంపలరు నీదు కొనగోరు।
నతివ యల్లయదిపూవనికేలఁ గొనఁగోరు।
నరవిరియుమొల్లవిరులల్లచట మొల్లములు।
మరచిపోఁదగునటే మరునకవిభల్లములు।
మరువంపు సౌరభము మఱలించెఁ గురువేరు।
సరిగాదు దానికిఁక జగతి వేఱొక వేరు।
సుదతిరో చేకొనవె సురపొన్న క్రొన్ననలు।
చదలంటెఁ బుష్పొదులు సారె తద్వాసనలు।
కొలఁదిగననివిరాలిఁ గొని సొలసినదికొమ్మ।
జలజాస్త్రుఁ గొల్తమిక సఖులార రారమ్మ॥ ౪౧॥

తే॥ గీ॥ అనుచువనకేళిసల్పిపద్మాయతాక్షు। లతులవివిధలతాంతసంతతులలోన।
నమితసౌరభరుచిరములైనవాని। నెంచిమదనునకర్పింతమంచువెడలి॥ ౪౨॥

కం॥ చిత్రింబుగనిటుమరునివి। చిత్రాకృతివ్రాసిపూజఁజేయుచుభక్తిన్।
స్తోత్రములొనర్చిపంకజ। పత్రాక్షులుకేళిసౌధభాగముఁజేరన్॥ ౪౩॥

కం॥ చరమమహీధరశిఖరాం। తరసరణిన్దరణిజరుగఁదద్వైరికసాం।
ద్రరజశ్ఛన్నతఁగనెనన। స్ఫురితజపాశోణకిరణశోభితుఁడయ్యెన్॥ ౪౪॥

మ॥ తమసంఘంబులకెల్లఁ బల్లవితచూతత్వంబుఁ గల్పించి భూ।
ధరశృంగంబులకెల్ల మేరుశిఖరత్వంబుఁ బ్రసాదించి భా।
స్వరసౌధాగ్రనటేందుకాంతములకున్ సౌగంధికచ్ఛాయలన్।
విరచించెన్ దరతారకాజాలకములన్ వేళం గుసుంభద్యుతుల్ ౪౫॥

కం॥ ఖరకరుఁ డపరగిరి గ్రుమ్మని స్ఫురదుపరయాచలము జైనుకఁ జొచ్చె యిపలన్।
ద్వారఁ బిలువఁ జనుఁ బడాబ్దుల కరణిం గిరిగని పలుతోలిగ పకునిదుప్రాతై॥ ౪౬॥

కం॥ బారులు దీరుచు మూఁడులఁ జేరెఁ బతంగములు భానుశిలలఁ దాపం।
బారెన్ మృగతృష్ణావార్ధారం జడిఁ దీరె మింట రక్తిమ మీఱెన్॥ ౪౭॥

మ॥ వరసన్మార్గగతుండె నుండు త్రిజగద్వంద్యుం డహస్స్వామి వొల్చెను।
స్థిరమౌ దైవనియుక్తిఁ బంకజరజస్సంపర్కయై సాంద్రశీ।
కరసంతానవనస్థలంగలసిరద్దోషంబు వాయున్ మహా।
పరపాథోనిధిలోనఁ బామునిఁగె నా భానుండు గ్రుంకెన్ వెసన్॥ ౪౮॥

సీ॥ చరమదిక్పుంశ్చికాకాలకాంతియరచలితకుంకుమరజోరాశియనఁగ।
సింధునాథసగంధసింధురోపరిపరిక్షిప్తశారక్తరాంకవత్రియనఁగ।
పశ్చిమాంభోనిధిప్రాంతసైకతసముద్భూతవిద్రుమలతాజాతమనఁగ।
స్ఫుటనటత్పటుమహానటశిరస్తటఫణీశ్వరఫణామణిగణచ్ఛాయయనఁగ॥
తే॥ గీ॥ విరహిజనహృద్భయంకరవిషమబాణ। జైత్రయాత్రాసమారంభసంభవాబ్జ।
జాండపూర్ణతదీయశౌర్యాగ్నికీల। సముదయంబన సంజకెంజాయ మెఱసె॥ ౪౯॥

కం॥ అనుఁగుజవరాలి కౌఁగిట। నెనయక సుఖముడిగి చింత నేఁగెరవిసనం।
గని యొకజక్కవ యకటా। యనహీనతనున్న చక్రి మెట్లు సహించున్॥ ౫౦॥

చం॥ ఇనుఁ డపరాశఁ జెందెనిఁక నేటికజీవనమం చబ్ధిని।
వనిత విషాదవేదనలఁ బొల్పడితుమ్మి పచాలు పేరిట।
న్ననువిషధారఁ గ్రోలి నశింబిమ్ముస్థితిఁ గెల్గుటన్ మ్మృతం।
బొనరక మూర్ఛఁ జెందెను సమోద్భవనమ్మతులెంచెఁ బద్మముల్॥ ౫౧॥

మ॥ తగ [illegible] చ్చవం మం [illegible] మపంబున రేజా [illegible] లు నెమ్మొగం।
బున మృగనాభికా [illegible] క ముస్త టియించెన న్వమంబునో।
య్యన [illegible] కొ్ప్రిమ్ముడమ్ముడేఁ నటీననూతన పుల్లిమాలిరా।
[illegible] నకుసుమా [illegible] గోత్ముమ [illegible] గాన [illegible] నమున్॥ ౫౨॥

సీ॥ వైకుంఠశితికంఠవరకంఠకలకంఠకాలకంఠాభల మేలమాడి।
తతశైలతనయాలఘుతమాలహరినీలకాకోలరుచులఁ జీకాకుపఱచి।
యళిపుంజమృగభంజనలవాంజనశుభాంజనాగ్రకుంజర లీలలవఘళించి।
యమునాంబరబలాంబరమహాంబుదకదంబకాదంబకాంతులఁ గలయ మెలసి॥

తే॥ గీ॥ వేల్పుదొరమేనిచాయతో వియ్యమంది।కదిసె సదసాభిసారికాకాముకప్ర।
కామదమృగీమదాలేపకల్పమగుచుఁ।గటికచీఁకటి బ్రహ్మాండగహ్వరమున॥ ౫౩॥

తే॥ గీ॥ ఘనతిమిరసంగమున సంధ్యఁ గాంచి లోక।ములకుఁ బెంచుకొనఁగ నిద్దలితతర్ష।
ధృతజనకరూపనైజసంతతులనంగఁ।గజ్జలయుతాగ్రగృహదీపకళికలమరె॥ ౫౪॥

కం॥ ఘనకువలయపాలనకుం।జనుఁడెంచెడి రాజు విడియఁ జతురతఁ బ్రాగ్ది।
క్కున ఖేచరులెత్తిన ధా।తనవపటకుటీరమనఁగ ధవళిమ దోఁచెన్॥ ౫౫॥

చం॥ సమయవిటుండు గన్గొనఁగ శక్రదిశావిటి గబ్బిచంట సాం।
ద్రముగ విదిర్చి చెందిరమనందగెఁ బాటలరేఖ యవ్విభు।
న్నెమకికనంగ నవ్వెలఁది నెమ్మొగమెత్తె నన న్సుధాంశుబిం।
బము వెసఁ దోఁచెఁ గాంచి గరిమన్న గనా విలసిల్లె వెన్నెలల్॥ ౫౬॥

తే॥ గీ॥ సోముఁ డుదయాద్రికైలాససీమ వెడలి।లోకభీకరమేదురాస్తోకతిమిర।
హాలహలమానెఁ గాని నాడంకదంభ।కలితతత్కంఠకాళిమ గానఁబడునె॥ ౫౭॥

సీ॥ వనములెల్లను గల్పవనములుగా వించి రాలనెల్లను మగరాలఁ జేసి।
కొండలెల్లను వెండికొండలుగా వించి నదులనెల్లను నభోనదులఁ జేసి।
జలధులెల్లను దుగ్ధజలధులుగా వించి కరులనెల్లను వియత్కరులఁ జేసి।
సరసులెల్లను సుధాసరసులుగా వించి నరులనెల్లర నమర్త్యులఁ జేసి॥

తే॥ గీ॥ దైవసృష్టికిఁ బ్రతిసృష్టిఁ దారచించి।బ్రహ్మమును బోలె జగదంతరంబు నిండెఁ।
గుండలిపచంద్రడిండీరఖండకాండ।సమవిమలధామకౌముదీసముదయంబు॥ ౫౮॥

కం॥ కుముదంబులకు ముదంబులు।కొమరారెఁ జకోరికలకుఁ గోరికలాదవెన్।
రమణులకును రమణులకును।దమి వెలసెన్ దమియు వెలసెఁ దనపతిశోభన్॥ ౫౯॥

కం॥ పగఁటివిరహంపు వేఁడిమి।నొగిలిన కుముదినులు చలువనూల్కొన సాంద్రం।
బుగఁ బన్నీరు కరంబులఁ।దొగ చెలి చిలికెనన రాలెఁ దుహినకణంబుల్॥ ౬౦॥

వ॥ మఱియు సుతోదయోల్లాసంబున వియదుల్లీఢకల్లోలంబై యుల్లసిల్లి పాలవెల్లి వెల్లివొడిచి పుడమి నెల్లెడల నల్లుకొనియె నన నంతకంతకు ననంతంబుగా దిగంతంబుల నా

క్రమించుచు నంబరతరంగిణీఝరంబులనుండి భూమండలంబునకు డిగ్గు మరాళమాలికల
పోలిక నస్తోకవ్యాకోచకైరవవిసరంబులగు సరోవరంబులఁబ్రసరించుచు విధుంతుదవద
నగహ్వరప్రవేశాభ్యాసవశంబునంబోలె సాధేంద్రనీలజాలగోళంబులందూఱుచుఁదిమి
రజలదసమయ విగమంబగుటయుఁ బెల్లుబెల్లువిరిసెనన విశాలంబులగు కూలంకషాకూ
లంబులం గ్రాఁగుచుఁగుసుమసముదయంబుచందంబునఁదరులతాఛదంబుల ధాళధళ్యంబు
న మెఱయుచు మదకేసరికిశోరవారంబుతీఱున శిఖరిశిఖరంబులెక్కుచు లీలందేలియా
డువాలుగుమీలబెళుకులచెన్నున మున్నీటిపెన్నీటికరుడులమీఁద దీపించుచుఁగౌముదిదా
నగుట నభివ్యక్తశుద్ధవర్ణంబై ద్విజముఖంబులవ్యాపించుచుఁజంచద్విధుమండలహరిణము
ఖపరిచ్యుతరోమంధబంధురఫేనపుంజంబులవడువున సంకేతకుంజంబులపైరంజిల్లుఫుల్లమ
ల్లికామంజరులమేదురామోదంబున మోదంబురెట్టింపఁదొలుతఁగలసి యలసినకాముకు
లబదరియుపరిసురతంబునెఱపు తరుణులసుస్ఖలత్కేళులతెరంగునగ్గరంగి తొరంగు చెంగ
లువరాచట్టుల జలజలని తెలినీటితళుకులనేకీభవించుచుఁబెంపుగాఁగురియు నమృతధా
రాపరంపరలకుగుంపులై యుంపొలయు వియత్తలంబునకెత్తిన కుత్తుకలువంపక బెంపార
బెంపిళ్లుగూయుచుఁ గుత్తుకబంటిఁగ్రోలి వెక్కసంబుగఁ బుక్కిళ్లంబట్టియొండొంటికంది
చ్చుచు హెచ్చినమచ్చికలంగలయు నచ్చకోరదంపతులసొంపునఁ బటికంపుగిన్నెలఁజె
న్నలరు నారికేళాసవంబు లాసకొలందిఁగమిచితదీయమదోన్మాదంబున వినోదంబుగా
బాడు విచిత్రగీతంబుల వ్యత్యస్తసల్లాపంబుల వింతవింతనటనంబుల వికృతచేష్టావిలా
సంబుల నకారణహాసంబుల మెలంగి తెలివిఁగని వలపుఁగొని మణిమంజీరసింజితంబులు
లియ నలరుఁబొదలకుంజని వనీపవనంబునంబయ్యెదలుఁదొలఁగింపక యెతొలంగ బంగారు
బొంగరాలహారంగునఁబొంగారు మొలకచనుంగవల మిలమిలలంగనుపట్టు శిబ్బెంబులు
గుబ్బటిల్లగొబ్బునంగవుంగలించుప్రాణవల్లభులతో మల్లడిగొని వివిధబంధచమత్కారం
బులంగూడిక్రీడించు మించుఁబోడుల చంచలదృగంచలప్రభలరాణించు వజ్రతాటంక
లాలాటికాచాకచక్యంబులతో సఖ్యంబొనర్చుచు నిట్లఖండపాండురచ్ఛాయామండలం
బుల మెండుకొని పండువెన్నెలలుగాయఁగాయజుండేయెడంజూచినఁదానయై యమే
యవిక్రమంబునంబాయక చాయలుదేరు సాయకనికాయంబులేయ దాయయై మలయా
నిలుండుడాయ నుల్లంబుఝల్లనందాలినిఁదూలి నిదురనొందక కెందలిరుపాన్పుడిగ్గి పవ
మానవిలోలబాలవల్లరియుంబోలె సోలుచు నక్కళావతీసతీతిలకంబు నిరంతర నిజస్వాం
తచింతిత మహీకాంతకాంతాకారంబు కన్నులఁగట్టినట్లై కంటిఁగంటిననిదిగ్గనలేచి బయ

లుఁగవుంగలించుచుఁగలవళించుచు నక్కటా దైవంబునిర్దయుండయ్యె నేమిసేయుదు నని బుడిబుడి కన్నుంగవ నీరుజడిఁగొన నడుగులుతడఁబడ నడుముగడగడవడఁక వెన్నెల యేటనురికెదనని చంగునందుముకఁ జూగుఁజూరుక్కన చొక్కపుమేన నక్కజంబుగ వెన్నెలలుగ్రక్కునసోఁక మిక్కిలి వెక్కసంబునమూర్ఛిల్లిన నొయ్యన నొయ్యారంబుగ నెయ్యంపుతొయ్యలులు చయ్యనయ్యింతినెత్తికొనివచ్చి శిశిరజల బిసకిసలయ శశిశక లాదుల శీతలోపచారంబుఁగావింప నెట్టకేలకు నేదఁదేరి తేటచూచి చంద్రునుద్దేశించి యుపాలంభంబుగా నిట్లనియె॥ ౬౧॥

మ॥ సుమనఃప్రీతియొనర్చిసత్పథచరిష్ణుత్వంబుసర్వజ్ఞమౌ।
ళిమణిత్వంబునుగాంచు రాజవయివాళింశంబరారాతిస।
ఖ్యమునన్మీఱుచుభీరుతాకలితపాంథాళిన్ దయాశూన్యతన్।
శ్రమమొందించికలంచు టెంతనృపధర్మం బేనిశానాయకా॥ ౬౨॥

చం॥ హితసరణిన్నిరంబువవహించెమహేశ్వరుఁడంచుగర్వభా।
సితగతిమిన్నుముట్టెదుశశీమతినిన్నరకాలఁదన్నిను।
న్నతఁడెకదాకళాగతివటంచుపయన్విషచెన్నలావమా।
నతఁగని, సిగ్గుఁజెందవుమనంబుననీకుఁబరాకునన్నెనే॥ ౬౩॥

కం॥ తొలిలోకములకువంకరఁగలిగించుపటిమ నెంచ్చకటులభపురు
న్నిలఁబుట్టినపుడెవంకరగలవానిఁగఁజేసెఁగాదె కమలవిరోధీ॥ ౬౪॥

సీ॥ ఇందిరావిభుఁడాత్మహృదయస్థితునినిన్నుదోషాకరుఁడనంచుఁదొలఁగఁజేసె।
నతఁడుధాతయుస్వకీయాబ్జపీఠికఁ జేటొదవునంచునన్ నేత్రమునను నిలిచె।
నందుండితాపాపహరణవైఖరిఁజూపనతఁడుసాధోర్రాశియందువైచె।
నచటరాజీవసంహరణంబుఁగావింతువనియబ్ధియంబరంబునకుఁద్రోచె॥
తే॥ గీ॥ నచటరాహువుమ్రింగియునఱుగకునికిఁ।మఱలఁగ్రక్కంగనీరీతిమసలిజగతి।
నందఱికిఁగంటకుఁడవౌచునింపనొందు।నీకుసలకపగలుగునేనీరజారి॥ ౬౫॥

ఉ॥ ఇంతటిపాపినినున్ దమనస్సత్పథమందుఁదలన్ భరించుశ్రీ।
కాంతునకుంగిరీశునకుఁగాననదావహుతాశనానలా!
నంతనితాంతకీలములనానుటలెంతటివింతయామినీ।
కాంతతలంపదప్పయముఁగాంచునెధాత్రిభవత్సమాగ్రతన్॥ ౬౬॥

వ॥ అనిపలికి తళుకుపిరిమలుకులుచిలుకు వలఱేనినుద్దేశించి॥ ౬౭॥

కం॥ కమలాక్షునికొమరుఁడవై।సుమనోధర్మంబుఁబూనుచుఁబ్రవర్తిలియున్।
కమలాక్షులనేచెపవా।మమతమధువ్రతగుణంబుమానవుమదనా॥ ౧౮॥

తే॥ గీ॥ తొలుతఁగుజనులనలరించుకెలనిఁబనిచి।బలముచవవులనిడియించిపాంథజనుల।
మానధనములఁగొంచుదుర్మార్గనియతి।నలరుశంబరఘాతివీవజ్ఞబాణ॥ ౧౯॥

కం॥ యుగవిగమజగత్క్షయపం।బగుశర్వునికంటిమంటకంటెకెరసియు।
న్మగుపద్మ్వతికితివీవ।ధ్వగజనదురితమునఁగాదెవారిచరాంకా॥ ౨౦॥

ఉ॥ శంబరదానవుండునినుఁజౌర్యమునంగొనిపోయివార్థిలో।
నంబడఁద్రోయనందొకఘనంబగుమీనముమ్రింగదానిగ।
ర్భంబుననప్డుజీర్ణతనుఁబాటిలివన్విరహివ్రజంబులో।
కంబునదావవహ్నినిట్టుగాఁగికృశించునెయోమధుప్రియా॥ ౨౧॥

వ॥ అనిపలికిచెంగటన్జంగలుపల ప్రహ్వాదులుజిమ్ముకమ్మతెమ్మెరపైనలిగి॥ ౨౨॥

కం॥ జగమునకున్ బ్రాణంబని।పొగడుదురంపదనునిన్ను భువిలోహృదయా।
శగమగుటయెఱుఁగరఁకనీ।పగునడవడియేమిచెప్పనగునుసమీరా॥ ౨౩॥

కం॥ ఘనతరులకుఫలభంగం।బొనరించుటచేజనించునుడుపాపములె।
ల్లనుఁగాలభుజగరూపము।లనునినుఁగబళించుఁజంచలగుణాపవనా॥ ౨౪॥

చం॥ అనిహరిణాంకజీవనచరాంకసమీరులదూఱివారిజా।
ననమణిమందిరాంతరమునన్విరహిపాన్పుపయిన్విరాలిసో।
లినఁగడుజాలినెచ్చెలులులెమ్మిదెదెత్తుమురాజనందన।
న్వనివినయంబునాడిపిలఁబల్కఁగనంతఁబ్రభాతవాటయున్॥ ౨౫॥

సీ॥ కాఞ్జతిగానరాగములఁజిలివిరాళిఁబలిపెనాగ్రకవాటుతెలమిమ్రోసెఁ।
దనరాకనినుఁబొసగ్నికఁజెప్పఁగబంపుశుభదూతయనవేగుఁజుక్కవొడిచెఁ।
దపనుండుపమసంపదలఁగొనునమభీతినదీపికలువెల్లనైవడంకె।
వరుణరతిత్రుటద్వారాణిస్థహీరమండనంబనసుధాంశుండుగ్రుంకె॥
తే॥ గీ॥ త్వాగనముగుడెంచుకమలబాంధవునిమేటి।తేగుమీఁదనుగనుపట్టుతెల్లపట్టు।
పెక్కియపుఁజాయయనఁగఁబెంపెక్కఁగ్రాచి।నల్లనల్లనఁదొలివెల్లతెల్లమయ్యె॥ ౨౬॥

చం॥ ఉదయనగాగ్రవేదిపయినుజ్జ్వలకల్యవరుండుసంభ్రమం
బొదవద్విజాగ్రణుల్ శ్రుతిహితోక్తిశుభస్వనముల్చెలంగఁ బ్రా
క్పదమలకన్యకంశమునఁగట్టినరత్న సువర్ణసంపదా
స్పదమగుతాళిబొట్టనఁగభాస్కరబింబముతోఁచెఁదూర్పునన్॥ ౭౭॥

తే॥ గీ॥ ప్రియునితోఁగూర్మి రేలెల్లఁగ్రీడసల్పి। యలసినిద్రించెఁగుముదినులనఁగ మొగిచెఁ
దొగ లినకరాళిగిలిగింతఁదగిలిపద్మి। నీతతులునవ్వెననవిచ్చెనీరజములు॥ ౭౮॥

కం॥ మక్కువలరనక్కననిడి। చెక్కులతోఁగౌఁగలించు చేనికిముద్దు
ల్గ్రిక్కనఁదనముక్కననిడి। జక్కవకవఁగూడెనొక్క జలజపుఁ జెంకిన్॥ ౭౯॥

చం॥ ఒకపొలయల్లచేఁగలయనొల్లకపంతములాడిగుట్టుపు
చ్చకతరితీపుచూపులనెజాగొనరించు మవెన్కఁగూడికూ
రుకుఁగనినట్టిదంపతులరూఢిగమేల్కొలుపందలంచెనా
శుకపికశారికల్వలుకఁజొచ్చెగృహాంతరపంజరంబులన్॥ ౮౦॥

ఉ॥ రాత్రిరిచంద్రకాంతితిమిరంబులగీటడగింపఁదచ్ఛిశు
వ్రాతములబ్జకోశవివరంబులడాగిభయాప్తినాత్మరూ
పాతిశయంబుమానియితరాకృతిఁగైకొనెనోయనన్సరో
జ్జాతరజఃపిశంగతనుసంగతిఁబొల్చిమెలంగెభృంగముల్॥ ౮౧॥

సీ॥ ఈరీతినిజవిభాపూరితాఖిలదిశామండలుండగుచుభానుండుదోఁప
నపుడువీణాధరీవ్యాప్తమంగళగీతరాజిమేల్కనిముఖవ్రజవిభుండు
తత్సమయార్హకృత్యములునిర్వర్తించిరమణీయమణిమందిరముననుండ
దివ్యదృష్టినెఱింగిదేవసమానుండుగాలవుండుమృకండకణ్వముఖ్య

తే॥ గీ॥ మునులతోనటకరుదేరజనవిభుండు। సముచితవిధానములవారిసత్కరించి
కన్యనడుగంగఁబురజైత్రుకడకుఁబనుప। వారలరిగిరితత్సభావాసమునకు॥ ౮౨॥

వ॥ ఇట్లువిచ్చేసినమునిపుంగవులను॥ ౮౩॥

మ॥ కవిగంధర్వవిభుండువారికినమస్కారాదికృత్యంబులిం
పునఁగావింపుచుదీవనల్వడసిమత్పుణ్యంబునేఁడొత్తపో
ధనులారా!ఫలియించెసర్వమునుభవద్రింబయ్యెమీరిందువ
చ్చినకార్యంబెఱిఁగింపుఁడేసఫలతన్ జెందింతుశీఘ్రంబుగన్॥ ౮౪॥

చం॥ అనిసమునీంద్రులిట్లు నిరనర్ఘ గుణోజ్జ్వలుఁడచ్యుతాంశసం।
జనితుఁడుసర్వలోక నుత శౌర్యయశోబలరూపసత్కళా।
ఘనుఁడుమఖిప్రవజ్రప్రభుఁడుగానభవత్తనయాలలామకున్।
య్యనఘునకిచ్చికీర్తిఁగనుమయ్యధరన్సురజిత్సమాహ్వయా। ౧౫॥

వ॥ అనినవగ్గంధర్వవల్లభుండునిజాత్మజాంతరంగంబుకలవాణివలననంతకుమున్న యెఱింగినవాఁడుగావున॥ ౧౬॥

చం॥ అటులొనరింతునేనవత్త గాస్తను మన్మను తెల్పఁబల్కన।
చ్చటఁగలవాణితచ్ఛుభవచస్థితిఁదావినియేగితల్లిఁ।
గటనలరారుకన్నియకుఁగ్రన్ననఁజెల్పగనవ్వెలందివి।
స్ఫుటరమదాల్చెమోదరసపూరితభూరితరాంతరంగయై॥ ౧౭॥

మ॥ మునివర్యుల్శుభలగ్నము న్దెలుపసమ్మోదంబుతోనప్పుడ।
జ్జననాథోత్తముతండ్రిపాలికినభస్సంచారిజంఘాలునిన్।
ఘనలీలన్శుభలేఖయిచ్చిపనిచెన్గంధర్వనాథుండు,వే।
చనిశత్రుంజయుఁగాంచివాఁడుదెలిపెన్సమ్యక్శుభోదంతమున్॥ ౧౮॥

ఉ॥ ఆనరనాయకుండువినిహర్షమహాంబుధిఁదేలినందనుం।
డైనమఖిప్రవజాధిపుసమగ్రశుభంబునకైచనన్ప్రీతి।
స్థానపురంబువెల్వడెభటద్విరదాశ్వరథాతిసాంద్రసే।
నానివహాప్తబాంధవజనద్విజమంత్రిసుహృత్సమేతుఁడై॥ ౧౯॥

కం॥ ఈరీతివెడలిశైలమహీరవ్యాధ్వములఁగడచియల్లననాథా।
తీరరమణుఁడుగంధర్వనగరంగమునందునున్న నిజసుతుఁగనియెన్॥ ౨౦॥

వ॥ కనుంగొనిశత్రుంజయుండుదనకునమస్కరించునందనుంగవుంగలించి శిరంబు మూర్కొని సంతోషితస్వాంతుండై నిజపరివారంబునయ్యారామంబునంబటకుటీరము లందువిడియించియుండె నంత నక్కడనప్పురజైత్రుండంతఃపురంబును బురంబునలంకరించుటకు ఖచరకంచుకీజనంబులనియోగించి కుబేరాదిబంధువులరావించుటకుఁబ్రధానులఁ బంచెనంత॥ ౨౧॥

సీ॥ అపరంజినీటనూత్నపుఁజాయఁదీర్చిరికోటకొమ్మలహర్మ్యకూటములను,
కనకనిర్మితపతాకలునిల్పిరున్నతప్రాసాదగోపురోపరితటులను।
గలయఁబన్నీటిచేఁగలయంపిఁజల్లిరిరాజమార్గాంగణరంగములను।
కస్తూరికాగరుకర్దమద్రవములనలికిరికేళికానిలయములను।
తే॥ గీ॥ నెల్లెడలముత్తియఁపుముగ్గులుల్లసిల్లఁ। గదళికాక్రముకస్తంభకలితనలద।
కాయమానహరిన్మణీఖచితతోరణములుపన్నిరిద్వారభాగములగముల॥ ౯౨॥

లయగ్రాహి॥ లీలగృహలక్ష్మిగలమాలికల నెన్నఁదగుపాలికలఁ గ్రాలుమణిడోలికలతీవిన్।
వాలికల మొత్తముల కేలికలనమ్మెఱయుబాలికలవృగ్జలజపాలికలతేవన్।
మేలగుకపోతకులపాలికలవ్రాలినమరాళికలఁ బొల్చుసునశాలికలవన్నెన్।
కేళికలనాంచితమదాళికచలాఘువచనాళికలనాడముల ప్రోలికళమించెన్॥

వ॥ ఆసమయంబున వివిధవిచిత్రవిమానవితానంబులతో నిందీవరాక్షు ప్రియంవద చిత్రసేన జీమూతవాహనాది గంధర్వులును నలకూబర వరాహకర్ణ గజకర్ణ సుకేతు మణిభద్ర ప్రభృతియక్షులును వైవతప్రముఖగుహ్యకులును మందారముఖ్యవిద్యాధరులును సేగుదేర వారలందోడ్కొని యస్వరజైత్రుండు శత్రుంజయమహారాజన్యకడకరిగి సవినయప్రియసంభాషణాలింగనాదులవతని నాదరించి తత్పరిజనంబునుఁ దగినవిడిముట్లువిడియించి మగిడి యాస్థానంబునకేతెంచి పెండ్లికొడుకున్గావించుటకుఁబంచినం దివ్యాంగనలుమంగళగీతంబులతోశోభనాక్షతంబులున్నపాలుఫాలతలంబుననునిచిరంత॥ ౯౪॥

ఉ॥ సంపఁగినూనెనంటిపెలుచన్నసపూనఁగనల్లువెటిమే।
ల్పైంపులనత్తుసొంపుదులకింపఁబునుంగుజనుంగవంగ్గుబా।
ళింపమెఱుంగుముంగురులులేఁజెమటన్నదనైనటింపనై।
లింపవధూటియొక్కతెసలీలగతిన్జగతీశుమౌళికిన్॥ ౯౫॥

కం॥ అలకములువిప్పిగంధామలకంబిడిచెలువసంతసుమపుమెఱుఁగుతోఁ।
దెలిగొజ్జఁగిపన్నీటన్జలకములాడించి [illegible]తనయున్ [illegible]॥

సీ॥ వలిపెమణుంగుచేఁజెలి[illegible]యొత్తు[illegible]సముకూలము[illegible]గట్టనొసఁగె।
కస్తూరితిలకమొక్కతెదిద్దనొక లెసాం[illegible]న[illegible]గ[illegible]కలపముఁ గె।
మౌళిపైనొక్కతెమకుటంబుసంధింపనొకతెముత్తియఁపుబాసికముఁగూర్చె।
నొకతెకేయూరహారకలాపములుపూన్పనొక్కతెక[illegible]ణియొంటులునిచె॥

తే॥ గీ॥ సతియొకర్తెకల్పమాల్యంబువైవ।నొకతెకంకణరత్నముద్రికలువోడిగ।
నఖిలభూషణభూషితుఁడగుచుభూవ।సుందురంజిల్లెఁబూర్ణచంద్రుండువోలె। ౯౭॥

మ॥ గంధర్వేంద్రనియుక్తులైకదిసెలగ్నంబంచుమంత్రుల్దొరల్।
గంధేభాశ్వశతాంగభూరిభటరంగజ్జైత్రవాదిత్రథా।
రంధర్యాన్వితులౌచువచ్చియమరేంద్రప్రేషితాభ్రద్విప।
స్కంధారూఢునిఁజేసియుత్సవముతోఁక్ష్మామండలాఖండలున్॥ ౯౮॥

మ॥ త్వరతోఁగత్తియఁబౌరవారవనితావారంబపౌరప్రజా।
ర్షరసంబుప్పతిలన్నృపాంగణమణీసౌధంబులన్నిల్చిభా॥
స్వరలీలన్జతురంగసేనగొలువన్జాదన్నిపైవ్రజం।
ఘురఘుంటాపథసీమభూమివరసూనున్గాంచెనంచద్గతిన్॥ ౯౯॥

చం॥ బలువలపూరఁజెందిరికపావడపైసరిగంచుచీరకెం।
దళుకులుదేరఁబెన్నెఱులతావికిఁదేటులుచేరఁగొప్పుల।
న్గళుకులుమీఱఁదారకడకంటికిఁదారదృగంశుపాళిక।
ల్వలజిగితీరుగేరనొకవారవిలాసినిచూచెనవ్విభున్॥ ౧౦౦॥

చం॥ పగడఁపుమోవితోఁజిలుఁగుపయ్యెదతోఁదమిఁగొల్పుబొల్పుతో।
నిగనిగమించుశిబ్బెములనిగ్గులతోఁదగుగుబ్బదోయితో।
సొగసగువేణితోబెళుకుచూపులతోలలితేతనవ్వుతో।
జిగివగగుల్కవచ్చియొకచేడియచూచెధరాపురందరున్॥ ౧౦౧॥

చం॥ సురుచిరగల్లభాగములశోభలుగమ్మలనుల్లసిల్లఁదా।
మరనిరసించునెమ్మొగమమందరుచుల్వెదచల్లఁగంచెల।
న్గురుతరమైబిగిన్వొడలుగుబ్బజగాజిగిగుబ్బటిల్లవే।
మరునిలుచెమ్మగిల్లనొకమానినిగాంచెధరావరోత్తమున్॥ ౧౦౨॥

ఉ॥ బాలికయోర్తువేగఁజని, బంగరుమేడనునిల్చివేడ్క భూ।
పాలతనూజుఁజూచునెడఁబయ్యెదయూర్పులగాలిదూలినన్।
గేలనమర్చిచోదమినొగిన్విడినీవియుజారభర్మపాం।
చాలికచాటుఁజేరెగరసంగ్రధితాంశుకయైత్రపాగతిన్॥ ౧౦౩॥

సీ॥ హీరభూషణధాత్రయైరాచిలుకఁగేలఁగొనిజూచెనజారాణియనఁగనొకతె।
కనెమోహవివశయైకపలకమేడయంచుననిల్చెమణిపుత్రియనఁగనొకతె।
హరినీలమంచకోపరినుండివీక్షించెఘనముపైమించుమించనఁగనొకతె।
పగడంపుగొణికదాపుగహత్తిచూచెనుఘటితకాంచనవల్లికయననొకతె॥

గీ॥ వ్యత్యయధృతాభరణలీలయగుచుసంభ్ర।మాంచితరయానుగతివచ్చికాంచెనొక్కతె।
భువనమోహనమంగళస్ఫురితరూప।వైభవోదారునమ్మహీవరకుమారు॥ ౧౦౪॥

వ॥ ఇత్తెఱంగున ముదాయత్తంబులగుచిత్తంబులనలరు నత్తామరసనయనల తరళా విరళధవళధవళేతరదృక్ప్రసారంబులకనుసారంబులై కైరవేందీవరతోరణంబులుద్దామ చామరసమీరవారంబులం జలింప నిలింప కింపురుష చంపకగంధుల చికురబంధగంధంబులకు వెఱచి గంధసింధురకుంభంబులఁ బ్రాలు బంభరంబులరొదలఁ బొదవు నారట్టజఘనాట్టాణఘోటకగళాటకహాటకకటకకింకిణీగణనటీకంకణమణిమంజుమంజీరశింజితంబుల దిదృక్షుజనవచనకోలాహలంబులనుగ్రిందుపరచి క్రందుకొను సురదుందుభి డమామికా కాహళ మృదంగ పుంఖానుపుంఖశంఖవేణువీణాదివాదన నినాదంబులు రోదసి నిండ నిండారవిరిసినపుండరీకమండలంబు గండడంచు పాండురపుండరీకంబుల మెండుమీటిన ముత్తెంపుజల్లులజిగివెల్లువలనల్లుకొను వెల్లపట్టుసిడంబులనడుమఁ బగడంబుడంబువిడంబించు దట్టంపుఁ గెంపుటాలవట్టంబుల కట్టెనిగ్గులకునిట్టలంబుగఁ జుట్టంబులై నట్టువచెలుల యంగదట్టంబులమీదిపుట్టంబులం గప్పి యుప్పరంబెగయు సౌరకేయూరమకుటఘట్టన రత్నరజంబులు మెఱయ వఱదలుగఁ దొరఁగు డిండిమవాదనోత్పాదితవేదండగండమదజలంబులఁ బంకిలంబగు నేలం గాలూనకసమ్మర్దంబునం ద్రోపాడఁ గ్రిక్కిఱిసి యెగయుపౌరుల విలాసంబుగ నప్పట్టఁ బట్టపగలు గాఁ జంద్రజ్యోతులుఁ వెలుంగ నభంగశృంగారరసతరంగంబుల తెఱంగునఁ గురంగధరమరీచిసధ్రీచీసదృచిరంబై చీనిచీనాంబరకిరీటాంగదహార హీరచాకచక్యంబు చెన్నొందమందగమనంబునందగు చతుర్దంతదంతావళంబుపైనింద్రుండునుంబోలె నృపనందనుండు రాజభవనాంగణంబు చేరవచ్చె నంతనక్కడ। ౧౦౫॥

కం॥ సుందరులప్పుడుబంగరు।బిందెలపాటీరసలిలపృథుధారలన।
య్యిందుముఖిజలకమార్చిర।హిందడియొత్తిరినితాంతమృదుచేలములన్॥ ౧౦౬॥

చం॥ కలితదుకూలమింపలరఁగట్టిలలిందిలకంబుదిద్దిక।
జ్జలమిడిపారిజాతసుమసంఘములున్గలపంబుఁ గూర్చిస।
ల్లలితమణిస్ఫుటాఖిలకలాపకలాపములన్ఘటించికాం।
తలపుడు దెచ్చిరవ్వికచతామరసాక్షి వివాహవేదికిన్॥ ౧౦౭॥

కం॥ ఇటభవనద్వారముమం।దటకున్వచ్చిన్నృపతనయునకు నెదురుగనం।
తటవసుమంతుఁడుసనిచెం।గటఁగరి డిగ్గిమ్రొక్కనతనిఁగనిదీవించెన్॥ ౧౦౮॥

వ॥ దేవర్షిభూదేవమంగళాశీర్వాదనాదంబులును బృందారకవందిమాగధులకైవారంబులును వేల్పుగాణియల లక్ష్మీనారాయణకళ్యాణంపుఁ బాటలసన్నంపుటెలుంగులును భూనభోంతరంబునిండ నభ్యంతరనిశాంతంబునకు సామంతహితమంత్రిసహితంబుగాఁ దోడ్కొనియేగుతతినృపనందనుం డంపంద పుణ్యాంగనాజనమణిభాజననీరాజనోపచారం

బులాదరింపుచుఁ గక్ష్యాంతరద్వారపార్శ్వనిక్షిప్త మంగళకలశ ముకురాదిభద్రపదార్థంబుల నీక్షించుచు నుదయభానుండను గంధర్వపరిధానుండొసంగు నీఁగిరుమాని పువ్వు లక్కైదండఁగొనుచు నల్లనల్లన నడచి గారుత్మతతోరణవిరాజితవిద్రుమస్తంభసంభారబింబితరంభాదిదివిజరంభోరుకలకలకరంభితకళ్యాణక్రియారంభంబును సైరంధ్రీకరధృతకస్తూరికాది నిస్తులపరిమళవస్తుఘుమఘుమాయమాన కనకపాత్రంబును బురోహితబ్రాహ్మణబంధుపురంధ్రీబృందనీరంధ్రంబును నగు వైవాహికమందిరంబునడుమ నడరు మరకతమణివేదికోపరికురవిందచరణాంచిత కాంచనపీఠంబున నధివసించె నప్పుడు॥ ౧౦౯॥

కం॥ ఆగమవిధిసహితముగా। నాగంధర్వపతి యొసఁగె నవనీపతికిన్।
దోర్యుగోదధిమథుగుడసుధ। మాగుంభితమై చెలంగు మధుపర్కంబున్॥ ౧౧౦॥

కం॥ కలుముల చెలి కెనయగు ముద్దులకూఁతు న్దానుసదనమతో యొయ్యలి యుధరా।
తలనాథతనయుహరిగతిఁ। బోలుపున నర్పించి ధారవోసిరి యొలమిన్॥ ౧౧౧॥

వ॥ ఇవ్విధంబున వైవాహికమంగళంబాచరించి గంధర్వవల్లభదత్తంబగు నుపాయనంబులతోఁ గన్యారత్నంబును దోడ్కొని నిజపరివారంబుతో మఖవ్రజాధినాథుండు నిజపురంబుఁ బ్రవేశించి యభ్యంతరమందిరంబుఁ జేరిన నచ్చటి సుందరీబృందంబు మందానందంబున॥ ౧౧౨॥

ఉ॥ అంతఁ గళావతీసతి నిహాళిని కేళిగృహంబు చెంత న।
భ్యంతరమందిరంబున సుఖావహశోభనకార్యపద్ధతి।
న్సంతసమొప్పఁదల్పునటుఁ జయ్యన మాయమఖవ్రజుండుదా।
నెంతొ ముదంబుఁ జెంది వెసనింతిని గౌఁగిటఁ జేర్చెఁ జేర్మితోన్॥ ౧౧౩॥

ఉ॥ తోడనె యమ్మఖవ్రజుఁడు తొయ్యలి నొయ్యనశయ్యపైఁ దగ।
న్గూడఁ గఁ జేర్చి బల్మి నుపగూహనమొప్పఁగఁ జేసి చెక్కుల।
న్వోడిమిమీఱ ముద్దులిడి పొల్పరదచ్ఛదమాని మానిని।
న్గూడి సుఖాప్తి నాత్మరతిఁ గొల్లఁగఁ దేలె విలాసవైఖరిన్॥ ౧౧౪॥

ఉ॥ ఒండొరుకోర్కె లిమ్ముగ మహోత్కటమై విలసిల్ల రాగము।
ల్మెండగుచుండ బల్మిమెయి మేకొని బంధగతుల్ప్రగాఢమై।
యొండొరు మీఱ భూరిరతులొప్పఁగ సల్పిరి ముక్తకామిని।
న్దండిగఁ గూడు యోగిగతి ధన్యత నాత్మసుఖంబుఁ దేలుచున్॥ ౧౧౫॥

వ॥ ఇట్లమ్మఖవ్రజనాథుండు నిరంతరసుఖానురాగంబుల భోగంబులు గాంచుచు నక్కళావతీసతీతిలకంబుతో సుఖంబుండె॥ ౧౧౬॥

కం॥ అని మార్కండేయమహా। ముని క్రోష్టికిఁ జెప్పినట్లు ముదమునఁ బక్షు।
ల్వినిపించిన నపుడా జై। మిని సంతసమంది పేర్మి మెయి సుఖముండెన్॥ ౧౧౭।

శా॥ ఆశాపాశవినాశభాసురదయాహాసస్ఫురద్భాకన।
ద్వేశాయీశదిగీశవంద్యవరనిర్వేశామహేశాసువీ।
శాశాసీనమునీశమానసలసత్కైవల్యరూపైకచి
త్కోశాశుభ్రశరీరపన్నగధరాకూటస్థసర్వేశ్వరా॥ ౧౧౮

కం॥ శ్రీపతివాక్పతినుతపర।మాహాజ్యోతిస్స్వరూపయపవర్గమయా।
పాపౌఘనాశశంకర।కాపథజనదూరధీరగౌరీరమణా॥ ౧౧౯ ॥

కవిరాజవిరాజితం॥ వినమితమౌనివరావనపావనవిశ్వకృతప్రవిచక్షణధీ॥
మనసిజసంహరమర్దితగర్వరమంగళకారణమాననిధీ।
ఘృణిశశిసూర్యవిలోకనశ్రీకరగృధ్నసుపూరణసర్వసుధీ।
జనవరవందితశాశ్వతభాస్వరసన్మయచిన్మయబోధనిధీ॥ ౧౨౦॥

మాలిని॥ కవిజనపరిపోషా-కావ్యవిద్యజ్జిగీషా।దివిజమధనరోషా-దివ్యభవ్యప్రభూషా।
సువినయపరిభాషా-శోభితానందవేషా।ప్రవిమలహృతదోషా-భక్తచిత్తప్రజోషా॥

గద్య.

ఇది శ్రీమదిమ్మానేన్యన్వయపయఃపారావారరాకాసుధాకరానవరతదేవబ్రాహ్మ
ణపూజావిధేయదిగంతరాక్రాంతయశఃపరిపూరితశ్రీబాపనార్యపౌత్రవీరే
శలింగనాయకపుత్రశ్రీమద్గౌరీరమణచరణారవిందామందమకరంద
పానతుందిలేందిందిరాయమాణశ్రీదక్షిణామూర్తి రామయోగి
గురుప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రభాషాచతు
రకవితావితానానూనవైభవబుధజనవిరాజ
మానశరభలింగాభిధానప్రణీతంబైన
యలంకారచంద్రోదయంబను
మహాప్రబంధంబునందు
సర్వంబును
చతుర్థాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.

